## వ్యవసాయ గణన కీలకం : జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్

- వ్యవసాయ గణనపై మండల గణాంక, ప్రణాళిక అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులకు శిక్షణ
- కాగిత రహితం....కమతాల వారీగా వివరాల సేకరణ
- నేటి నుండి క్షేత్రస్థాయిలో గణన



9లో...


నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

బుధవారం 9, ఆగష్టు 2023 16 పేజీలు


# గృహలక్ష్మి పథక అమలుకు శ్రీకారం

- ధరఖాస్తుల స్వీకరణ కేంద్రాలు ఏర్పాటు
- మూడు విడతల్లో ఆర్థిక సహాయం అందజేత
- ఈ నెల 10న ధరఖాస్తులకు తుది గడువు
- నియోజకవర్గానికి 3 వేల ఇళ్లు మంజూరు



**ప్రభాతవార్త, సూర్యాపేట :** స్వంతంగా స్థలం ఉండి ఇళ్లు లేని నిరుపేదల కోసం రాష్ట్ర ప్రభుత్వం గృహలక్ష్మి పథకాన్ని ప్రవేశపెట్టింది. పేదలకు సొంతింటి కల నెరవేర్చేందుకు గాను పథక అమలుకు శ్రీకారం చుట్టింది. ఈ నెల 7న రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి కలెక్టర్‌లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో గృహలక్ష్మి పథక అమలుకు చర్యలు తీసుకోవాలని, ఈ నెల 10లోపు ధరఖాస్తులు స్వీకరించి 25లోపు ఇళ్లు మంజూరు చేయాలని ఆదేశించడంతో కలెక్టర్లు ధరఖాస్తుల స్వీకరణకు చర్యలు చేపట్టారు. సూర్యాపేట జిల్లాలోని తిరుమలగిరి, సూర్యాపేట మున్సిపాలిటీలలో మంగళవారం ధరఖాస్తుల స్వీకరణ కేంద్రాలను ప్రారంభించారు. మరికొన్ని మున్సిపాలిటీల్లో, తహసీల్దార్ కార్యాలయాల్లో కేంద్రాల ఏర్పాటుకు చర్యలు

2లో...

# 122 కేజీల గంజాయి స్వాధీనం



**కోదాడ రూరల్, ప్రభాతవార్త :** అక్రమంగా రవాణా చేస్తున్న 122 కెజిల గంజాయిని పట్టుకున్నట్లు డిఎస్పీ ప్రకాష్‌యాదవ్ తెలిపారు. మంగళవారం స్థానిక డిఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉత్తరప్రదేశ్ రాష్టానికి చెందిన ఇద్దరు నిందితులు ఇర్ఫాన్ ఆలీ, బల్వీందర్‌సింగ్‌లు కారులో వైజాగ్ నుండి అక్రమంగా తరలిస్తున్న 122 కెజిల గంజాయిని మంగళవారం ఉదయం మండల పరిధిలోని రామాపురం క్రాస్‌రోడ్డులో వాహనాల తనిఖీలో భాగంగా రూరల్ పోలీసులు పట్టుకుని స్వాధీనం

2లో...



# యువతా మేలుకో.. ఓటు నమోదు చేసుకో

**ఈనెల 26, 27 తేదీల్లో ప్రత్యేక కార్యక్రమం**

**ప్రభాతవార్త-నల్లగొండ**

ఎన్నికల సమయంలో సమీపిస్తున్న నేపథ్యంలో అర్హులైన వారు ఓటు నమోదు చేసుకోవాలని ఎన్నికల సంఘం సూచిస్తోంది. ఓటు నమోదుతోపాటు జాబితాలో మార్పులు చేర్పులు చేసుకునేందుకు ఇదివరకే దరఖాస్తులు ఆహ్వానించారు. ఈనెల 21న ముసాయిదా జాబితా విడుదల చేసేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఈ ప్రక్రియ పూర్తయిన తర్వాత ఓటు నమోదుపై ఎన్నికల సంఘం దృష్టిసారిస్తోంది.

2లో...

## అభ్యాగులకు ఆసరా..

## కొత్తగా 'మిషన్ వాత్సల్య పథకం..

- ఒక్కొక్కరికి రూ. 4వేలు అందజేత
- అనాధల చదువుకు చేయూత
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో నిర్వహణ



8లో...

# గృహలక్ష్మి పథక అమలుకు శ్రీకారం



మొదటి పేజీ తరువాయి

చేపట్టారు. ఈ పథకం కింద ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం రూ. 3 లక్షల ఆర్థిక సహాయం అందించనుంది. రాష్ట్రంలోని ఒక్కొక్క అసెంబ్లీ నియోజకవర్గానికి 3 వేల ఇళ్లు కేటాయించేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 12 నియోజకవర్గాలు ఉన్నాయి. ఒక్కొక్క నియోజకవర్గానికి 3 వేల ఇళ్లు కేటాయించడంతో ధరఖాస్తుల కోలాహలం ప్రారంభమైంది. ఇంటిని మహిళల పేరు మీద మంజూరు చేస్తారు. ఈ పథకంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు 80 శాతం అవకాశం కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రూ. 3 లక్షల ఆర్థిక సహాయం మూడు దశల్లో చెల్లించనున్నారు. ఇంటి పునాది స్థాయి పనులు పూర్తి కాగానే లక్ష రూపాయలు, పై కప్పు దశలో లక్ష రూపాయలు, నిర్మాణం పూర్తి అయిన తరువాత మిగిలిన లక్ష రూపాయలు చెల్లించనున్నారు. లబ్ధిదారుడు తనకు నచ్చిన నమూనాల్లో ఇంటిని నిర్మించుకోవచ్చు. నిధులు విడుదల అధికారులు చేస్తారు. ఇంటి నిర్మాణం పూర్తి కాగానే గృహలక్ష్మి పథక లోగోను తప్పనిసరిగా అతికించాలి. పథకం అమలు ఆన్‌లైన్‌లో చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో భాగంగా సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ పర్యవేక్షణలో గృహలక్ష్మి పథకం పేరుతో ప్రత్యేక పోర్టల్‌ను, మొబైల్ యాప్‌ను రూపొందించనున్నారు. అర్హులైన వారి నుండి ధరఖాస్తులు కలెక్టర్లు ఆహ్వానిస్తారు. అర్హుల జాబితాలను కలెక్టర్లు ఫైనల్ చేయనున్నారు. దశల వారీగా ఇళ్లు మంజూరు చేస్తారు. ధరఖాస్తుల స్వీకరణ ఊపందుకుంది. ఈ నెల 10 ధరఖాస్తుల స్వీకరణకు తుది గడువుగా ప్రకటించినందున అర్హులంతా రెండు రోజుల వ్యవధిలో ధరఖాస్తులు చేసుకోవడానికి ఇబ్బందులు తలెత్తనున్నందున గడువును మరో వారం రోజుల పాటు పెంచాలని పలువురు కోరుతున్నారు. వివిధ రకాల ధృవపత్రాలను ధరఖాస్తులకు జత చేయాల్సి ఉన్నందున జాప్యం జరగనుంది. ఈ నేపధ్యంలోనే ధరఖాస్తుల గడువు పెంచాలంటున్నారు. ధరఖాస్తుల అనంతరం ప్రత్యేక బృందాలు క్షేత్ర స్థాయిలో విచారణ జరుపుతారు. ముందుగా ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం ఈ నెల 20 వరకు విచారణ జరిపి 25 వరకు గృహలక్ష్మి లబ్ధిదారులను ఎంపిక చేసి ఇళ్లు మంజూరు చేస్తారు. నూరు శాతం రాయితీతో ఆర్థిక సహాయం అందనుంది. ప్రతి నియోజకవర్గంలో ఎస్సీలకు 20 శాతం, ఎస్టీలకు 10 శాతం, బీసీ, మైనార్టీలకు 50 శాతం ఇళ్లు కేటాయించారు. దివ్యాంగులకు 5 శాతం రిజర్వేషన్ కల్పించారు. సదరు శాతానికి తక్కువ కాకుండా లబ్ధిదారులను ఎంపిక చేయాల్సి ఉంటుంది. మహిళల పేరు మీద ఇళ్లు మంజూరు చేయనున్న ందున ప్రత్యేక బ్యాంకు ఖాతాను తెరవాలి. ధరఖాస్తుతో పాటు ఓటర్, ఆధార్, ఆహార భద్రత కార్డులు, బ్యాంకు ఖాతా, కుటుంబ వార్షిక ఆదాయం, రెండు పాస్ ఫోటోలు, కుటుంబ సభ్యుల వివరాలు, ఇంటి స్థలం దస్తావేజులు, ఇంటి పన్ను రశీదు, కరెంట్ బిల్లు రశీదు జీరాక్స్ ప్రతులను ధరఖాస్తు ఫారాలకు జతచేసి కేటాయించిన కేంద్రాలలో అందజేయాల్సి ఉంటుంది. వికలాంగులు అయితే సదరం సర్టిఫికెట్‌ను జత చేయాలి. ఈ పథక అమలు విషయమై జిల్లా, మండల స్థాయిల్లో అధికారులతో సమావేశాలు నిర్వహించి పథక అమలుకు ఆదేశాలు జారీ చేశారు. దీంతో ధరఖాస్తు ల కోలాహలం ప్రారంభమైంది. కుల, ఆదాయ తదితర ధృవీకరణ పత్రాలకై ప్రజలు తహసీల్దార్ కార్యాలయాల బాట పట్టారు.

# మంత్రికి సమస్యల విన్నపాలు

# సమస్యల పరిష్కారానికి హామీ



ప్రభాతవార్త, సూర్యాపేట : ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీ‌ష్‌రెడ్డి కృషి చేస్తున్నారు. ప్రజలతో మమేకమై వారి సమస్యలను వింటూ విన్నపాలను స్వీకరించి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. సూర్యాపేట క్యాంపు కార్యాలయంలో మంగళవారం అందుబాటులో ఉండి సుమారు 5 గంటల పాటు ప్రజల సమస్యలను విని సానుకూలంగా స్పందించారు. నియోజకవర్గంలోని ప్రజలకు కావాల్సిన ఇళ్లు, పెన్షన్లు, భూ సమస్యలు, కుటుంబ సమస్యలను విన్నవించేందుకు వందల సంఖ్యలో ప్రజలు క్యాంపు కార్యాలయానికి చేరుకోగా అన్ని పనులను వాయిదా వేసుకుని వారి సమస్యలను తెలుసుకున్నారు. పలు సమస్యలను వెంటనే పరిష్కరించారు. మిగిలినవి కూడా అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తానని ఆందోళన చెందాల్సి అవసరం లేదని ఆయన పేర్కొన్నారు. ప్రజలతో మంత్రి మమేకమై సమస్యలను శ్రద్ధగా విని పరిష్కారానికి చొరవ చూపడంతో విన్నవించేందుకు వచ్చిన ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

# యువతా మేలుకో..

# ఓటు నమోదు చేసుకో

మొదటి పేజీ తరువాయి

వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలనే ఉద్దేశ్యంతో ఈనెల 26, 27 తేదీల్లో ప్రత్యేక నమోదు కార్యక్రమాన్ని చేపడుతున్నారు. ఆరెండ్రోజుల పాటు పోలింగ్ కేంద్రాల్లో ఉదయం నుంచి సాయంత్రం వరకు స్థానిక బిఎల్ఓలు (బూత్‌స్థాయి అధికారి) అందుబాటులో ఉంటారు. 2023 అక్టోబర్ 1 నాటికి 18ఏళ్లు నిండితే వారు ఓటరుగా నమోదు చేసుకోవచ్చు. ఇప్పటివరకు ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకోని వారికి ఫారం-6, ఇతర ప్రాంతానికి శాశ్వతంగా వెళ్లినవారు, చనిపోయిన వారి పేర్లు తొలగించేందుకు ఫారం-7, జాబితాలో పేరు ఉండి చరవాణి, ఇంటి నెంబర్, తల్లి తండ్రి పేర్లతో పాటు ఇంకా ఏమైనా తప్పులు ఉంటే సరి చేసుకునేందుకు వీలుగా ఫారం-8 బిఎల్ఓల వద్ద అందుబాటులో ఉంటాయి. నమోదుకు వెళ్లేవారు వెంట ఒక పాస్ ఫోటో, ఆధార్ కార్డు తీసుకెళ్లాలి.

**సెప్టెంబర్‌లో మరోసారి...**

ఈనెలలో చేపట్టే కార్యక్రమంలోనూ ఎవరైనా తప్పిపోతే...వారికి సెప్టెంబర్ 2,3 తేదీల్లో బిఎల్ఓలు మరోసారి పోలింగ్ కేంద్రాల్లో అందుబాటులో ఉంటారు. వారి వద్ద ఉండే ఓటు జాబితాను పరిశీలించుకోవచ్చు. తమపేరు ఉందా లేదా అనేది చూసుకోవచ్చు. ఏదైనా కారణంతో పేరు లేకపోతే వెంటనే దరఖాస్తు చేసుకోవచ్చు. అనంతరం వచ్చిన దరఖాస్తులు పరిశీలించిన తర్వాత అక్టోబర్ 4న ఓటరు తుది జాబితా విడుదల చేస్తారు.

# 122 కేజీల గంజాయి స్వాధీనం

మొదటటి పేజీ తరువాయి

చేసుకున్నట్లు ఆయన తెలిపారు. నిందితులిద్దరు డ్రైవర్లుగా పనిచేస్తూ వారికి వచ్చే డబ్బులు సరిపోక జల్సాలకు అలవాటు పడి అక్రమ వ్యాపారం చేసైనా ఎక్కువ మొత్తంలో డబ్బు సంపాదించాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారన్నారు. మూడవ నిందితుడిగా ఉన్న కరణ్‌వీర్ హైద్రాబాద్, విజయవాడ, వైజాగ్ ప్రాంతాల్లో వస్త్ర వ్యాపారం చేసేవాడని, గంజాయిని వైజాగ్ నుండి తీసుకువచ్చి ఢిల్లీలో తనకు అప్పగిస్తే డబ్బులు ఇస్తానని ఆశ చూపగా నిందితులిద్దరు అంగీకరించారని, ఇందుకుగాను ముందస్తుగా రూ. 9 వేలు ఇచ్చి తన కారును వారికి అందజేసి వైజాగ్‌కు పంపాడన్నారు. ఈ నెల 3వ తేదీన వైజాగ్‌కు చేరుకున్న నిందితులు గంజాయి ప్యాకెట్లను కారులో తీసుకుని పోలీసులకు అనుమానం రాకుండా సీటు కింద ఇనుప బాక్సులో ఏర్పాటు చేసుకుని పోలీసులకు దొరకకుండా వస్తున్నారన్నారు. ఈ క్రమంలో మంగళవారం ఉదయం రామాపురం క్రాస్‌రోడ్డులో చెక్‌పోస్టు వద్ద పోలీసుల వాహనాల తనిఖీలను చూసి కారును వదిలిపెట్టి పారిపోతుండగా పోలీసులు వెంబడించి పట్టుకున్నట్లు తెలిపారు. నిందితుల వద్ద నుండి రూ. 20 లక్షలు విలువ చేసే 122 కెజిల గంజాయి, కారు, ఒక సెల్‌ఫోన్, జిపిఎస్‌లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితులను పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన రూరల్ సిఐ రామకృష్ణారెడ్డి, రూరల్ ఎస్ఐ సాయిప్రశాంత్, ఎఎస్ఐ ఆనంద్‌నాయక్, హెడ్‌కానిస్టేబుల్ ఎండి హమీద్, జాన్, సిబ్బంది రవి, నరహరి, రాంబాబులను జిల్లా ఎస్పీ రాజేంద్రప్రసాద్ అభినందించినట్లు తెలిపారు.

# ముఖ్యమంత్రి గారు....

# మమ్మల్ని కూడా కరుణించండి

**34వ రోజుకు చేరిన గ్రామపంచాయితీ కార్మికుల సమ్మె**



నార్కట్‌పల్లి, ఆగస్టు 8 ప్రభాతవార్త : అసెంబ్లీలో ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ అమలుతోపాటు తమ న్యాయపరమైన డిమాండ్లను నెరవేర్చాలని కోరుతూ గ్రామ పంచాయితీ సిబ్బంది జూలై 6న ప్రారంభించిన రాష్ట్రవ్యాప్త సమ్మె 34వ రోజుకు చేరుకుంది.గ్రామాలలో పారిశుధ్యాన్ని చేపట్టే కార్మికులనున కూడా రాష్ట్ర ముఖ్యమంత్రి కరుణించి తమ డిమాండ్లను తీర్చాలని , లేదంటే ఆందోళన మరింత ఉధృతం చేస్తామని నార్కట్‌పల్లి మండల గ్రామ పంచాయితీ కార్మికుల జేఏసి , జిల్లా జేఏసి నాయకులు ప్రభుత్వానికి మంగళవారం ఎంపిడిఓ కార్యాలయం ముందు ఏర్పాటు చేసిన దీక్షా శిబిరంలో ప్రభుత్వానికి విన్నవించుకున్నారు.తమ ఉద్యోగాలకు, తమకు భద్రత కల్పించి కనీస వేతనాలను అందజేయడంతో పాటు అర్హులకు పదోన్నతులు కల్పించాలని వారు డిమాండ్ చేశారు.కార్యక్రమంలో నల్లగొండ జిల్లా జేఏసి కన్వనర్ కొండా వెంకటయ్య, మండల అధ్యక్షుడు మంద యల్లయ్య, సిఐటి నాయకులు ఎండి గౌసుద్దీన్, సతీష్, చిక్కుల రమేష్, దండు లింగయ్య, బోడ గాలయ్య, నరసయ్య, సామ సునీత, యాదమ్మ, గ్రామ పంచాయితీ కార్మికులు పాల్గొన్నారు.

# యుపిసిఎస్ మహాధర్నా పోస్టర్ ఆవిష్కరణ

చింతపల్లి, 8ఆగష్టు, ప్రభాతవార్త : సిపిఎస్ రద్దుతోపాటు ఇతర ఉపాధ్యాయ ,విద్యారంగ సమస్యలపరిష్కారం కోరుతూ ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటి ఆధ్వర్యంలో ఆగష్టు 12న జిల్లా కేంద్రంలో ర్యాలీ,ధర్నాలు,సెప్టెంబర్ 1న హైద్రాబాద్‌లో



మహాధర్నా నిర్వహించ తలపెట్టిన వాల్ పోస్టర్‌ను మండల కేంద్రంలోని చింతపల్లి మోడల్ స్కూల్‌లో మంగళవారం భోజన విరామ సమయంలో ఎఫ్ఎల్ఎన్ నోడల్ అధికారి శరత్ యామిని, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు కూరెళ్ల శ్రీనులు ఆవిష్కరించారు.జిల్లా కేంద్రంలో జరిగే ర్యాలీ, ధర్నాలను,రాష్ట్ర కేంద్రంలో జరిగే మహాధర్నా కార్యక్రమాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి మండల కమిటి సభ్యులు జిల్లా కార్యదర్శి కొట్ల యాదగిరి,,చిన వెంకటేశ్వర్లు,,తదితరులు పాల్గొన్నారు.

# అదనపు ఎస్పీకి శుభాకాంక్షలు తెలిపిన ముదిరెడ్డి

పెన్‌పహాడ్, ఆగస్టు 8 ప్రభాతవార్త

మండల పరిధిలోని మాచారం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ జిల్లా నాయకులు ముదిరెడ్డి రాజేష్‌రెడ్డి ఇటీవల సూర్యాపేట జిల్లా అదనపు ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన నాగేశ్వరరావును మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి పూలగుచ్చాన్ని అందించి శాలువాతో సన్మానించారు. జిల్లాకు అదనపు ఎస్పీగా విచ్చేసినందుకు శుభాకాంక్షలు తెలిపి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉన్నత ఆశయాలతో నిస్వార్థంగా ప్రజా రక్షణ చేసే వ్యక్తి నాగేశ్వరరావని, అలాంటి వ్యక్తి మా జిల్లాకు రావడం మనందరి అదృష్టమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇటికాల రాజేష్, భూక్యా నవీన్‌నాయక్, భూక్యా రవీందర్‌నాయక్, యువసేన సభ్యులు పాల్గొన్నారు.



# పోస్టాఫీసుల్లో మువ్వన్నెల జెండాలు

నార్కట్‌పల్లి, ఆగస్టు 8 ప్రభాతవార్త

ఆగస్టు 15న స్వతంత్రదినోత్సవ వేడుకలలో ఎగురవేయడానికి మువ్వనెల జెండాలను నార్కట్‌పల్లి పోస్టాఫీసుతో పాటు వివిధ గ్రామాల తపాలా కార్యాలయాల్లో కేవలం రూ.25లకే పొందవచ్చని కావలసిన వారు పోస్టాఫీసులో సంప్రదించాలని మండల తపాలా కార్యాలయ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు.

# యూఎస్‌పీసీ మహాధర్నా పోస్టర్ అవిష్కరణ

**హాలియా, ప్రభాతవార్త. ఆగస్టు 8:**

సీపీఎస్ రద్దు, బదిలీలు ప్రమోషన్లతో పాటు ఇతర ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారం కోరుతూ ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 12న జిల్లా కేంద్రంలో ర్యాలీలు, ధర్నాలు, సెప్టెంబర్ 1వ తేదీన హైదరాబాద్‌లో మహా ధర్నా కార్యక్రమ పోస్టర్‌ను హాలియాలోని ఎస్ఎల్ఎస్ శిక్షణ కేంద్రంలో మంగళవారం టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమాళ్ల వెంకటేశం, మండల విద్యాధికారి బాలు నాయక్‌లు విడుదల చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో ర్యాలీ లు, ధర్నాలను, రాష్ట్రంలో జరిగే మహా ధర్నాకిఞ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎస్ ఎల్ఎస్ నోడల్ అధికారి చినపాక వెంకటేశం, జిల్లా కార్యదర్శి రాచమళ్ల రమా దేవి, సీనియర్ యూటీఎఫ్ నాయకులు కొడుమూరు వెంకట్‌రాంరెడ్డి,



బాణాల వెంకటేశ్వర్‌రావు, మన్నెం వెంకటేశ్వర్లు, మచ్చ సునీత, కట్ట మధు, సలిగంటి ప్రతాప్, నూకబత్తిన సురేష్, షరీఫ్, లలిత్ మోహన్, లూసీమేరి, కట్టెబోయిన సౌజన్య, కంచర్ల సౌమ్య, జ్యోతిబాల, దుస్సా మహేశ్వరీ, రమాదేవి, సూర్యకల, నాగలక్ష్మి, స్వర్ణలత, సృజన, సులోచన పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం

**చౌటుప్పల్, ఆగస్టు 8 ప్రభాతవార్త**

చౌటుప్పల్ పట్టణంలో పేరుకపోయిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ డిమాండ్ చేశారు. పట్టణ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమంలో భాగంగా మంగళవారం గాంధీ పార్కు, నాగులకుంట, సంత ప్రాంతాల్లో పర్యటించి పేరుకపోయిన పారిశుద్ధ్య సమస్యలను పరిశీలించారు. గాంధీ పార్కులో మురుగు కాలువ సక్రమంగా లేకుండా ఈ ప్రాంత ప్రజలు ఇబ్బందులకు గురౌతున్నారని, నాగుల కుంట కంపు కొడుతుందన్నారు. కుంట ప్రాంతం అన్యాక్రాంతం అవుతుందన్నారు. మున్సిపాలిటీ సమస్యలపై ఈ నెల 17న మున్సిపల్ కార్యాలయ ముట్టడి చేపట్టడం జరిగిందని, ప్రతి ఒక్కరు పాల్గొని



విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎండి.పాషా, బండారు నర్సింహా, ఆకుల ధర్మయ్య, దండ అరుణ్‌కుమార్, బత్తుల దాసు, ఎర్ర ఊషయ్య, స్వామి, పాండు, దాడి సురేందర్‌రెడ్డి, ఉప్పాగుల శ్రీనివాస్, రమేష్, మల్లేశం, ఐలయ్య, రమేష్, కృష్ణ, పెంటయ్య, జంగయ్య, గోపాల్, మదార్ తదితరులున్నారు.

## కుటుంబ సభ్యులను పరామర్శించిన మంచికంటి వెంకటేశ్వర్లు

**గుర్రంపోడ్, ఆగస్టు 8, ప్రభాతవార్త:**

గుర్రంపోడ్ మండల జూనుతల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, సింగిల్ విండో డైరెక్టర్ బొల్లం యాదయ్య సతీమణి బొల్లం సత్తెమ్మ మరణించారు. అట్టి విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి మృతదేహానికి పూలమాలలు వేసి కుటుంబ సభ్యులను ఎంపిపిల ఫోరంజిల్లా అధ్యక్షులు మంచికంటి



వెంకటేశ్వర్లు పరామర్శించారు. కార్యక్రమంలో వైస్ఎంపిపి వజ్జ ధనుంజయ్య, పిఏసిఎస్ చైర్మన్ ఆవుల వెంకన్న, మాజీఎంపిపిల సామల బొజ్జయ్య, మాజీ సర్పంచ్ వెంకటయ్య, సర్పంచులు వడిత్య నాగరాజు నాయక్, బొమ్ముబాల మల్లయ్య, అయితరాజు యాదయ్య, భవాని శంకర్, సోషల్ మీడియా అధ్యక్షులు మర్ల రమేష్, మండల నాయకులు మారపాక వెంకటయ్య, బుయ్య యాదగిరి, వాకిటి చక్రవర్తి, మాజీ ఎంపిటిసి రొంటి మల్లయ్య, కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీ స్త్రీలకు హెల్త్ చెకప్

**హాలియా, ప్రభాతవార్త. ఆగస్టు 8:**



ఐసీడీఎస్ ప్రాజెక్టు అనుముల పరిధిలోని హాలియా పీహెచ్‌సికి సంబంధించిన తిరుమలగిరి(సాగర్) మండలంలోని గర్భిణీ స్త్రీలను మంగళవారం డాక్టర్ రామకృష్ణ హెల్త్ చెకప్ నిర్వహించారు. ఈసందర్భంగా ఆరోగ్య లక్ష్మి పథకం ద్వారా అమలయ్యే భోజనాలు, పీహెచ్‌సీ ఆస్పత్రి నందు ఏర్పాటు చేశారు. అదే విధంగా హాలియా తిరుమలగిరి(సాగర్) మండలాలకు సంబంధించిన అంగన్‌వాడీల పరిధిలోని స్కామ్ పిల్లలను ఏడుగురిని చెకప్ చేసి వారిలో ఒకరిని ఎన్ఆర్సీకి రిఫర్ చేశారు. మిగిలిన వారికి మెడిసిన్‌లను పంపిణీ చేశారు. అనంతరం గర్భిణీలకు తల్లిపాల ప్రాముఖ్యత గురించి తెలియజేశారు. కార్యక్రమంలో సీడీపీవో గంధం పద్మావతి, సూపర్‌వైజర్లు నాగమణి, యాదమ్మ, టీచర్లు, ఆయాలు, తల్లులు, హెల్త్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

## దేశవ్యాప్త ఆందోళనలను జయప్రదం చేయాలి

**ఎఐటియుసి జిల్లా కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి పిలుపు**

**కొండమల్లేపల్లి, ఆగస్టు 8 ప్రభాతవార్త**

మంగళవారం ఎఐటి యుసి ఆధ్వర్యంలో మహా ధర్నా పోస్టర్‌ణు కొండ మల్లేపల్లిలో ఆవిష్క రించడం జరిగింది. ఈసంద ర్భంగా దేవేందర్



రెడ్డి మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం అవలంభిస్తున్న ఉద్యోగ, కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టేందుకు కార్మికలోకం సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ రంగ సంస్థల మొత్తం పూర్తిగా ప్రైవేటుపరం చేస్తూ పెట్టుబడిదారుల కొమ్ముకాస్తున్నారని ఆరోపించారు. నిత్యవసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటుతుంటే కనీస వేతన చట్టాలు అమలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేయడం వల్ల రిజర్వేషన్లు కోల్పోయే ప్రమాదం ఉందని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ కోసం ఆగస్టు 9వ తేదీన క్విట్ ఇండియా దినోత్సవ స్ఫూర్తితో నల్లగొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే మహాపడావ్ (ధర్నా) జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. 10వ తేదీన డివిజన్ కేంద్రాల్లో ఈకార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో ఎఐటియుసి మల్లేపల్లి మండల అధ్యక్షులు ఆర్ సోమ్లానాయక్, కార్యదర్శి ఆకులపల్లి వెంకటయ్య, శంకర్, చందు, ధన, కిషన్ బాలు, హాతీరాం, శ్రీను, నందు, ఆర్.శంకర్, సత్య, వెంకటయ్య, శేఖర్, యాదయ్య, కిషన్ రమేష్, రాము తదితరులు పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్న కార్యకర్తలకు అందుబాటులో ఉంటా

**రామన్నపేట, ఆగస్టు8 ప్రభాతవార్త**

ఆపదలో ఉన్న పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని నకిరెకల్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ దైద రవీందర్ స్పష్టం చేశారు. మండలంలోని దుబ్బాక గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కోయగూర శ్రీనివాస్ ఇటీవల జరిగినరోడ్డు ప్రమాదంలో గాయపడటంతో మంగళవారం రవీందర్ శ్రీనివాస్‌ను పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన అధైర్యపడవద్దని తానున్నానంటూ భరోసాన్ని కల్పించారు. ఆయన వెంట మాజీ సింగిల్విండో చైర్మన్ గార్లపాటి రవీందర్‌రెడ్డి, నాయకులు మిర్యాల మల్లేష్, గుండాల సతీష్, గట్టు బాలు, కోయగూర ఆంజనేయులు, పుట్టల స్వామి, ముల్కం మహేష్, ప్రసాద్ శ్రవణ్ పాల్గొన్నారు.

## నాగార్జునసాగర్ జలశయ నీటిమట్టం

**నాగార్జునసాగర్, ఆగస్టు 8, ప్రభాతవార్త:**

నాగార్జునసాగర్ జలాశయం నీటిమట్టం రోజు రోజుకు తగ్గుతుంది. ఎగువ ప్రాజెక్టులపై ఉన్న నదులు నిండితే సాగర్‌కు నీటిరాక కొనసాగ నున్నది. మంగళవారం సాయంత్రానికి 590 అడుగులకు గాను 515.20 అడుగులు 140.6684 టిఎంసీలకు సమానంగా ఉన్నది. కుడి కాలువకు, ఎడమ కాలువకు నీటి విడుదలలేదు. ఎస్ఎల్‌బిసికి 450 క్యూసెక్కులు, మొత్తం నీటి విడుదల 450 క్యూసెక్కులుగా ఉన్నది.

## రాముదాదా దేవున్ని దర్శించుకున్న ఎంఎల్ఏ

**కొండమల్లేపల్లి, ఆగస్టు 8 ప్రభాతవార్త**



కల్వపల్లి రాము దాదా దేవుని దేవరకొండ శాసనసభ్యులు, బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఈసందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వ హించారు. ఆయన వెంట నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు,పార్టీ నాయ కులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన బాధ్యతలు స్వీకరించిన ఎస్.ఐ.ని కలిసిన కాంగ్రెస్ నాయకులు

**హాలియా, ప్రభాతవార్త. ఆగస్టు 8:**



హాలియా ఎస్.ఐ.గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన శోభన్ బాబును కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు వెంపటి శ్రీనివాస్ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా ఎస్.ఐ. శోభన్‌బాబును నాయ కులు శాలువాలతో సన్మానించి , స్వీట్‌ను అందజేశారు. అయన వెంట కాంగ్రెస్ పార్టీ పట్టణ ఉపాధ్యక్షులు నామని సుధాకర్, మైనార్టీ సెల్ అధ్యక్షులు మజార్, మాజీ వార్డు సభ్యులు శ్రీధర్, సముద్రాల అరవింద్ తదితరులు ఉన్నారు.

## మూడోసారి బిఆరెస్ గెలుపు ఖాయం: ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

**రామన్నపేట, ఆగస్టు8 ప్రభాతవార్త**



మూడోసారి బిఆరెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య స్పష్టం చేశారు. మంగళవారం నార్కట్‌పల్లిలోని ఆయన క్యాంపు కార్యాలయంలో రామన్నపేట మండలం ఎన్నారం గ్రామానికి చెందిన పలు పార్టీలకు చెందిన 80మంది ఎమ్మెల్యే సమక్షంలో బిఆరెస్ పార్టీలో చేరారు. పార్టీ కండువాలను వారికి కప్పి ఆయన బిఆరెస్‌లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా చిరుమర్తి మాట్లాడుతూ తెలంగాణలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి చేసిన ఘనత ముఖ్యమంత్రి కే.సీ.ఆర్‌దేనని, దేశ ప్రజలు కే.సీ.ఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని తెలిపారు. నియోజకవర్గ వ్యాప్తంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు పకడ్బందీగా అమలవుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచి మెట్టు మహేందర్‌రెడ్డి, ఉపసర్పంచి వల్లం భిక్షం, పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు కొండూరు శంకర్, దేశపాక మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి పాలనలోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం

*కోదాడ రూరల్, ఆగస్టు 8 ప్రభాతవార్త*

బడుగు బలహీన వర్గాల్లో రాజకీయ చైతన్యం కల్పించి రాజ్యాధికారంలో వారికి పెద్దపీట వేసిన ఘనత తెలుగుదేశం పార్టీదేనని నల్లగొండ పార్లమెంట్ అధ్యక్షుడు కసిరెడ్డి శేఖర్‌రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని స్థానిక తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఓరుగంటి ప్రభా కర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. పార్టీ అధికారంలో లేక 20 సంవత్సరాలు కావస్తున్న ప్పటికీ ప్రజల్లో పార్టీపై ప్రేమ ఏ మాత్రం తగ్గలేదన్నారు. నాయకులే తమ స్వార్థం కోసం పార్టీని వీడారే తప్ప కార్యకర్తలు మాత్రం పార్టీలోనే ఉన్నా రన్నారు. నాయకులు విభేదాలు వీడి వచ్చే ఎన్నికల నాటికి సమన్వయంతో అందరు పనిచేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. నాడు టిడిపి ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి, పేదల కొరకు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు నేడు కేవలం ఓట్ల కోసమే ప్రభుత్వాలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని కార్యకర్తలకు సూచించారు. ఈ సమావేశంలో నియోజకవర్గ ఇంచార్జి ఓరుగంటి ప్రభాకర్, రాష్ట్ర



ఆర్గనైజింగ్ సెక్రటరీ ముత్తినేని సైదేశ్వర్‌రావు, మాజీ రాష్ట్ర కార్యదర్శి నంబూరి సూర్యం, తొండపు సతీష్, కౌన్సిలర్లు సామినేని నరేష్, మండవ వెంకటేశ్వరరావు, కొల్లు నర్సయ్య, భయ్యా నారాయణ, ఉప్పగండ్ల సరోజ, శ్రీనివాసరావు, జనపనేని కృష్ణ, వేమూరి సురేష్, ఉన్నం హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలి

*కోదాడ టౌన్, ఆగస్టు 8 ప్రభాతవార్త*



పుస్తక పఠనంతో విజ్ఞానం అభివృద్ధి చెందుతుందని, ప్రతి ఒక్కరు పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలని ఎం ఈవో సలీం షరీఫ్ అన్నారు. మంగళ వారం పట్టణంలోని పబ్లిక్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శనను ఆయన ప్రారంభించి మాట్లాడారు. పుస్తక పఠనం వలన గొప్ప మేధావులు, శాస్త్రవేత్తలు తయారవుతారని, మంచి నడవడికతో అన్ని రంగాల్లో ముందుకు వెళ్లాలన్నా పుస్తక పఠనంతోనే సాధ్యమవుతుందన్నారు. యువత సెల్‌ఫోన్లను వీడి పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలన్నారు. ప్రతి విద్యార్థి చేతిలో, ఇంటిలో వివిధ రకాల పుస్తకాలు ఉండాలని, వాటి పఠనం ద్వారా ప్రతిభావంతులై జీవితంలో ఉన్నత శిఖరాలను చేరుకుంటారన్నారు. నేటి నుండి 20 రోజుల పాటు నిర్వహించే ఈ పుస్తక ప్రదర్శన, అమ్మకాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ క్లబ్ అధ్యక్షుడు వక్కవంతుల నాగార్జున, వర్కింగ్ ప్రెసిడెంట్ చింతలపాటి శ్రీనివాసరావు, వల్లూరి రామిరెడ్డి, మాజీ అధ్యక్షుడు మేకల వెంకట్రావ్, తీగల కరుణాకర్, జాయింట్ సెక్రటరీ యలమందల నరసయ్య, రాయపూడి చిన్ని, విద్యాసాగర్, తిరుమలగిరి రాధాకృష్ణ, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.


## విద్యార్థులకు రాగి జావ పంపిణీ

*నడిగూడెం, ఆగస్టు 8 ప్రభాతవార్త*

మండలంలోని రత్నవరం ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మంగళవారం రాగి జావ పంపిణీ చేశారు. ప్రభుత్వం ఈ విద్యా స ంవత్సరం రాగి జావ పంపిణీకి ఆదేశాలు జారీ చేయడంతో ప్రధానోపాధ్యాయులు విద్యార్థులకు రాగి జావ పంపిణీ చేస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంపుకు ప్రభుత్వం పలు కార్యక్రమాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుంది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకటాచారి, సర్పంచ్ పగడాల పద్మ ప్రభాకర్‌రెడ్డి, ఎస్‌ఎంసి సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పట్టుదలతో చదివితే లక్ష్యాన్ని సాధించవచ్చు

*నడిగూడెం, ఆగస్టు 8 ప్రభాతవార్త*



పట్టుదల, అంకితభావంతో చదివితే అనుకున్న లక్ష్యాన్ని అవలీలగా సాధించవచ్చని కోదాడ నియోజకవర్గ బిఆర్‌ఎస్ మాజీ ఇంచార్జి కన మంతరెడ్డి శశిధర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రమైన నడిగూడెంకు చెందిన బోళ్ల సందీప రెడ్డి, బృందావనపురం గ్రామానికి చెందిన కొండా వంశీకృష్ణలు ఎస్‌ఐలుగా ఎంపిక కావడంతో మంగళవారం వారి ఇళ్లకు వెళ్లి అభినందించారు. పట్టు శాలువాలతో సనా మనించారు. ఈ సందర్భంగా శశిధర్‌రెడ్డి మాట్లాడుతూ రైతు కుటుంబాల్లో జన్మించిన యువకులు ఎంతో కష్టపడి చదివి ఎస్‌ఐలుగా ఎంపిక య్యారని ఈ కృషి వెనుక తల్లిదండ్రుల సహకారం, ప్రోత్సా హం ఎంతగానో ఉందన్నారు. ప్రణాళికాబద్ధంగా చదివితే లక్ష్యాన్ని చేరు కోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసి బాణాల కవిత నాగరాజు, చిలు కూరు, అనంతగిరి జడ్పీటీసిలు బొలిశెట్టి శిరీష, కొణతం ఉమ, మునగాల వైస్ ఎంపిపి బుచ్చిపాపయ్య, నాయకులు గుండు విజయరామారావు, రవి, ప్రవీణ్‌కుమార్, భాస్కర్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## పంట వివరాల నమోదు

*నడిగూడెం, ఆగస్టు 8 ప్రభాతవార్త*



వ్యవ సాయ విస్తరణా ధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి పంట వివ రాలను నమోదు చేసు కోవాలని సర్వే నెంబర్ల వారీగా పంట వివరాల నమోదుకు రైతులు సహక రించాలని కోదాడ ఎడిఎ తంగెళ్ల వాసు కోరారు. నడిగూడెంలో జరుగుతున్న పంటల నమోదు ప్రక్రియను మంగళవారం ఆయన పరిశీలించి పలు సూచనలు చేశారు. పంట ఉత్పత్తుల కొనుగోలు సమయంలో ఆన్‌లైన్ డేటాను ప్రామాణికంగా తీసుకోవడం జరుగుతుందని, కౌలు రైతులు సైతం విధిగా పంట వివరాలు నమోదు చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎఈవోలు పాల్గొన్నారు.

## మహాధర్నాను విజయవంతం చేయాలి

*మునగాల, ఆగస్టు 8 ప్రభాతవార్త*



ఈ నెల 9, 10 తేదీలలో జరిగే దేశవ్యాప్తంగా నిర్వహించే మహాధర్నాలో కార్మికలోకం వేలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని ఎఐటియుసి మండల కార్యదర్శి సారెడ్డి రాఘవరెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో మహాధర్నా గోడప త్రికలను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం తీసుకువచ్చిన లేబర్ కోడ్‌లను తక్షణమే రద్దు చేయాలని, కాంట్రాక్టు విధానాన్ని రద్దు చేసి కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను వెనక్కి తీసుకోవాలన్నారు. పెట్రోల్, డీజిల్‌పై అన్ని రకాల పన్నులు తగ్గించి ఒకే దేశం ఒకే జీఎస్టీని అమలు చేయాలని, రైతాంగానికి కనీస మద్దతు ధర ప్రకటించాలన్నారు. అన్ని రంగాల కార్మికులకు కనీస వేతన చట్టం అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి నాయకులు జూలకంటి శ్రీను, సతీష్, మల్లిఖార్జున్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## కోదాడ వార్త



## రెగ్యులరైజేషన్‌కు ధరఖాస్తులు చేసుకోవాలి

*కోదాడ టౌన్, ఆగస్టు 8 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత వ్ం జారీ చేసిన జీవో నెంబర్ 84 ప్రకారం వ్యవసాయేతర భూములలో ఇంటి నిర్మాణం కలిగి ఉన్నా, రిజిస్ట్రేషన్ లేని భూములను క్రమబద్ధీకరించుటకు గాను ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని మున్సిపల్ కమీషనర్ మహేశ్వర్‌రెడ్డి తెలిపారు. దీనిలో భాగంగా 125 గజాల్లోపు స్థలం ఉంటే ఉచితంగా రెగ్యులరైజేషన్ చేయనున్నట్లు తెలిపారు. పట్టణంలో నోటరీల ద్వారా కొనుగోలు చేసిన వ్యవసాయేతర భూములను రెగ్యులర్ చేసుకొనుటకు మీ సేవా కేంద్రాల్లో ధరఖాస్తుతో పాటు నోటరీ డాక్యుమెంట్లు, లింక్ డాక్యుమెంట్లు, ఇంటి పన్ను రశీదు, కరెంట్ బిల్లు, నల్లా బిల్లు తదితర పత్రాలు సమర్పించి ధరఖాస్తు చేసుకోవాలన్నారు. 125 గజాల కంటే ఎక్కువ ఉంటే స్టాంప్ డ్యూటీ చెల్లించాల్సి ఉంటుందన్నారు. పట్టణ ప్రజలు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## దేవదాయశాఖ పరిధిలోకి రాకుండా చర్యలు తీసుకోవాలి

*మునగాల, ఆగస్టు 8 ప్రభాతవార్త*

కోదాడ మండల పరిధిలోని యర్రవరం గ్రామంలో వెలసిన స్వయంభు శ్రీ దూళ్లగుట్ట బాల ఉగ్రనరసింహస్వామి దేవాలయాన్ని దేవదాయ ధర్మ దాయ శాఖ ఆధీనంలోకి వెళ్లకుండా తగు చర్యలు తీసుకుని సంబంధిత శాఖకు ఆదేశాలు ఇవ్వాలని మండల పరిధిలోని నర్సింహాపురం గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త వేమూరి సత్యనారాయణ మంత్రి కెటిఆర్‌కు టి ్వట్టర్ ద్వారా విన్నవించినట్లు తెలిపారు. ప్రజల మనోభావాలను దృష్టిలో ఉంచు కుని మంత్రులు, అధికారులు దేవాలయాన్ని తమ ఆధీనంలోకి తీసుకోవాలన్న నిర్ణయాన్ని విరమించుకుని దాతల సహకారంతో నిర్మిస్తున్న నిర్మాణానికి, అభివృద్ధికి సహకరించాలని మంత్రికి విన్నవించినట్లు ఆయన తెలిపారు.

## అభయాంజనేయస్వామి దేవాలయంలో అన్నదానం

*కోదాడ రూరల్, ఆగస్టు 8 ప్రభాతవార్త*



పట్టణంలోని వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో కొలువై ఉన్న అభయాంజ నేయస్వామి ఆలయంలో మంగళవారం భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. తెల్లవారు జాము నుండే స్వామి వారికి పంచామృతాభిషేకాలు, ఆకుపూజ, పుష్పాలంకరణ వంటి ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఆలయ అర్చకులు కన్నుల పండుగగా నిర్వహించారు. దాతల సహకారంతో ఏర్పాటు చేసిన అన్న దాన కార్యక్రమాన్ని కమిటీ సభ్యులు, అన్నదాతల చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు జూకూరి అంజయ్య, కార్యదర్శి కోట తిరుపతయ్య, అన్నదాన నిర్వాహకులు దేవర శెట్టి హనుమంతరావు, దాతలు బొలిశెట్టి కృష్ణయ్య, సంధ్యారాణి, గడ్డం వెంకట సూర్యరెడ్డి, విజయలక్ష్మి, ఆలయ కమిటీ సభ్యులు కృష్ణమూర్తి, సత్యం, బ్యాటరీ చారి, వంశీకృష్ణ, ఓరుగంటి కృష్ణమూర్తి, వీరేపల్లి రామారావు, పెద్ది శేషు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా గాయకుడు గద్దర్‌కు నివాళులర్పించిన కార్మికులు

*నడిగూడెం, ఆగస్టు 8 ప్రభాతవార్త*

ప్రజా గాయకుడు గద్దర్ మృతి పట్ల గ్రామపంచాయితీ కార్మికులు నివాళులు అర్పించారు. మంగళవారం నడిగూడెంలో గద్దర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన ఆశయసాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఆయన మరణం తీరని లోటన్నారు. ఈ కార్యక్రమంలో మండల సిఐటియు కన్వీనర్ మల్లెల వెంకన్న, బెల్లంకొండ సత్యనారాయణ, కార్మికులు పాల్గొన్నారు.

## గ్రామంలో దోమల మందు కొట్టిన సర్పంచ్

నార్కట్‌పల్లి, ఆగస్టు 8 ప్రభాతవార్త



గ్రామ పంచాయితీ సిబ్బంది సమ్మెలో ఉన్నందున గ్రామంలో డెంగ్యూ, మలేరియా వంటి సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా ప్రజలు ఆరోగ్య వంతంగా ఉండాలనే సత్సంకల్పంతో మండలంలోని చౌడంపల్లి గ్రామంలో స్వయంగా బైక్ నడుపుతూ దోమల పొగ కొట్టించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఉదయ్, వార్డు సభ్యులు చెరుకుపల్లి ఎల్లమ్మ, అశ్విని, పార్వతమ్మ, సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 18న టెండర్ కమ్ వేలం

నార్కట్‌పల్లి, ఆగస్టు 8 ప్రభాతవార్త

ప్రసిద్ధ శైవ క్షేత్రం చెర్వుగట్టు శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవాలయంలో 1.9.2023 నుండి 31.08.2024 వరకు వివిధ హెచ్-1 టెండర్ హక్కులకు గాను ఈ నెల 18న దేవస్థాన ఆవరణలో సీల్డు టెండర్ కమ్ వేలం పాట నిర్వహించనున్నట్లు దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎస్.నవీన్ ఒక ప్రకటనలో తెలిపారు.కొబ్బరి చిప్పల సేకరణ, హోటల్ నిర్వహణ, కోడెలు సేకరిండం, పూలు అమ్ముకునే హక్కుల కొరకు ఆసక్తి గల వారు ఈ నెల  దేవస్థాన కార్యాలయంలో సంప్రదించి వివరాలు తెలుసుకోవచ్చని , మరిన్ని వివరాలకు 9100023701, 9491000701 లను సంప్రదించాలని తెలిపారు.

## పంచాయతీ కార్మికులకు రూ.10 లక్షల బీమా సౌకర్యం కల్పించాలి

బీబీనగర్, ఆగస్టు 8 ప్రభాతవార్త



గ్రామ పంచాయతీ కార్మికుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం పాటుపడాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన దీక్షలు మంగళవారం నాటికి 34వ రోజుకు చేరాయి. దీ క్షా శిబిరానికి సంఘీభావం తెలిపిన ఆయన మాట్లాడుతూ పంచాయతీ కార్మికులకు ప్రమాద బీమా రూ.10 లక్షల సౌకర్యం కలి ్పంచాలన్నారు. కనీస వేతనం రూ.19 వేలకు పెంచాలన్నారు. వారి న్యాయమైన సమస్యలను ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పరిష్కరించాలని, లేని పక్షంలో ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ గాడి శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యులు మందాడి దేవేందర్‌రెడ్డి, యూనియన్ నాయకులు పాశం బాలయ్య, సిల్వేరు రమేష్, మార్కండేయ, బండి మల్లేశం, సంతోష్‌కుమార్, సునిత, పల్లవి, పావని, భూమనోళ్ల పోచయ్య, నర్సమ్మ, లింగమ్మ, నరసమ్మ, పాపమ్మ, గోవిందు, జగదీష్, మాధవి తదితరులున్నారు.

## గృహలక్ష్మి పథకం ధరఖాస్తు గడువును పొడిగించాలి

చిట్యాల రూరల్, ఆగస్టు 8 ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలు ఇల్లు నిర్మించుకునేందుకు ప్రవేశపెట్టిన గృహలక్ష్మి గడువును పొడిగించాలని ఓబీసీ మోర్చా నకిరేకల్ నియోజకవర్గ కన్వీనర్ గరిషె రవికాంత్ మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని నిరుపేదలు సొంతింటి కల కోసం కొన్నేళ్లుగా ఎదురు చూస్తున్నారని, వారి ఆశలు నిరాశలుగానే మిగిలిపోతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇళ్ల నిర్మాణాల కోసం రాష్ట్రానికి ఇచ్చిన నిధులను ఉపయోగించి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు నిర్మించి ఇవ్వకుండా రాష్ట్ర ప్రభుత్వం ప్రజలను మభ్యపెడుతుందని తెలిపారు. వైన్స్ టెండర్ల ధరఖాస్తుకు 20 రోజులు సమయం ఇచ్చిన ప్రభుత్వం పేద ప్రజలకు అవసరమైన గృహలక్ష్మి పథకం ధరఖాస్తులకు మాత్రం నాలుగు రోజుల సమయం ఇవ్వడంతో నిరుపేదల ఇళ్ల నిర్మాణం పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి ఇదేనా అని ప్రశ్నించారు. సీఎం కెసిఆర్ రెండోసారి ఎన్నికల సమయంలో స్వంత ఇంటి స్థలం ఉన్న నిరుపేదలకు రూ. 5 లక్షలు ఇస్తానని చెప్పి ప్రస్తుతం రూ. 3 లక్షలుతో గృహలక్ష్మి పథకాన్ని ప్రారంభించారని ఆవేదన వ్యక్తం చేశారు. ధరఖాస్తు చేసుకోవడానికి సమయం ఇవ్వకుండా ఈ నెల 10లోగా గడువు ముగించడం తగదన్నారు. సెప్టెంబర్ 10 వరకు ధరఖాస్తు గడువును పొడిగించాలని కోరారు.

## రెండో విడత జీవాల పంపిణీ

సంస్థాన్‌నారాయణపురం, ఆగస్టు 8 ప్రభాతవార్త



సంస్థాన్‌నారాయణపురం మండలం సర్వేల్ గ్రామంలోని ఎర్రగుంట గ్రామానికి చెందిన లబ్దిదారుకలు జీవాల పంపిణీ పథకంలో సమకూర్చిన 6 యూనిట్ల జీవాలను మంగలవారం సర్పంచు కట్టెల భిక్షపతి, ఎంపిటిసి ఈసం యాదయ్య, నర్రి పావని నర్సింహాలు మంగళవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్‌వి నియోజకవర్గ అధ్యక్షులు నలపరాజు రమేష్, వీరమల్ల జంగయ్య, కట్టెల మల్లేశం, వర్ధం సంతోష శేఖర్, పశువైద్య అధికారులు, సిబ్బంది తదితరులున్నారు.

## మహాధర్నా పోస్టర్ ఆవిష్కరణ


కట్టంగూర్, ఆగస్టు 8 ప్రభాతవార్త



సిపిఎస్ రద్దుతోపాటు ఇతర ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారం కోరుతూ ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యుఎస్‌పిఎస్) ఆధ్వర్యంలో ఆగస్టు 12న జిల్లా కేంద్రంలో ర్యాలీ,ధర్నాలు,సెప్టెంబర్ 1న హైదరాబాద్‌లో నిర్వహించ తలపెట్టిన 'మహాధర్నా' పోస్టర్‌ను మంగళవారం దుగినెవెల్లిలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వై.శంకరయ్య,కే.రాధికలు ఆవిష్క రించారు. ఈ సందర్భంగా కట్టంగూరు మండలం స్టీరింగ్ కమిటీ సభ్యులు మాట్లా డుతూ జిల్లా కేంద్రాల్లో ర్యాలీలు ధర్నాలను, రాష్ట్ర కేంద్రం లో జరిగే మహా ధర్నా కార్యక్రమం విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో  జిల్లా నాయకులు మిట్టపల్లి మురళయ్య, మండల స్టీరింగ్ కమిటీ సభ్యులు ఇమ్మడి జగతి, ఉపాధ్యాయులు రామ్మోహన్,నాగలక్ష్మి,లలిత,జ్యోతి,నర్సయ్య,పోశం సైదులు, రాజేశ్వరి, శ్రీవాణి పాల్గొన్నారు.

## ఎలికట్టె కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ నూతన కార్యవర్గం ఎన్నిక

చిట్యాల రూరల్, ఆగస్టు 8 ప్రభాతవార్త



మండలంలోని ఎలికట్టె గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ సమావేశాన్ని సోమవారం రాత్రి నిర్వహించారు. ఈ సమావేశానికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీనర్సింహ ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. గ్రామ స్థాయి నుండి కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేస్తూ రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించేందుకు కృషి చేయాలన్నారు. అనంతరం గ్రామశాఖ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా నాగార్జున యాదగిరి, ఉపాధ్యక్షుడిగా గడిగల శేఖర్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పారబోయిన క్రాంతి, ప్రధాన కార్యదర్శిగా ఓరుగంటి భిక్షం, కార్యదర్శిగా కొండ శ్రీనివాస్‌గౌడ్, కోశాధికారిగా ఉయ్యాల రవి, కార్యవర్గ సభ్యులుగా ఐతరాజు మత్స్యగిరి, కొండ సత్తయ్య, జెల్లల నర్సింహాలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆయన నూతన కార్యవర్గాన్ని శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గుండె నర్సింహ, సీనియర్ నాయకులు పెరిక శంకరయ్య, ఉయ్యాల పెంటయ్య, నరసింహ, భిక్షం, ఎల్లయ్య, స్వామి, క్రాంతి, శ్రీను, గురవయ్య, వెంకన్న, పాపయ్య, యాదయ్య, రాము, లింగయ్య, సత్యం, సైదులు, సాయికుమార్, వెంకన్న, మల్లయ్య, గోపాల్, సత్తయ్య, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## గృహలక్ష్మి దరఖాస్తుల గడువును పెంచాలి

డిండి, ఆగస్టు 8 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం దరఖాస్తు గడువును వెంటనే పొడిగించాలని ఎఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎనమల్ల నవీన్ డిమాండ్ చేశారు.ఈమేరకు మంగళవారం ఆయన డిండిలో విలేకరులతో మాట్లాడుతూ సామాన్య ప్రజలను ఇబ్బంది పెట్టే విధంగా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరించకూడదని, ఆర్థిక పరిస్థితులు బాగ లేక దూర ప్రాంతాలకు వెల్లి బతుకుతున్నారన్నారు. అలాంటి ప్రజలకు చాలామందికి ఇల్లు లేవు వారు వచ్చి కుల ధృవీకరణ పత్రం తీసుకునేసరికి ఇచ్చిన పుణ్యకాలం కాస్త గడిచిపోతుందన్నారు. అలాంటి ప్రజల పరిస్థితి ఏంటి, సామాన్య ప్రజలను దృష్టిలో ఉంచుకొని వెంటనే గృహలక్ష్మి దరఖాస్తు గడువును పొడిగించాలన్నారు. దరఖాస్తు చేసుకున్న ప్రతి లబ్ధిదారునికి గృహలక్ష్మి పథకం కింద ఇల్లు లేని ప్రతి కుటుంబానికి ఇల్లు మంజూరు చేయాలిని, లేదంటే ప్రజలందరిని చైతన్యం చేసి నిరసన కార్యక్రమాలకు పిలుపునిస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు అంటూ రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## తహశీల్దార్‌ను కలిసిన ఎంపిపి,జడ్పీటిసిలు

కట్టంగూర్, ఆగస్టు 8 ప్రభాతవార్త



కట్టంగూర్ మండల నూతన తహశీల్దార్‌గా పదవీబాధ్యతలు చేపట్టిన డి.స్వప్నను మంగళవారం ఎంపిపి జెల్లా ముత్తిలింగయ్య, జడ్పీటిసి తరాల బలరామ్‌తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీనాయకులు మర్యాద పూర్వ కంగా కలిశారు. ఈ సందర్భంగా మండలంలో నెలకొన్న భూ సమస్యల పరిష్కారానికి చొరవ చూపాల్సిందిగా వారు సూచించారు. ఈ కార్య క్రమంలో నకిరేకల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోగుల నర్సింహ, పిఏసిఎస్ చైర్మన్ నూక సైదులు, మండలపార్టీ అధ్యక్షులు ఊట్కూరి ఏడుకొండలు, వైస్ ఎంపిపి గడుసు కోటిరెడ్డి,ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు పాలడుగు హరికృష్ణ, ఎంపిటిసిలు తవిడబోయిన భవాని, బీరెల్లి రాజ్య లక్ష్మీ పసాద్, నల్లమాద ఈరమ్మ సైదులు,సర్పంచి పనస సైదులు, ఉప సర్పంచ్ జ్యోతి దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## కస్తూర్బా బాలికల విద్యాలయాలకు చేయూతనిస్తున్న కస్తూరి ఫౌండేషన్

గుర్రంపోడ్, ఆగస్టు 8, ప్రభాతవార్త:



మంగళవారం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో కనీస వసతులు లేక ఇబ్బందులు పడుతున్న విషయాన్ని పాఠశాల సిబ్బంది ద్వారా తెలుసుకొని సుమారు 3లక్షల వ్యయంతో (సానిటరీ వర్క్స్) మరమ్మత్తులు చేపట్టిన సందర్భంగా మంగళవారం పాఠశాలలో పుష్పలత అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో కస్తూరి ఫౌండేషన్ చైర్మన్ కస్తూరి చరణ్‌ని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కస్తూరి చరణ్ మాట్లాడుతూ 2017లో కస్తూరి ఫౌండేషన్ ప్రారంభించినప్పుడు విద్యారంగాన్ని సేవ రంగంగా ఎంచుకొని 6 సంవత్సరాల నుండి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలియజేశారు. మన ఊరి బడు లను మనమే బాగుపర్చుకోవాలని, తరగతి గదిలోనే దేశ భవిష్యత్తు నిర్మా ణం ఉంటుందన్నారు. ఈ విద్య సంవత్సరంలో మా ఫౌండేషన్ బాలికల విద్యపై, అంగన్‌వాడీ పాఠశాలలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టమన్నారు. మనలో బలమైన సంకల్పం ఉంటే ఏదైనా సాధించగలమని అదే సంకల్పంతో విద్యార్థులు కష్టపడి చదివితే మంచి మార్కులు సాధిస్తారన్నారు. కస్తూరి చరణ్ చేతుల మీదుగా పాఠశాలలోని విద్యార్థినిలకు స్టేషనరీ సామాగ్రి, జూట్ బ్యాగ్స్, గ్రామర్ బుక్స్, డిక్షనరీ బుక్స్, మైక్‌సెట్‌లు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఫౌండేషన్ సభ్యులు రామకృష్ణ, మహేష్, రామకృష్ణ, పిన్నింటి నరేందర్‌రెడ్డి, సమ్మిడి నవీన్‌రెడ్డి, వీరమళ్ళ కార్తీక్ గౌడ్, తెలుకుంట్ల రవికుమార్, పాఠశాల ఉపాధ్యాయులు హేమలత, జ్యోతి, కవిత, ఉమాదేవి, నేహా, గ్రామయువకులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా పోరాడాలి

నల్లగొండ అర్బన్, ఆగస్టు 8 ప్రభాతవార్త

మతోన్మాద శక్తులు విద్వేషాలు, ఉద్రిక్తలు రెచ్చగొట్టడం ద్వారా ప్రజల మధ్యన ఐక్యతను విచ్ఛిన్నం చేయడానికి కుట్రలు చేస్తున్నాయని దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్‌కుమార్ అన్నారు. మంగళవారం సిపిఐ జిల్లా కార్యాలయంలో బి. నరసింహా అధ్యక్షతన నిర్వహించిన దళిత హక్కుల పోరాట సమితి జిల్లా స్థాయి విస్తృత కౌన్సిల్ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. గత ఎన్నికల్లో రామ జన్మభూమిని ఆయుధంగా చేసుకున్నట్లే రాబోయే ఎన్నికల కోసం ఉమ్మడి పౌరస్మృతిని మోదీ ప్రభుత్వం ఎజెండా నిర్ణయించుకుంది. మహిళల సమానత్వం పేరుతో మైనార్టీలను, ఇతర జాతులను అణచి వేయడానికి ప్రయత్నాలు చేస్తుందని ఆరోపించారు. ఈ ఉమ్మడి పౌరస్మృతి ఎలా ఉంటుందో డ్రాఫ్ట్ కూడా లేకుండానే ఒకే దేశం, ఒకే చట్టం అంటూ బిజెపి నాయకులు మాట్లాడుతున్నారని ఆరోపించారు. హిందువుల్లోని వివిధ వర్గాలకు చెందిన ఆహార వ్యవహారాలే భిన్నంగా ఉన్నాయని, అలాగే క్రిస్టియన్, ముస్లింలలో కూడా భిన్నమైన ఆచార వ్యవహారాలు ఉన్నాయన్నారు. లవ్ జిహాద్ పేరుతో భిన్న మతాల మధ్య వివాహాలను నిషేధించేలా చట్టాలు తెస్తామంటున్న బిజెపి భిన్న మతాల, వర్గాలకు చెందిన వారి మధ్య వైవాహిక సంబంధాలను స్వేచ్ఛగా అనుమతించే యూనిఫామ్ సివిల్ కోడ్ తెస్తామని ఎలా చెప్పగలుగుతారని ప్రశ్నించారు. సిపిఐ జిల్లా కార్యదర్శి




నెల్లికంటి సత్యం మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఒక పథకం ప్రకారం ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మడం ద్వారా రిజర్వేషన్లను రద్దు చేస్తూ సామాజిక న్యాయాన్ని సమాధి చేస్తుందని విమర్శించారు. రాజ్యాంగాన్ని పూర్తిగా రద్దు చేసి మనుస్మృతిని దేశ పవిత్ర గ్రంథంగా ప్రవేశపెట్టాలని ఆర్ఎస్ఎస్ కుటిల యత్నాలు చేస్తుందన్నారు. వీటిని తిప్పికొట్టాల్సిన గురుతర బాధ్యత నేటి యువతరంపై ఉందన్నారు. ఈ సమావేశంలో పరిగెల వెంకటేష్, బూడిద సురేష్, వెంకటయ్య, చంద్రమౌళి, సత్యం, ఉషయ్య, వేముల బుచ్చయ్య, బి. రమేష్, పి. శంకర్, పి. వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యాన్ని హేళన చేసేవాళ్లు మతోన్మాదులు ..క్విట్ ఇండియా

## - చొల్లేటి ప్రభాకర్, రిటైర్డ్ ఐఏఎస్, ప్రజాస్వామ్యపోరం రాష్ట్ర అధ్యక్షులు

నల్లగొండటౌన్ ఆగస్ట్ 8 ప్రభాతవార్త

మన భారత ప్రజాస్వామ్యాన్ని హేళన చేసేవాదులు మతోన్మాదులు, ఫాసిస్టులు క్విట్ ఇండియా కావాలని రిటైర్డ్ఐఏఎస్ ప్రజాస్వామ్యపోరం రాష్ట్ర అధ్యక్షులు చొలే్లటి ప్రభాకర్ పిలుపు నిచ్చారు. ప్రజాస్వామ్యాన్ని పరి రక్షించాల్సి నబాధ్యత మన అందరి మీద ఉందని అన్నారు. ఆగస్ట్ 8 క్విట్ ఇండియా దినోత్సవం సందర్భంగా ప్రజాస్వామ్య ఫోరం కుల వివక్ష వ్యతిరేక పోరాటసంఘం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జిల్లాకేంద్రంలోని బాబాసాహెబ్ అంబే ద్కర్భవన్‌లో సమా వేశమై ఒక తీర్మానాన్ని ఆమోదించారు. ఈ సందర్భంగా చొల్లేటి ప్రభాకర్ మాట్లాడుతూ దేశంలో మణిపూర్, హర్యానా, ఢిల్లీలాంటి ప్రాంతాలకు ఫాసిస్ట్ ఉన్మాదుల చర్యల



వలన ప్రజలపై దాడులు పెరిగాయని, మహిళలు, వృద్ధులు, పిల్లలు, చెట్టుకొకరు, పుట్ట కొకరు అయ్యారని, మనిషిని మనిషి గౌరవించని ఈ ఉన్మాదం దేనికని ప్రశ్నిం చారు. మనుషులంతా సమాన మని, అన్ని మతాలు, కులాలు, సాంప్రదాయాలు సంస్కృతుల లౌకిక వాదం భారతదేశం భిన్న సంస్కృ తులకు నిలయమని అనా న్నారు. ఇలాంటి పరిస్థితుల్లో మనుషులను చంపడంఘోరమైన నేరమని దాడులకు పాల్పడేవారిని ప్రజలు బహిష్కరించాలని కోరారు. ఈ కార్య క్రమంలో కుల వివక్ష వ్యతిరేక పోరాటసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున, మాస్ జిల్లా నాయకులు ఒంటిపాక యాదగిరి, నాయకులు నలపరాజు సైదులు, అద్దంకి నరసింహ, ఇస్తారు తదితరులు పాల్గొన్నారు.

# గృహలక్ష్మి పథకానికి నెల గడువు ఇవ్వాలి

## ..గొడ్డటి మధు

చింతపల్లి,8ఆగస్టు,(ప్రభాతవార్త):

రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల తీరు పేద ప్రజలను ఊరిస్తూ,ఊరిఉస్తూ ఉసూరుమనిపిస్తున్నట్లు ఉందని బిజెవైఎం నియోజకవర్గ కో కన్వీనర్ గొడ్డటి మధుయాదవ్ అన్నారు. మంగళవారం ఆయన విడుదల చేసిన ఒక ప్రకటనలో ప్రభుత్వంపై మండిపడ్డారు. మద్యందుకాణాలకు లైసెన్స్ టెండర్లకు 15రోజులవరకు గడువు ఇచ్చి అర్హులైన నిరుపేదలకు ఇళ్ల కేటాయించడానికి గడువుమాత్రం 3ఎలా ప్రకటిస్తారని ప్రశ్నించారు. కొన్నేండ్లుగా ఊరిస్తూ వచ్చి మూడురోజులే గడువు ఇవ్వడమే కాకుండా ధరఖాస్తుకు



ఆదాయ,కుల ధృవీకరణ పత్రాలు జత చేయాలని షరతులు విధించిందన్నారు. వీటిని మీసేవ ద్వారా తీసుకోవాల్సి రావడంతో కనీసం వారం రోజులైనా పడుతుందని, మూడురోజుల గడువులో ఎలా ధరఖాస్తు చేసుకుంటారని అన్నారు. ఇటీవల బిసిలకు లక్ష పథకం కోసం కూడా కేవలం 16రోజులు గడువు ఇచ్చిందని,దీనితో ధృవీకరణ పత్రాలు అందక చాలామంది ధరఖాసునత చేయలేకపోయారన్నారు. మద్యం దుకాణాల మీద,వాటి ఆదాయం మీద ఉన్న చిత్తశుద్ది ముఖ్యమంత్రి పేద ప్రజలమీద లేకపోవడం బాధాకరం అన్నారు.తక్షణమే గృహలక్ష్మి పథకానికి ఒక నెల గడువు ఇచ్చి అర్హులైన నిరుపేదలందరికీ ఎలాంటి షరతులు లేకుండా ఆధార్, రేషన్‌కార్డు, ఇంటిస్థలం చూసి ఇల్లు ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# పేదకుటుంబానికి దక్కిన ఎస్ఐ ఉద్యోగం

చింతపల్లి,8ఆగస్టు,(ప్రభాతవార్త):

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వెల్లడించిన ఎస్ఐ ఫలితాలలో చింతపల్లి మండలం ఘడియగౌరారం గ్రామంలో పేద కుటుంబానికి చెందిన నారిమళ్ల ముత్యాలు కుమారుడు నారిమళ్ల దేవేందర్ ఫైర్ ఎస్ఐగా విజయం సాధించాడు. ఐదు సంవత్సరాల క్రితమే తండ్రి మరణించడంతో తల్లి కృష్ణమ్మ, తమ్ముడు మహేందర్ కూలి పనులు చేస్తూ ప్రోత్స హించడంతో



పట్టుదలతో చదివి ఉద్యోగం సాధించానని దేవేందర్ తెలిపారు. తాము కూలి పని చేసినా తన కుమారుడు మంచి ఉద్యోగం సాధించాలని చదివించామని,తండ్రి చిరకాల కోరిక నెరవేర్చాడని తల్లి కృష్ణమ్మ ఆనందం వ్యక్తం చేశారు.ఫైర్ ఎస్ఐగా ఉద్యోగం సాధించిన మట్టిలో మాణిక్యం దేవేందర్‌కు గ్రామస్తులు అభినందనలు తెలియజేస్తూ ఆనందం వ్యక్తం చేశారు.అదే గ్రామానికి చెందిన గండికోట అంజయ్య వ్యవసాయ కూలి పనులు చేస్తూ తన కుమారుడు గండికోట తిరుమలేష్‌ను ఉన్నత చదువులుచదివిస్తూ నల్లగొండ బెటాలియన్ కానిస్టేబుల్‌గా ఐదు సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తూ బెటాలియన్ నియామకంలో ఎస్ఐగా ప్రమోషన్ సాధించాడు.




# సంక్షేమ హాస్టల్లో తీరు అధ్వాన్నం..

## - సంక్షేమ హాస్టల్లో తీరు మారకుంటే ఆందోళన ఉధృతం చేస్తాం

## -పాలడుగు నాగార్జున, జిల్లా ప్రధాన కార్యదర్శి

నల్లగొండటౌన్ ఆగస్ట్ 8 ప్రభాతవార్త



సంక్షేమ హాస్టల్స్ నిర్వహణ లోపభూయిష్టంగా ఉందని నల్లగొండ జిల్లాలో ఎస్సీ, ఎస్టీ, బిసి సంక్షేమ హాస్టళ్లలోసమస్యలు వర్ణనాతీతమని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున అన్నారు. సంక్షేమ హాస్టళ్లలో తీరు మారకుంటే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. మంగళవారం నల్లగొండ ఎస్సీ సంక్షేమ హాస్టల్‌లో సమగ్ర సర్వే నిర్వహించి విద్యార్థులతో ముచ్చటించారు. ప్రతిరోజు భోజనమే తప్ప టిఫిన్ తెలియదని, నీళ్ల చారు, ఒకే రకమైన కూరగాయలతో కాలం వెళ్లదీ స్తుందని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. వసతులు కల్పించాల్సిన అవసరం ఉందని, వర్షపు నీరు నిల్వ ఉండి రోగాలు వచ్చే ప్రమాదం ఉద న్నారు. కండ్ల కలకలు వస్తున్నాయని వెంటనే విద్యార్థులకు మెడికల్ చెక్ అప్ చేయించి సరైన మందులు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్య క్రమంలో కెవిపిఎస్ పట్టణ కార్యదర్శి గాదె నరసింహ పాల్గొన్నారు.

# పోగొట్టుకున్న సెల్‌ఫోన్ అందజేత

చౌటుప్పల్, ఆగస్టు 8 ప్రభాతవార్త



చౌటుప్పల్ మండలం దండుమల్కాపురం గ్రామానికి మోటార్ సైకిల్‌పై పనికి వెళ్తున్న వ్యక్తి ప్రమాదవశాత్తు పోగొట్టుకున్న సుమారు రూ.16 వేల విలువచేసే సెల్‌ఫోన్‌పై వచ్చిన ఫిర్యాదుపై చౌటుప్పల్ పోలీస్ ఇన్స్‌పెక్టర్ దేవేందర్ సిఆఐఆర్ పోర్టల్ ద్వారా పోయిన సెల్‌ఫోన్‌ను గుర్తించి ఫోన్ పోగొట్టుకున్న వ్యక్తి గోగుల కృష్ణకు తిరిగి మంగళవారం అందజేశారు.

# మైనార్టీల సంక్షేమానికి పెద్దపీట : ఎమ్మెల్యే

చౌటుప్పల్, ఆగస్టు 8 ప్రభాతవార్త

రాష్ట్రంలో మైనార్టీలను అన్ని రంగాల్లో రాణించేలా ప్రభుత్వం తోడ్పాటు అందిం చాలన్న లక్ష్యంతో సిఎం కేసిఆర్ మైనార్టీ బంధను అమలు చేస్తున్నాడని, ప్రతి మైనార్టీ ఈ పథకంను సద్వినియోగం చేసుకోవాలని



ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మైనార్టీ బంధు పథకం కింద నాగారంకు చెందిన సలీం ఖాన్, కొయ్యలగూడెంకు చెందిన మున్నీబేగం వారికి మంగళవారం చెక్కులను ఆయన అందజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఎండి.బాబా షరీఫ్, సింగిల్‌విండో ఛైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, ఊడుగు మల్లేశం, ముత్యాల ప్రభాకర్‌రెడ్డి, సుల్తాన్ రాజు, తాడూరి శిరీష పరమేష్, ఊడుగు రమేష్, పస్తం గంగరాములు తదితరులున్నారు.

# కేసీఆర్ హ్యాట్రిక్ ఖాయం

**బిఆర్ఎస్ పార్టీ చేస్తున్న అభివద్ధిని చూసి పార్టీలోకి వలసలు - ఎమ్మెల్యే**

*నార్కట్‌పల్లి, ఆగస్టు 8 (ప్రభాతవార్త)*

కొట్లాడి సాధించుకున్న మన రాష్ట్రం తెలంగాణలో ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో ప్రజల సంక్షేమం కోసం బిఆర్ఎస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలే పార్టీని మూడోసారి గెలిపిస్తాయని నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య అన్నారు.పార్టీ చేస్తున్న అభివృద్ధిని చూసి వివిధ పార్టీల నాయకులు బిఆర్ఎస్‌లో చేరుతున్నారని ఆయన అన్నారు.మంగళవారం నార్కట్‌పల్లి క్యాంపు కార్యాలయంలో రామన్నపేట మండలం ఎన్నారం గ్రామానికి చెందిన వివిధ పార్టీలకు చెందిన 80 మంది నాయకులు ఆయన సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరారు.వారిని ఎమ్మెల్యే గులాబి కండువాలతో పార్టీలోకి ఆహ్వానించారు. తెలంగాణలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి చేసిన ఘనత ముఖ్యమంత్రిదేనని, ప్రజారంజకమైన అభివృద్ధి కార్య క్రమాలతో రాష్ట్రాన్ని దేశానికే ఆదర్శంగా నిలిపారని అన్నారు.దేశ ప్రజలు కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని అన్నారు. నియోజకవర్గంలో అన్ని సంక్షేమ పథకాలు పకడ్బందీగా అమలవుతున్నాయని ఆయన అన్నారు.ఈ సారి ఎన్నకల్లో బిఆర్ఎస్ గెలుపు ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు. పార్టీలో చేరిన వారిలో లక్ష్మీ నర్సింహ్మా, కదారి సత్తయ్య, కదారి చంద్రయ్య, ఆరెళ్ళ లింగమ్మ, కళమ్మ, భాషపాక రేణుక, మల్లయ్య, సామ రవీందర్ రెడ్డి, దేశపాక ఇస్తారి, ముస్కు యాది రెడ్డి, బండమీది నాగరాజు, దండుగుల



శ్రీను, జాల రమేశ్, కక్కిరేణి లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.అనంతరం కట్టంగూరు మండలం గార్లబాయి గూడెం గ్రామంలోని శ్రీ శివాంజనేయ స్వామి దేవా లయ నూతన కమిటి సభ్యులను కూడా ఆయన శాలువాలతో సన్మానించి ఆలయ అభివృద్ధికి కషి చేయాలని సూచించారు.నూతన కమిటి అధ్యక్షుడు కంచర్ల లింగారెడ్డి, ఉపాధ్యక్షుడు పర్వతం వెంకన్న, కార్యదర్శి శిరిపాల అంజయ్య, సంయుక్త కార్యదర్శి వానరాశి సత్తమ్మ, కోశాధికారి చింత శ్రీను లను ఆయన అభినందించారు.కార్యక్రమంలో ఆయా మండలాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యతో పాటు విద్యార్థుల్లో క్రీడా నూపుణ్యాలను పెంచాలి - విసి

*నార్కట్‌పల్లి, ఆగస్టు 8 (ప్రభాతవార్త)*



విద్యతో పాటు విద్యార్థుల్లో క్రీడా నైపుణ్యాలను పెంపొందించడం, నాయకత్వ లక్షణాలను, సహకారం సంఘ జవనం వంటి అంశాలలో మెరుగుపరిచేందుకు విశ్వ విద్యాలయం అన్ని విధాలుగా ప్రోత్సహిస్తుందని మహాత్మా గాంధి విశ్వవిద్యాలయ ఉపకులపతి చొల్లేటి గోపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం విశ్వవిద్యాలయంలో నిర్వ హించిన సమావేశంలో విశ్వవిద్యాలయ స్పోర్ట్స్ బోర్డ్ ఈ విద్యా సంవత్సరానికి గానను మొత్తం 30 క్రీడాంశాలలో పోటీల నిర్వహణకు స్పోర్ట్స్ కోఆర్డినేటర్ డా॥ఉపేందర్ రెడ్డి ప్రతిపాదించిన అంశాలపై చర్చించి ఆమోదం తెలిపి మాట్లాడారు. విశ్వవిద్యాలయ పరిధిలోని అంతర్ కళాశాలల, అంతర్ విశ్వవిద్యాలయాల పోటీల నిర్వహణకు పిజి మరియు డిగ్రీ కళాశాలలు సైతం ఆ దిశగా విద్యార్థులను ప్రోత్సహించాలని సూచించారు.మొదట అంతర్ కళాశాలల పోటీల అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారిని అంతర్ విశ్వ విద్యాలయాల పోటలు అదే విధంగా ఖేలో ఇండియా పోటీలకు కూడా పంపనున్నట్లు ఆయన తెలిపారు.అనంతరం క్రీడా ప్రాంగణాలను సిద్ధపరిచేందుకు తెప్పించిన నూతన యంత్రాన్ని ఆయన ప్రారంభించారు. కార్య క్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య తుమ్మ కృష్ణారావు, ఓఎస్‌డి ఆచార్య అలువాల రవి, అధ్యాపకులు బి.సరిత, పాలక మండలి సభ్యులు డా॥కొప్పుల అంజి రెడ్డి, డా॥కౌత శ్రీదేవి, అధ్యాపకులు డా॥రమావత్ మురళి, డా॥శ్రీనివాస్ రెడ్డి, వ్యాయామ కళాశాలల ప్రిన్సిపాల్స్, వివిధ కళాశాలల పీడిలు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలను సందర్శించిన జిల్లా విద్యాశాఖ అధికారి

*చిట్యాల రూరల్, ఆగస్టు 8 (ప్రభాతవార్త)*

చిట్యాల మండలంలోని చిన్నకాపర్తి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మంగళవారం జిల్లా విద్యాశాఖ అధికారి బొల్లారం భిక్షపతి ఆకస్మికంగా సందర్శించారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయుల సంఖ్య లేకపోవడంతో విద్యార్థులు పలు సబ్జెక్టులలో వెనుకబడుతున్నారని, ఉపాధ్యాయుల కొరత లేకుండా చూడాలని పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు స్థానిక ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్‌లకు విన్నవించారు. ఈ మేరకు మంగళవారం ఆయన పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత, పాఠ్యాంశాల బోధన తీరును విద్యార్థులు, ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులతో సమావేశాన్ని నిర్వహించి బోధన అంశాలపై తగు సూచనలు చేశారు. పదో తరగతి విద్యార్థులతో ఆయన మాట్లాడుతూ రాబోయే వార్షిక పరీక్షలను దృష్టిలో పెట్టుకుని శ్రద్ధగా చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు. పాఠశాలలో అమలవుతున్న



మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి ప్రతి రోజు మెను ప్రకారం రుచికరమైన భోజనం అందిస్తున్నా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట ఇంచార్జి ప్రధానోపాధ్యాయుడు సిహెచ్. బాలకృష్ణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# శేఖరమ్మకు మండలి చైర్మన్ గుత్తా నివాళి

*చిట్యాల, ఆగస్టు 8 (ప్రభాతవార్త)*

చిట్యాల పట్టణ కేంద్రానికి చెందిన ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడు వాసా విద్యాసాగర్, వార్త దినపత్రిక పాత్రికేయులు వాసా రామ్మోహన్‌ల మాతృమూర్తి వాసా శేఖరమ్మ జూలై 24న రాత్రి అనారోగ్యంతో మృతి చెందారు. మంగళవారం ఆమె కుటుంబ సభ్యులు స్థానిక ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన దశదినకర్మకు తెలంగాణ రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యలు వేర్వేరుగా హాజరై శేఖరమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. ఆమె కుమారులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలిపారు. నివాళులర్పించిన వారిలో పిఆర్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు నూనె వెంకటస్వామి, టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి దైద రవీందర్, మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి, కౌన్సిలర్లు పందిరి గీత రమేష్, బెల్లి సత్తయ్య, కోనేటి కృష్ణ, ఎఎంసి మాజీ చైర్మన్ కాటం వెంకటేశం, ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు తేరట్‌పల్లి హనుమంతు, వివిధ పార్టీల నాయకులు పొన్నం లక్ష్మయ్య, జనగాం నర్సింహగౌడ్, గుండెబోయిన సైదులు, పాటి మాధవరెడ్డి, చికిలంమెట్ల అశోక్, గంజి గోవర్ధన్, కొల్లోజు శ్రీనివాస్, చిత్రగంటటి ప్రవీణ్, చంద్రకాంత్, కేబుల్ ఆపరేటర్లు బొడిగె రవీందర్, గోశిక లక్ష్మీపతి, తాటి శ్యామ్‌సుందర్ తదితరులు పాల్గొన్నారు.






# మహేష్ దశదిన కర్మలో పాల్గొన్న దైద రవీందర్

*నకిరేకల్, ఆగస్ట్ 08 (ప్రభాతవార్త :*



నకిరేకల్ మండలం తాటికల్ గ్రామానికి చెందిన పాలడుగు మహేష్ ఇటీవల మృతి చెందడంతో మంగళవారం ఆయన దశదిన కర్మలో కాంగ్రెస్ నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి దైద రవీందర్ పాల్గొని నివాళులర్పించారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు గార్లపాటి రవీందర్‌రెడ్డి, వీరమ్మ, కారింగు ఆంజనేయులు, రమేష్, గంగాదేవి, అశోక్, మల్లయ్య, జానయ్య, శంకర్,యాదయ్య, రాజేష్, సైదులు, వెంకన్న, కొండయ్య, సురేష్ తదితరులు ఉన్నారు.

# బాధితుడికి రూ.5వేలు ఆర్థిక సహాయం అందజేసిన బచ్చుపల్లి గంగాధర్‌రావు

*నకిరేకల్, ఆగస్ట్ 08 (ప్రభాతవార్త :*



నకిరేకల్ మండలం మంగళపల్లి గ్రామానికి చెందిన వారణాసి హనుమంతు ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురికావడంతో మంగళవారం ఆయనను బిఆర్ఎస్ నాయకుడు, బిజిఆర్ ఫౌండేషన్ చైర్మన్ బచ్చుపల్లి గంగాధర్‌రావు పరామర్శించి రూ.5వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట తుమ్మల నగేష్, కల్లెం ఈదయ్య, వారణాసి దశరథ, సైదులు, తదితరులు ఉన్నారు.

# కిషన్‌రెడ్డి బహిరంగ సభను విజయవంతం చేయండి

*నకిరేకల్, ఆగస్ట్ 08 (ప్రభాతవార్త*



నల్లగొండ జిల్లాలో జరిగే కేంద్రమంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి బహిరంగ సభను విజయవంతం చేయాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వీరెల్లి చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. నకిరేకల్‌లో మంగళవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నకిరేకల్ పట్టణంలోని అన్ని బూత్‌ల నుండి ఇండ్లు లేని నిరుపేదలు తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పల్ల శ్రీనుగౌడ్, అసెంబ్లీ కన్వీనర్ మైల నర్సింహ్మా, జిల్లా దాకయ్య, పుట్ట వెంకన్న, తాటికొండ రామూర్తి, పాలడుగు నగేష్, మైల శ్రీనివాస్, అంజయ్య, వెంకటేశ్వర్లు, శ్యామ్, బ్రహ్మదేవర రవిశంకర్, చంద్రమోహన్ తదితరులు ఉన్నారు.

# హాట్రిక్ ముఖ్యమంత్రిగా కెసిఆర్ : ఎమ్మెల్యే రవీంద్రకుమార్



**చింతపల్లి, 8ఆగష్టు, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలోని బిఆర్ఎస్ పార్టీ హ్యాట్రిక్ విజయం సాధించబోతుందుని దేవరకొండ శాసన సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. మంగళవారం చింతపల్లి మండల పరిధిలోని పాలెంతండ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవికి రాజీనామా చేసిన ఎస్ శంకర్ నాయక్‌తో పాటు 60మంది ఎమ్మెల్యే సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరినవారికి ఆయన గులాబి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పరుగులుపెడుతున్న అభివృద్ధి సంక్షేమాలను చూసి యావత్

ప్రజానీకం బిఆర్ఎస్‌వైపు చూస్తున్నారని స్పష్టం చేశారు. అతి తక్కువ కాలంలో అన్ని రంగాలలో అభివృద్ధిని సాధించిన బిఆర్ఎస్ ప్రభుత్వం తిరుగులేని శక్తిగా ఆవిర్భవించిందని, తెలంగాణలో ఎన్నడూ లేనివిదంగా అభివృద్ధి చేసిన ఘనత ముఖ్య మంత్రి కెసిఆర్‌దే అని అన్నారు. దేశంలో ఎక్కడా లేనివిదంగా అభివృధినద పథకాలు అమలు చేస్తున్న ఏకైక ముఖ్య మంత్రి కెసిఆర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్‌రెడ్డి ,చింతపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దొంతం చంద్రశేఖర్‌రెడ్డి, మాల్ వ్యవసాయ మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ గోపిడి కృష్ణారెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు గున్రెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఉజ్జిని నరేందర్‌రావు, బిఆర్ఎస్ నాయకులు ఉడుదల అక్రంయాదవ్, ముద్దం జోగయ్య, సిమర్ల శ్రీనుయాదవ్, రమేష్‌నాయక్, రాము, తదితరులు పాల్గొన్నారు.

# డీసీసీ అధ్యక్ష పదవి ఇవ్వాలి అని వినతి: జనగాం ఉపేందర్‌రెడ్డి



**ఆలేరు, ఆగస్టు 7, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జి వెస్ట్ బెంగాల్ ఎంపీ దీపా మున్షి, ఏఐసీసీ జనరల్ సెక్రెటరీ కేసీ వేణుగోపాల్ సోమవారం హైదరాబాద్‌లో పీఏసీ సమావేశానికి గాంధీభవన్‌కి హాజరైన సందర్భంగా టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్‌రెడ్డి వారిని శాలువాతో ఘనంగా సన్మానించి. అనంతరం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లా డీసీసీ అద్యక్షులు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి ఇటీవల బీఆర్ఎస్ పార్టీలో చేరిన సందర్భంగా డీసీసీ పదవి ఖాళీ ఉండటంతో ఆలేరు నియోజకవర్గంలో ఐదు దశాబ్దాలుగా ఒకే పార్టీని నమ్ముకుంటూ పార్టీకి పనిచేసిన నాకు ప్రజాసేవలు ముందుండి ఆలేరు నియోకవర్గంలో కాంగ్రెస్ పార్టీని కాపాడుకుంటూ, కార్యకర్తలను కాపాడుకుంటూ పార్టీ బలోపేతం చేస్తున్న నాకు జిల్లా అద్యక్షుడు పదవి ఇవ్వాలని కోరడం జరిగిందని చెప్పారు.

## అభ్యాగులకు ఆసరా..

# కొత్తగా 'మిషన్ వాత్సల్య పథకం..

- ఒక్కొక్కరికి రూ.4వేలు అందజేత
- అనాధల చదువుకు చేయూత
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో నిర్వహణ
- జిల్లాలో కొనసాగుతున్న గుర్తింపు సర్వే



**నల్లగొండటౌన్ ప్రభాతవార్త :** చిన్న వయసులోన తల్లిదండ్రులను కోల్పోయి అనాధలుగా మారిన చిన్నారులు, వేర్వేరు కారణాలతో నిరాశ్రయులైన బాల బాలికలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భరోసా కల్పిస్తున్నాయి. ఈ క్రమంలో ఆర్థికంగా ఇబ్బందులు పడుతూ విద్య, వైద్యం అందని బాలలకు చేయూత అందించేందుకు తాజాగా 'మిషన్ వాత్సల్య' పథకాన్ని అందుబాటులో కి తీసుకొచా ్చయి. ఈ పథకం ద్వారా అనాధలు, సెమీ ఆర్ఫాన్ ్స(18 సంవత్సరాలలోపువారు) చదువు మానేయకుండా ప్రణాళికలు రూపొందించి అమలు చేయనున్నారు. ఇందుకోసం జిల్లాలో ఇప్పటికే గుర్తింపు సర్వే చేపట్టామని, దరఖాస్తులు కూడా స్వీకరిస్తునా ్నమని సంబంధిత శాఖ అధికారులు తెలిపారు. తల్లిద ం డ్రులను కోల్పోయిన చిన్నారులు, సెమీ ఆర్ఫాన్స్, నిరాశ్రయులను (0నుంచి 18 సంవత్సరాలలోపువారు) గుర్తించేందుకు అధికారులు జిల్లాలో సర్వే చేపట్టారు. సంరక్షకుల వద్ద ఉన్నవారు, పీఎం చిల్డ్రన్స్, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్నవారు, బాల్య వివాహాల సందర్భంగా రిస్క్యూ చేసినవారు, వైకల్యం ఉన్నవారు, పారిపోయి వచ్చినవారు, వీధిబాలలు, చైల్డ్ బెగ్గర్స్‌లాంటి వారిని గుర్తించి వారిని చదువుకునేందుకు ప్రోత్సహిస్తారు. ఈ పథకానికి సంబంధించిన వివరాలపై గ్రామాలు, పట్టణాలలో అంగన్వాడి టీచర్లు ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. గ్రామంలోని ప్రజా ప్రతినిధుల సహకారంతో గ్రామాలలో గుర్తిస్తున్నారు. అంగన్వాడి టీచర్ల ద్వారా దరఖాస్తులు నేరుగా దరఖాస్తు చేసుకున్న వారిని బాలల పరిరక్షణ విభాగం అధికారులు పరిశీలిస్తారు. అర్హులైన వారి వివరాలను రాష్ట్ర పోర్టల్ (మిషన్ వాత ్సల్య పోర్టల్)లో నమోదు చేస్తారు. ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపివో సైతం నివేదిక అందజేస్తారు. సిడిపిఓ ద్వారా ఎంపికైన వారికి సమాచారం అందిస్తారు.

### అర్హులు ఎవరంటే..

కన్నవారిని కోల్పోయిన 18 సంవత్సరాలలోపు వారు, ఒంటరిగా ఉండే తల్లిదండ్రుల పిల్లలు, విడాకులు తీసుకున్న వారి పిల్లలు, కరోనా సందర్భంగా తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలు, ఇండ్ల నుంచి పారిపోయిన వారు, పునరావాసం అవసరం ఉన్నవారు, పిఎం చిల్డ్రన్స్, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్నవారు, బాల్య వివాహాల సందర్భంగా రిసూ ్క్య చేసినవారు, వైకల్యం ఉన్నవారు, వీధి బాలలు, చైల్డ్ బెగ ్గర్స్‌లాంటి వారు ఈ పథకం దా ్వరా దరఖాస్తు చేసుకోవచ్చు. అందుకు సమీపంలోని అంగన్వాడి సెంటర్‌కు వెళ్లి దరఖాస్తులు తీసుకొని పూర్తి చేయాలి. దరఖాస్తుతోపాటు అనాధలైతే తల్లిదం డ్రుల మరణ ధృవీకరణపత్రం, పిల్లల విద్యార్హతలు, కులం, ఆదాయం, నివాసధృవీకరణ పత్రాలు, బ్యాంక్ అకౌంట్, ఆధార్, రేషన్ కార్డుల ప్రతులు, ఫొటో జతచేసి దరఖాస్తు చేయాలని అధికారులు తెలిపారు.

### ప్రభుత్వ సాయం..

మిషన్ వాత్సల్య పథకం ద్వారా ఎంపికైన పిల్లలకు నెలకు రూ.4వేల చొపు ్పన సంవత్సరానికి రూ.48వేలు అందజేయనున్నారు. మూడేళ్లపాటు వీటిని అందించనున్నారు. ఈ పథకం పర్యవేక్షణ బాధ్యతను శిశు సంక్షేమశాఖకు ప్రభుత్వం అప్పగించింది. పథకంపై గ్రామాలలో అంగన్వాడి టీచర్లు ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. కాగా ఇప్పటికే హనుమకొండ జిల్లాలో పిఎం కేర్ పథకం ద్వారా ఒక్కొక్కరికి నెలకు రూ.2 వేల చొప్పున 11 మందికి ఆర్థికసాయం అందజేస్తున్నట్లు ఐసిడిఎస్ అధికారులు తెలిపారు.

### అనాధల విద్య కోసమే 'వాత్సల్య'..

కె.వి.కృష్ణవేణి, జిల్లా సంక్షేమాధికారి, నల్లగొండఅనాధలు, సెమీ ఆర్ఫన్ ్స, నిరాశ్రయులైన వారి విద్యను కొనసాగించడానికి మిషన్ వాత్సల్య పథకాన్ని కేం ద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్నాయి. జిల్లాలో ఇలాంటి వారిని గుర్తించే ప్రక్రియ ఈనెలాఖరు వరకు కొనసాగుతుంది. ఎవరైనా ఉంటే సమీపంలోని అంగన్వాడి టీచర్ల ద్వారాగానీ, బాలరక్ష భవన్‌లో నేరుగా దరఖాస్తు చేసుకోవచ్చు. వచ్చిన దరఖాస్తులను పరిశీలించి అర్హులను ఎంపిక చేస్తాం. ఇప్పటికే జిల్లాలో పిఎం కేర్ స్కీం ద్వారా 40మంది లబి ్ధ పొందుతున్నారు.

# ఎల్ఈడీ బల్బులు సమకూర్చిన ఎమ్మెల్యే పైళ్ల



**వలిగొండ ప్రభాతవార్త:** మండలంలోని నాగారం గ్రామానికి చెందిన మాజీ జెడ్పీటీసీ మొగిళ్ల శ్రీనివాస్ ఎల్ఈడీ బల్బులు కావాలని కోరగా భువనగిరి శాసనసభ్యులు పైళ్ల శేఖర్‌రెడ్డి వెంటనే స్పందించి 91 ఎల్ఈడీ బల్బులు మంజూరి చేయగా మంగళవారం గ్రామంలో అమర్చడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామస్తులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్, బర్ల నాగార్జున, ఎండీ.సలీం, ఎల్లంకి స్వామి, కాడిగల్ల యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# కల్యాణలక్ష్మి దేశానికే ఆదర్శం : ఎమ్మెల్యే చిరుమర్తి



**కట్టంగూర్, ఆగస్టు 8 ప్రభాతవార్త :** కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలు దేశానికే ఆదర్శమని నకిరేకల్ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య పేర్కొన్నారు. మంగళవారం ఆయన మండలకేంద్రంలోని మండల తహశీల్దార్ కార్యాలయంలో వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముభారక్, సిఎం సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే చిరుమర్తి ముఖ్యఅతిథిగా విచ్చేసి పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే చిరుమర్తి చేతులమీదుగా 46మందికి రూ.46లక్షల విలువైన కల్యాణలక్ష్మి, షాదీముభారక్ చెక్కులతోపాటు రూ.6లక్షల విలువైన సిఎం సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే అందజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే చిరుమర్తి మాట్లాడుతూ కల్యాణలక్ష్మి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కష్టకాలంలో పేద ప్రజలను ఆదుకునేందుకే రాష్ట్ర ప్రభుత్వం కల్యాణలక్ష్మి, షాదీముభారక్ పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. పేదింటి ఆడబిడ్డలకు గొప్పవరం కల్యాణలక్ష్మి, షాదీముభారక్ పథకాలన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం పేదలను ఆర్థికంగా ఆదుకునేందుకు అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసు ్తందని, కల్యాణలక్ష్మి పథకంతో పేదింటి ఆడబిడ్డల పెండ్లికి రూ.1లక్షా 116లను ఆర్థిక సహాయం అందజేస్తుందన్నారు. మహిళా సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీఠ వేసు ్తందన్నారు. మహిళా సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను చేపడుతుందని, మహిళలు వాటిని ఉపయోగించుకుని సద్వినియోగం చేసుకొని ఆర్థిక స్వావలంభన సాధించాలన్నారు. గర్భిణీ, చిన్నారుల ఆరోగ్యం కోసం, ఆరోగ్యలక్ష్మి, బాలింతలు, చిన్నారుల కోసం కెసిఆర్ కిట్స్‌లాంటి అనేక పథకాలను ప్రవేశపెట్టిందని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జెల్లా ముత్తిలింగయ్య, జడ్పీటిసి తరాల బలరామ్, మండల తహశీల్దార్ డి.స్వప్న, నకిరేకల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నూక సైదులు, పిఏసిఎస్ చైర్మన్ నూక సైదులు, మండలపార్టీ అధ్యక్షులు ఊట్కూరి ఏడుకొండలు, వైస్ ఎంపిపి గడుసు కోటిరెడ్డి, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు గుర్రం సైదులు తదితరులు పాల్గొన్నారు.

# మైనర్లు వాహనాలు నడపకూడదు: ట్రాఫిక్ సిఐ



**ప్రభాతవార్త ప్రతినిది, నల్లగొండ:**

మైనర్లు వాహనాలు నడిపి పట్టుబడితే వారి తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామని నల్లగొండ ట్రాఫిక్ సిఐ డేనియల్ కుమార్ తెలిపారు. మంగళవారం పట్టణంలోని శ్రీచైతన్య పాఠశాలలో విద్యార్థులకు రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ సిగ్నల్స్, సెల్‌ఫోన్ వినియోగం, సైబర్ నేరాలపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలిసి తెలియని వయసులో పిల్లలు వాహనాలు నడుపుతూ ప్రమాదాలకు గురి అవుతారు కాబట్టి మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రుల పైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఏఎస్సైలు తుడి సుధాకర్, సత్యనారాయణ, పాఠశాల డైరెక్టర్లు యాదయ్య, శ్రీనివాస్‌రెడ్డి, త్రిమూర్తి, నాగేశ్వర్‌రావు పాల్గొన్నారు.

# వ్యవసాయ గణన కీలకం : జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్

### వ్యవసాయ గణనపై మండల గణాంక, ప్రణాళిక అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులకు శిక్షణ

### కాగిత రహితం....కమతాల వారీగా వివరాల సేకరణ

### నేటి నుండి క్షేత్రస్థాయిలో గణన



**ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ:** గత సంవత్సరం వ్యవసాయ గణనచేయాల్సి ఉండగా పలు కారణాలతో వాయిదా వేశారు. ఈ నెలలో గణనను ప్రారంభించాలని ప్రభుత్వం ఆదేశించింది. ప్రభుత్వ ఆదేశాలననుసరించి ప్రణాళిక శాఖ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వ్యవసాయ శాఖ ఏడిలు, మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, డిప్యూటీ గణాంక అధికారులు, మండల ప్రణాళిక గణాంక అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ దేశంలో వ్యవసాయ స్థితిగతులు తెలుసుకోవడంతో పాటు అభివృద్ధి ప్రణాళిక, సామాజిక ఆర్థిక విధాన రూపకల్పనకు వ్యవసాయ కీలకమని, వ్యవసాయ గణనను కేంద్ర ప్రభుత్వం అయిదేళ్ళకు ఒకసారి నిర్వహిస్తోందని అన్నారు. వ్యవసాయ గణన ద్వారా కేంద్ర ప్రభుత్వం చేపట్టనున్న వ్యవసాయ గణనలో సామాజిక వర్గాలవారీగా రైతుల సంఖ్య, సన్నకారు, చిన్నకారు, పెద్ద రైతుల వివరాలు, సాగు విస్తీర్ణం, ఏయే పంటలు పండిస్తున్నారు. నీటి వినియోగం, ఏయే యంత్రాలు అందుబాటులో ఉన్నాయి. కౌలు రైతులు, సాగునీటి వనరులు ఇలా వ్యవసాయ సంబంధిత సమాచారాన్ని సేకరించనున్నారు. భూ కమతాలవారీగా సర్వే చేస్తున్న అధికారులు రెవిన్యూ గ్రామాన్ని యూనిట్‌గా తీసుకుంటారని తెలిపారు. వ్యవసాయ గణన క్షేత్ర స్థాయిలో పకడ్బందీగా చేపట్టి వాస్తవ వివరాలు సేకరించాలని అన్నారు. ముఖ్య ప్రణాళిక అధికారి బాలశౌరి మాట్లాడుతూ జిల్లాలోని వ్యవసాయ విస్తరణ అధికారులు క్షేత్రస్థాయిలో ప్రత్యేక యాప్లో నమోదు చేయాలని, ఉప గణాంక, మండల గణాంక ప్రణాళిక అధికారులు సాంకేతిక సలహాలు ఇచ్చి సకాలంలో పూర్తి చేసేలా సూచనలు అందజేయాలని అన్నారు. నేటినుండి మొదటి దశ గణనచేపట్టి ఈ నెల 16లోగా పూర్తి చేయాలని ప్రభుత్వం నిర్దేశించినట్లు అంతా డిజిటల్‌ల్లోనే సకాలంలో పూర్తికి చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సారి కాగిత రహితంగా గణన చేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు, తదనుగుణంగా శిక్షణ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గతంలో రైతుల వారీగా వివరాలు సేకరించి నమోదు చేయాల్సి ఉండేదని, తాజాగా చేపట్టనున్న వ్యవసాయ గణనలో సాంకేతిక పద్ధతులను అమలు చేయనున్నట్లు ఏఈవోలు, స్మార్ట్‌ఫోన్‌లు, ట్యాబ్ ద్వారా డిజిటల్ విధానంలో వివరాలు సేకరిస్తారని, రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే రైతుబంధు కోసం రైతులు వివరాలు, ఆధార్‌కార్డులు, బ్యాంక్ ఖాతాలు, ఎంత భూమి ఉందనేది వివరాలు సేకరించినట్లు వాటిని పరిగణనలోకి తీసుకుంటూనే అధనపు సమాచారాన్ని నమోదు చేసేలా ఏర్పాట్లు చేసినట్లు మూడు దశల్లో గణన పూర్తి చేయాల్సి ఉంటుందని మొదటి విడతలో రైతు పేరు, సామాజిక స్థితి, సాగు విస్తీర్ణం, భూమి వినియోగం (వ్యక్తి గత , ఉమ్మడి సంస్థాగత) పురుషులు, మహిళలు ఇలా అన్ని వివరాలు సేకరించి రెవిన్యూ గ్రామం వారీగా నమోదు చేస్తారని అన్నారు. రెండో విడతలో ఎంపిక చేసిన 20శాతం గ్రామాల్లో అధనంగా మరి కొంత సమాచారం, మూడో దశలో ఏడుశాతం గ్రామాల్లో సాగు ఖర్చులు, యంత్రాల వినియోగం, ఎరువులు, విత్తనాలు ప్రభుత్వ రాయితీలు తదితర వాటిని సేకరించి యాప్‌లో తొలిసారిగా కాగితం వాడకుండా వివరాలను నమోదు చేస్తారని తెలిపారు. రాష్ట్ర సంచాలకులు, అర్థగణాంక శాఖ కార్యాలయం ఉప సంచాలకులు డి.శివకుమార్ వ్యవసాయ గణనలో సమాచార సేకరణపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి బాలశౌరి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారిణి సుచరిత, జిల్లా ఉద్యానశాఖ అధికారిణి సంగీతలక్ష్మి, సహాయ సంచాలకులు ముత్యం తదితరులు పాల్గొన్నారు.



# డిసిఈబి పరీక్ష ఫీజులను తగ్గించాలి



### ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు కందాల పాపిరెడ్డి

**నల్లగొండటౌన్ ఆగస్ట్ 8 ప్రభాతవార్త :** డిసిఈబి పరీక్షల ఫీజులను తగ్గించాలని ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు కందాల పాపిరెడ్డి అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి చొరవతో డిసిఈబి పరీక్ష ఫీజులో తేడాలను జిల్లా కలెక్టర్ ఆర్.ఎ.కర్ణన్ దృష్టికి తీసుకెళ్లి వినతిప త్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా మహోత్సవాన్ని దిగ్విజయం చేసిన250 మంది విద్యార్థులకు, 150 మంది ప్రధానోపాధ్యాయులకు ప్రతిభ, గౌరవ పురస్కారాలతో సత్కరించి విద్యమహోత్సవాన్ని విజయవంతం చేసినందుకు స్థానిక శాసనసభ్యులు కంచర్ల భూపాల్‌రెడ్డికి కృతాజ్ఞతాభివందనాలు తెలిపారు. రాష్టంలో వివిధ జిల్లాలలో 6 నుండి 10 తరగతుల వరకు నిర్వహించే కామన్ పరీక్షల రుసుములో డిసిఈబిలో ఉన్న భేదాన్ని వారి దృష్టికి తీసుకువెళుతూ రాష్ట్ర, జిల్లా ట్రస్మా ప్రతినిధులు మాట్లాడుతూ హైద్రాబాద్, రంగారెడ్డి మొదలగు జిల్లాలలో జిల్లా కామన్ బోర్డు పరీక్షల రుసుములో తేడాలను వారి దృష్టికి తీసుకువెళుతూ ఉమ్మడి నల్లగొండ జిల్లాలో వసూలు చేస్తున్న ఫీజుల తేడాలను గణాంకాలతో సహా ఆయా జిల్లాలలో వసూలు చేస్తున్న ఫీజుల తేడాలను వారి దృష్టికి తీసుకెళ్లి హైద్రాబాద్, రంగారెడ్డి జిల్లాలలో 6వ, 7వ,8వ తరగతి విద్యార్థులకు రూ.80లు వసూలు చేస్తుంటే, నల్లగొండ జిల్లాలో రూ.130, హైద్రాబాద్, రంగారెడ్డి జిల్లాలలో 9,10వ తరగతి విద్యార్థులకు రూ.100లు వసూలు చేస్తుంటే, నల్లగొండ జిల్లాలో రూ.150లు వసూలు చేయడం సమంజసం కాదన్నారు. ఇప్పుడిపుడే కోలుకుంటున్న ప్రైవేట్ విద్యాసంస్థలు అధిక కామన్ బోర్డు పరీక్షల రుసుముల వసూళ్ల విషయంలో వారి అభ్యంతరాలను కలెక్టర్, ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళుతూ 11 పేపర్లనుండి 6 పేపర్లు కుదించినప్పటికీ ఫీజులను పెంచడం ద్వారా పేద, మద్యతరగతి విద్యార్థుల తల్లిదండ్రులకు, ప్రైవేట్ విద్యాసంస్థలకు భారంగా మారిందన్నారు. అందుకు ఎమ్మెల్యే, కలెక్టర్, డీఈవో సానుకూలంగా స్పందించి త్వరలో తమ నిర్ణయాన్ని తెలియజేస్తామని తెలిపినట్లు ట్రస్మా నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర,జిల్లా ట్రస్మా ప్రతినిధులు గంట్ల అనంతరెడ్డి, యానాల ప్రభాకర్‌రెడ్డి,జిల్లా అధ్యక్షులు కోడి శ్రీనివాసులు, జివి.రావు, మట్ట చినయ్య గౌడ్, గిరిధర్‌గౌడ్, అజీజ్, షరీఫ్, పుచ్చకాయల వెంకటరెడ్డి, శ్రీనివాస్, ముక్కామల నరసింహ, గొ రై వెంకటరెడ్డి, అనంతల జంగన్న, మహ్మద్ జహంగీర్, అంజన్‌గౌడ్, హాలియా శ్రీనివాస్, మల్లేష్, జవహర్‌లాల్, రామకృష్ణ, రాజ్‌కుమార్‌రెడ్డి,శ్రవణ్‌కుమార్, లక్ష్మి, నారాయణ, వెంకటరెడ్డి, ఆనంద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ అవకాశం ఇస్తే ఆశీర్వదించండి

### టిఆర్ఎస్ నాయకుడు దేవేందర్ నాయక్

### తెల్దేవరపల్లిలో ఆశీర్వాద ఆత్మీయ సమ్మేళనం



**చందంపేట, 8ఆగష్టు,ప్రభాతవార్త :** వెనుకబడిన నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధితో పాటు ప్రజా సేవ చేయాలనే తలంపుతో మీ ముందుకు వచ్చానని,అధినాయకం అవకాశం ఇస్తే మీరంతా ఆశీర్వదించాలని,తన తండ్రి ఈ ప్రాంత అభివృద్ధికి కృషిచేశారని,ఈపర్యాయం తనతో ఉండి మెరుగైన ప్రజాసేవ చేసేందుకు అవకాశం కల్పించాలని మాజి మున్సిపల్ చైర్మన్ వడ్త్య దేవేందర్ ఫౌండేషన్ చైర్మన్ వడ్త్య దేవేందర్ నాయక్ అన్నారు. మంగళవారం తెల్దేవరపల్లి గ్రామంలో బిఆర్ఎస్ అసంతృప్తి వర్గాల నేతలు ఆశీర్వాద ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్‌పార్టీనుండి ఎమ్మెల్యే అభ్యర్థిగా దేవేందర్ నాయక్ పేరును ప్రతిపాదించాలని మండల నాయకులు,కార్యకర్తలు తీర్మానించారు ఈ సమావేశానికి ముఖ్య నాయకులు హాజరై పలు అంశాలపై చర్చించారు.బంగారు తెలంగాణ రాష్ట్ర సాధనలో ధనమాన ప్రాణాలు పణంగా పెట్టి పనిచేసినవారు ప్రస్తుతం అగౌరవ పడుతున్నారని ఆవేధన వ్యక్తం చేశారు. కెసిఆర్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కొంతమంది పార్టీ పెద్దలు ఒంటెద్దు పోకడ పోతున్నారని ,నియోజకవర్గ వ్యాప్తంగాపలు చోట్ల నిరసన వ్యక్తం చేస్తున్నా వారితీరు మార్చుకోకపోవడంతో రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని మార్చాలని అధిష్టానాన్ని పలుమార్లు కోరామన్నారు.ప్రజల్లో అత్యంత ఆధరణ ఉన్న దేవేందర్‌కు ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం ఇస్తే అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామని వారు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ ఎంపిపి నల్లగాసు జాన్ యాదవ్, రైతుబంధు అధ్యక్షులు శ్రీరామదాసు కృష్ణయ్య, బంజారా సేవాసంఘం నియోజకవర్గ అధ్యక్షులు లక్ష్మానాయక్, మాజి ఎంపిపి సుక్కు నాయక్,బంజారా సేవాసంఘం జిల్లా కార్యదర్శి బిక్కు నాయక్, సర్పంచ్ పాపా నాయక్, నాయకులు వీరారెడ్డి, జైపాల్‌రెడ్డి, మహాలక్ష్మయ్య, భరత్‌నాయక్, లాల్‌సింగ్,తదితరులు పాల్గొన్నారు.

# జాంకి మృతి బాధాకరం: ఎమ్మెల్యే



**చందంపేట, 8ఆగష్టు,ప్రభాతవార్త :** నేరుడుగొమ్ము మండలం పెద్ద మునిగాల్ గ్రామానికి చెందిన తుల్జాభవాని ఆలయ పూజారి జీవన్ భగత్ నాయనమ్మ జాంకి మృతి బాధాకరంఅని దేవరకొండ ఎమ్మెల్యే,బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. మంగళవారం ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించారు.వందల ఏండ్లుగా భక్తి భావంతో మాతా తుల్జభవాని దేవతకు పూజలు జరుపుతూ ఆ జగన్మాత సేవలను జిల్లాంతరాలకు వ్యాప్తి చేయడంలో జాంకి కృషి మరువలేనిదని అన్నారు.ఆలయానికి వచ్చే భక్తులను పలకరిస్తూ,అందరి యోగక్షేమాలు తెలుసుకుంటూ,మూడు తరాలను చూసి జీవితంలో ఎన్నో ఆటుపోట్లను తట్టుకున్ని కుటుంబాన్ని ఉన్నత స్థితిలో నిలిపిన ఆమె జీవితం స్ఫూర్తి దాయకం అన్నారు.పవిత్రమైన ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకున్నారు. ఆయన వెంట బిఆర్ఎస్ మండల అధ్యక్షులు లోకసాని తిరుపతయ్య, ఎంపిపి సలహాదారుడు బాణావత్ హన్మనాయక్, పిఏసిఎస్ చైర్మన్ ముక్కమల బాలయ్య, స్థానిక సర్పంచ్ పంబల అంజయనయ, పల్స వెంకటయ్య, వాడిత్య బాలు,దూడ బావోజి, కుంభం నరేష్‌గౌడ్, ఎలుక రాములు, కేతావత్ జగన్, కేతవత్ బాబురామ్, భారత్, ఉన్నారు.

# ఫిట్‌నెస్‌లేని బస్సులపై తనిఖీ

### ..వార్త ఎఫెక్ట్

**చింతపల్లి, 8ఆగష్టు,ప్రభాతవార్త :** చింతపల్లి మండలంలోని ప్రైవేట్ స్కూల్‌లో విద్యార్థులకు కనీస సౌకర్యాలు, ఫిట్‌నెస్‌లేని బస్సులపై తనిఖీలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అధికార యంత్రాంగాలకు ఆదేశాలు జారీ చేయడంతో మంగళవారం ప్రైవేట్ స్కూల్ బస్సులు తనిఖీ చేసి ఫిట్‌నెస్ లేని బస్సులను సీజ్ చేసి చింతపల్లి పోలీస్ స్టేషన్‌కు తరలించారు.ఫిట్‌నెస్ లేని బస్సులను లైసెన్స్ లేని డ్రైవర్లు బస్సులను నడుపుతూ విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేట్ పాఠశాలలు కొనసాగుతున్నాయని ,విద్యార్థులకు కనీస మౌలిక వసతులు



కూడా ఏర్పాటు చేయకుండా ఫిట్‌నెస్ లేని బస్సులను నడుపుతూ పిల్లల జీవితాలతో చెలగాటం ఆడుతున్న ప్రైవేట్ స్కూళ్లపై చర్యలు తీసుకోవాలని ప్రభాతవార్త ప్రచురించడంతో జిల్లా కలెక్టర్ స్పందించి అధికార యంత్రాంగాలకు ఆదేశాలు జారీ చేసి,తనిఖీలు నిర్వహించడంతో విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాల నాయకులు ,గ్రామ ప్రజలు హర్షంవ్యక్తం చేస్తున్నారు.

## రుణమాఫీని వెంటనే అమలు చేయాలి..గృహలక్ష్మి పథకం దరఖాస్తు గడువు పెంచాలి



*మిర్యాలగూడ రూరల్, ఆగస్టు 8 (ప్రభాతవార్త)*

ఈ వర్షాకాలం సీజన్లో నీటి విడుదలపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయని, ఆశించిన మేరకు వర్షాలు రాకపోవడంతో భూగర్భ జలాలు అడుగంటిపోయాయని మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. మంగళవారం స్థానికంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ నాగార్జునసాగర్ ఎడమకాల్వకు నీటి విడుదలపై ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలన్నారు. లక్షలోపు రుణమాఫీ ప్రభుత్వం ప్రకటించిందని, వెంటనే రుణమాఫీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం సీజన్ ప్రారంభం కావడం పట్ల రైతులకు పెట్టుబడులు అవసరం ఉందని, రుణమాఫీ వెంటనే చేస్తే మళ్లీ రుణాలు తీసుకునే అవకాశం ఉంటుందని చెప్పారు. సొంత స్థలం ఉన్న వారికి గృహనిర్మాణం కోసం ప్రభుత్వం గృహలక్ష్మి పథకం తీసుకొచ్చిందని, ఆ పథకంలో నిబంధనలు గందరగోళంగా ఉన్నాయన్నారు. స్పష్టమైన నిబంధనలు పెట్టి గతంలో వేరు లబ్ది పొందిన వారు కూడా ఈ పథకంలో అర్హులుగా గుర్తించాలని సూచించారు. దరఖాస్తులకు కేవలం మూడు రోజులు మాత్రమే పెట్టడం సరైంది కాదన్నారు. నెలాఖరువరకు గడువు పొడగించాలని కోరారు. 34 రోజులుగా గ్రామపంచాయతీ కార్మికులు సమ్మె చేస్తున్నారని, వారి న్యాయమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ఈ విషయమై మంత్రి దయాకర్‌రావును కలిశామని, సమస్యలు నివారించాలని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామని ఆయన చెప్పారన్నారు. ఈ సమావేశంలో రైతుసంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, మూడావత్ రవినాయక్, సిఐటియు జిల్లా కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్‌రెడ్డి, పాండు, పరుశురాములు, మంగారెడ్డి, రాంమూర్తి, లక్ష్మినారాయణ, రమేష్‌బాబు, బాబునాయక్, ద్దైద బిక్షం, నాగేశ్వర్‌రావు, దయాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చేనేత రుణమాఫీ చేయాలి

*భూధాన్‌పోచంపల్లి, (ప్రభాతవార్త :*

చేనేత రుణమాఫీ చేయాలని బహుజన ప్రజాశక్తి రాష్ట్ర కన్వీనర్ నల్ల లక్ష్మణ్ అన్నారు. మంగళవారం ఏర్పాటు చేసిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడుతూ .. వ్యవసాయం తరువాత అతిపెద్ద కుటీర పరిశ్రమ చేనేత పరిశ్రమ అని, చేనేత వస్త్రాలను ప్రధాన మంత్రి సైతం ఇతర దేశ ప్రముఖులకు బహుమతులుగా అందజేస్తున్నారని, అంతటి ప్రధానమైన పరిశ్రమలను తగిన గిట్టుబాటు ధర కానీ, గుర్తింపు, గౌరవం లేవని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణ చేనేత కార్మికులకు రైతు రుణమాఫీ తరహాలో చేనేత రుణమాఫీ చేయాలని, చేనేత వస్త్రాలు ప్రభుత్వమే చొరవ తీసుకుని మార్కెట్ చేయాలని, జీఎస్టీని ఎత్తివేయాలని, చేనేతను కుటీర పరిశ్రమగా గుర్తించి వడ్డీలేని పెట్టుబడి రుణాలు అందించాలని, జియోట్యాగ్ సభ్యత్వాలను పెంచాలని, వ్యవసాయ రంగం తరువాత చేనేత రంగాన్ని అభివృద్ధి చేయాలని, నూలు, రంగులు, రసాయనాలు, కొనుగోలుకు సబ్సీడీ అందించాలని, చీరల ఉత్పత్తికి ముడిసరుకు, ధరలు అదుపులో ఉంచాలని, ప్రింటెడ్ డిజైన్ చీరల మాఫియాను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## మోత్కూరు మండలాన్ని రెవెన్యూ డివిజన్ కేంద్రాం ఏర్పాటు చేయాలి



*మోత్కూరు (ప్రభాతవార్త:*

మోత్కూరు మండలాన్ని రెవెన్యూ డివిజన్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని బీసీ రిజర్వేషన్ సాధన సమితి(బిఆర్ఎస్ఎస్) రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. మంగళవారం మోత్కూరులో బీఆర్ఎస్ఎస్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి, అనంతరం తహసిల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. మోత్కూరు మండలాన్ని రెవెన్యూ డివిజన్ చేయవల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందన్నారు. లేనియెడల రెవెన్యూ డివిజన్‌కై దశల వారిగా ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జి అనంతుల దేవాంజీ, పట్టణ అధ్యక్షులు నిలిగొండ మత్స్యగిరి, నాయకులు బీసు సత్తయ్య, చిప్పలపల్లి మల్లేష్, బీసు మల్లికార్జున్, పట్టూరి అంజయ్య, బీసు భాషా, ఎర్రవెల్లి కృష్ణ, అయోధ్య, నర్సయ్య, లింగయ్య, బీసు యాదగిరి, ఎర్రవెల్లి మధు, లక్ష్మి నారాయణ, నాగమ్మ, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామ కృష్ణ సాయి మందిరంలో భజన



*రాజాపేట (ప్రభాతవార్త:*

రాజాపేటలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో శతకోటి హరే రామ నామ సంకీర్తన కార్యక్రమం సామూహికంగా నిర్వహించారు. శ్రీ యతీవర భావానంద విశ్వనాథ సద్గురువుల అనుగ్రహంతో శ్రీ పాండురంగాశ్రమము సంకల్పించిన శతకోటి హరే రామ నామ జప యజ్ఞంలో భాగంగా రాజాపేటలో సోమవారం రాత్రి శ్రీరామకృష్ణ సాయి మందిరంలో అదరాను శ్రీధర శర్మ పర్యవేక్షణలో, రాజాపేట శాఖ అధ్యక్షులు నంగునూరు రాజు ఆధ్వర్యంలో, చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ సమక్షంలో హరే రామ నామ సంకీర్తన జరిగింది. 7 గంటలకు ప్రారంభమైన ఈ కార్యక్రమంలో పిల్లలు, పెద్దలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అంతకు ముందు ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో ప్రతిష్ట మూర్తులకు మంగళహారతి సమర్పించారు. ప్రసాద దాతలు వంది వెంకటయ్య సుగుణమ్మలు అందజేయగా వారికి కృతజ్ఞతలు తెలిపారు. దాత నాళ్ళ శేఖర్ పిల్లలకు ప్రోత్సాహకంగా ప్రత్యేకంగా బహుమతులు అందజేయగా, కుమావత్ మనోహర్ పెన్నులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దాతలకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెప్పారు. ప్రసాద దాత చల్లూరు గ్రామానికి చెందిన ప్రజా సేవా సమితి సభ్యులు, సీనియర్ నాయకులు మాటూరు బాలరాజు అందజేయగా భజన మండలి తరపున దాతకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## ముస్లిం జేఏసీ ఆధ్వర్యంలో జర్నలిస్ట్ జహీరుద్దీన్ అలీ ఖాన్‌కు ఘన నివాళి



*భువనగిరి (ప్రభాతవార్త :*

సామాజిక ఉద్యమకారుడు, జర్నలిస్ట్, సియాసత్ ఉర్దూ పేపర్ మేనేజింగ్ ఎడిటర్ జహీరుద్దీన్ అలీ ఖాన్ మృతికి సంతాపంగా భువనగిరి ముస్లిం జేఏసీ ఆధ్వర్యంలో భువనగిరి జిల్లా కేంద్రంలోని ప్రిన్స్ చౌరస్తా వద్ద వారి చిత్రపటానికి పూలతో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు, జర్నలిస్ట్‌లు ఖాజా, బట్టు రామచంద్రయ్య, ఫారూఖ్, సుజా ఉద్దీన్, ఇంతియాజ్, వెంకటేష్, అతహర్ మాట్లాడుతూ.. ఉర్దూ జర్నలిస్ట్‌గా, సామాజిక ఉద్యమకారుడిగా గొప్ప పేరు సంపాదించుకున్న వ్యక్తి సియాసత్ ఉర్దూ పేపర్ మేనేజింగ్ ఎడిటర్ జహీరుద్దీన్ ఖాన్ గద్దర్ అంతిమయాత్ర సమయంలో జరిగిన తొక్కిసలాటలో మరణించడం చాలా బాధాకరమని అన్నారు. జహీరుద్దీన్ ఖాన్ మరణం యావత్తు జర్నలిజం ప్రపంచానికి తీరని లోటు అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో తన ఉర్దూ సాహిత్యం ద్వారా రాష్ట్ర ప్రజలను ఉత్తేజ పరిచి ప్రత్యేక సాధనలో కీలక పాత్ర పోషించిన స్ఫూర్తి ప్రదాత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం జేఏసీ నాయకులు, జర్నలిస్ట్‌లు సొల్లేటి గోవర్ధన్ చారి, మండవ శ్రీశైలం, జావిద్ ఖాద్రి, ఇబ్రహీం, ఆబిద్ అలీ, అమీన్, ఇస్తియాక్, రషీద్, షపిఉద్దీన్, ఇసాక్, వాహెద్, లక్ష్మినారాయణ, వేణు, నసీర్ తదితరులు పాల్గొన్నారు.




## బ్యాడ్మింట్ పోటీలో మిర్యాలగూడ విద్యార్థుల ప్రతిభ

*మిర్యాలగూడ రూరల్, ఆగస్టు 8 (ప్రభాతవార్త*



బ్యాడ్మింటన్ పోటీలో అత్యంత ప్రతిభ చూపిన మిర్యాలగూడ విద్యార్థులు టి.అన్విత్, నిహల రెడ్డి, టి.అక్షిత్‌రెడ్డిలను మంగళ వారం పలువురు అభినం దించారు. ఇటీవల ఎ పిలోని గుంటూరులో జరిగిన సజ్జల సుధాకర్‌రెడ్డి మెమో రియల్‌ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పోటీలో అండర్-15విభాగంలో సింగిల్స్‌లో రన్నరప్‌గా, డబుల్స్, మిక్సుడ్ డబుల్స్‌లో నిహాల్‌రెడ్డి విజేతగా నిలువగా అండర్-13 విభాగంలో డబ్బుల్‌మిక్స్, డబుల్స్‌లో అక్షిత్‌రెడ్డి ద్వితీయస్థానం సంపాదించాడని కోచ్ రామకృష్ణ తెలిపారు. ఈ పోటీలో రెండు తెలుగు రాష్ట్రాల నుండి దాదాపు 500మంది క్రీడాకారులు పాల్గొనగా మిర్యాలగూడకు చెందిన నిహాల్‌రెడ్డి, అక్షిత్‌రెడ్డిలు అత్యంత ప్రతిభకనబర్చి విజేతలుగా నిలిచారని, ముందు ముందు మరిన్ని పతకాలు సాధించి పేరు తెచ్చుకోవాలని పలువురు అభినందనలు తెలిపారు.

## జహీరుద్దీన్‌అలీఖాన్ మృతి పట్ల..పలువురు జర్నలిస్టులు సంతాపం

*మిర్యాలగూడ క్రైం, ఆగస్టు 8 (ప్రభాతవార్త*



సియాసత్ ఉర్దూ డైలీ మేనేజింగ్ ఎడిటర్ జహీరుద్దీన్‌అలీఖాన్ అకాల మృతి ఉర్దూ పత్రిక రంగానికి తీరనిలోటని మిర్యాలగూడ జర్నలిస్టులు పేర్కొన్నారు. ఆయన మృతికి సంతాపంగా మిర్యాలగూడ జర్నలిస్టుల ఆధ్వర్యంలో మంగళవారం ప్రెస్‌క్లబ్ వద్ద రెండు నిమిషాలు మౌనంపాటించి నివాళులర్పించారు. అనంతరం పలువురు జర్నలిస్టులు మాట్లాడుతూ ప్రజాగాయకుడు, యుద్దనైక గద్దర్ అంత్యక్రియలో పాల్గొన్న జహీరుద్దీన్‌అలీఖాన్ గుండెపోటుతో మృతి చెందడం బాధాకరమన్నారు. ఆయన సాధన కోసం జర్నలిస్టులు పాటుపడాలన్నారు. ఆయన మృతి పట్ల సంతాపం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు ఖాజాహమీదొద్దీన్, అస్లాం, జర్నలిస్టులు మహేష్, మనోజ్, నరేందర్‌రెడ్డి, అయూబ్, రామకృష్ణ, యాదగిరి, సునీల్, జయరాజు, ఉమర్, రఫీ, రవి, లతీఫ్, నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్, కేటీఆర్‌కు చిత్రపటాలకు పాలాభిషేకం

*ఆలేరు, ఆగస్టు 8, (ప్రభాతవార్త:*



ఆలేరు మున్సిపాలిటీ నుండి ప్రత్యేక గ్రామపంచాయితీగా సాయిగూడెం ఏర్పాటు చేయడంతో బీఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు కొండచంద్రారెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం రోజున ముఖ్యమంత్రి కేసీఆర్‌కు బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాసాయిగూడెం ప్రజల చిరకాల కోరికను తీర్చినందుకుక గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి సాయిగూడెం ప్రజలు ఎల్లప్పుడూ రుణపడి ఉంటారు. రాబోయే ఎన్నికల్లో మా గ్రామంలో బీఆర్ఎస్ పార్టీకి పట్టం కడతామని దీమా వ్యక్తం చేశారు. సాయిగూడెం పాల సంఘం చైర్మన్ కొమ్మిడి లక్ష్మారెడ్డి, సంగిస్వామి, మాజీ చైర్మన్ రాములు, బైరి నర్సయ్యగౌడ్, బాలరాజు, ఆంజనేయులు, వెంకటేష్ పాల్గొన్నారు.

# కలెక్టరేట్ ముట్టడిని విజయవంతం చేయాలి

పెన్‌పహాడ్, ఆగస్టు 8 (ప్రభాతవార్త)

వివిధ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నేడు జరిగే కలెక్టరేట్ ముట్టడిని విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు రణపంగ కృష్ణ పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలో గ్రామీణ హమాలీ కార్మికుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ సంఘటిత, అసంఘటిత రంగ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. ప్రతి కార్మికుడికి సమాన పనికి సమాన వేతనం కల్పిస్తూ పర్మినెంట్ చేయాలని కరారు. సిఐటియుతో పాటు వివిధ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నేడు జరగబోయే కలెక్టరేట్ ముట్టడికి మండలంలోని వివిధ రంగాల కార్మికులు పాల్గొని విజయవంత ం చేయాలని కార్మికులను కోరారు. ఈ సమావేశ ంలో హమాలీ సంఘం మండల అధ్యక్షుడు ఒగ్గు శ్రీను, ఎల్లయ్య, ఆనంద్, వెంకన్న, కనకయ్య పాల్గొన్నారు.



# సంఘం పటిష్టతకు కృషి చేస్తా

త్రిపురారం,8ఆగస్టు,(ప్రభాతవార్త):

నాగార్జున సాగర్ పురగిరి క్షత్రియ(పెరిక) సంఘం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా మండలంలోని బెజ్జికల్ గ్రామానికి చెందిన ఇండ్ల నాగరాజు నియమితులయ్యారు. ఈ మేరకు జిల్లా అధ్యక్షులు ముత్తినేని శ్యాంసుందర్ నియామక పత్రాన్ని అందజేశారు. సోమవారం రాత్రి జరిగిన జిల్లా కమిటి సమావేశంలో మండల,నియోజకవర్గ స్థాయి కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నియోజకవర్గ అధ్యక్షులుగా అంకతి సత్యం(నిడమనూరు)తో పాటు ప్రధాన కార్యదర్శిగా సంఘం కార్యక్రమంలో క్రియాశీలకంగా పనిచేస్తున్న ఇండ్ల నాగరాజును ఏకగ్రీవంగాఎన్నుకున్నారు. ఈ సం దర్బంగా నాగరాజు మాట్లాడుతూ అందరి సహకారంతో రాజకీయాలకు అతీతంగా, సంఘ పటిష్టతకు కృషి చేస్తానని అన్నారు. మిర్యాలగూడను సంఘ భవనం ఏర్పాటుతోపాటు రాజకీయంగా, సామాజికంగా తమ జనభా ప్రాతిపదికు అనుగుణంగా తగిన ప్రాధాన్యతను కల్పించాలన్నారు.ఆయన నియామకం పట్ల సంఘం మండలాధ్యక్షులు బాల్తి శీను, రామకష్ణ, తదితరులు హర్షం వ్యక్తం చేశారు.



# 40 పాఠశాలలకు ఉచిత గ్రంథాలయ పుస్తకాలు

సూర్యాపేట కల్చరల్, ఆగస్టు 8 (ప్రభాతవార్త)

హైదరాబాద్‌కు చెందిన అస్థిత్వం ఆర్గనైజేషన్, సూర్యాపేటకు చెందిన అక్షర ఫౌండేషన్ ఆధ్వర్యంలో జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న 40 ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో గ్రంథాలయాల ఏర్పాటుకు అవసరమైన పుస్తకాలను అందజేస్తున్నట్లు అక్షర ఫౌండేషన్ చైర్మన్ యాస రాంకుమార్‌రెడ్డి, అస్థిత్వం ఆర్గనైజేషన్ అధ్యక్షుడు చింతలూరు మంజుల గౌర్ తెలిపారు. మంగళవారం అక్షర ఫౌండేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ బోధనాభ్యసన ప్రక్రియలో చదవడం అనేది ముఖ్యమైన నైపుణ్యమన్నారు. ఏ పుస్తకాలు అందుబాటులో లేని విద్యార్థులను చేరుకోవడమే లక్ష్యంగా చేసుకుని విద్యార్థుల్లో పఠనంపై ఆసక్తి పెంపొందించడమే ప్రధాన ఉద్దేశ్యమన్నారు. దానిలో భాగంగా ఒక్కొక్క పాఠశాలకు రూ. 5 వేలు విలువ చేసే 70 పుస్తకాలు, విద్యార్థి సమగ్ర వ ్యక్తిత్వ వికాసాన్ని పె ంపొందించే పుస్తకాలు, పోటీ పరీక్షలకు ఉపయోగపడే పుస్తకాలు, నీతి కథల పుస్తకాలు, డిక్షనరీలు, వ్యాకరణ పుస్తకాలు, వర్క్ షీట్లు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులంతా సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఉప్పు నాగయ్య, పాల్వాయి వెంకన్న, బత్తుల దామోదర్‌రెడ్డి, బత్తుల ఉపేందర్, చొల్లేటి ఉపే ంద్రాచారి, తుంగతుర్తి జనార్ధనాచారి, కాళిదాసు, తిరుమలరెడ్డి, దండ శంకర్‌రెడ్డి, యాస శృతి తదితరులు పాల్గొన్నారు.

# పద్మశాలీల రాజ్యాధికార సాధనకై ఛలో కోరుట్ల

సూర్యాపేట కల్చరల్, ఆగస్టు 8 (ప్రభాతవార్త)

పద్మశాలీల రాజ్యాధికార సాధన కోసం ఈ నెల 13న కోరుట్లలో రాజకీయ పార్టీ ీలకతీతంగా నిర్వహించే పద్మశాలి రాజకీయ యుద్ధభేరి మహాసభను విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అప్పం శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో సభకు సంబంధించిన వాల్‌పోస్టర్‌లను ఆవిష్కరించి మాట్లాడారు. పద్మశాలీలను ఓట్లు వేసే యంత్రాలుగా ఉపయోగించుకుని అధికారంలోకి రాగానే నిర్లక్ష్యం చేస్తున్నా ారన్నారు. రానున్న ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు తమకు 10 ఎమ్మెల్యే సీట్లు, 2 ఎంపి సీట్లు, రెండు ఎమ్మెల్సీ సీట్లు, ఒక రాజ్యసభ సీటును కేటాయించాలని, పద్మశాలీలకు డిక్లరేషన్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. అన్ని రాజకీయ పార్టీలు తమకు తగిన ప్రాధాన్యత కల్పించాలన్నారు. తమకు ప్రాధాన్యత ఇవ్వని రాజకీయ పార్టీలకు రాబోయే ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. తమకు కూడా పద్మశాలి బంధు ప్రవేశపెట్టి రూ. 10 లక్షలు ఇచ్చి బీద చేనేత కార్మికులను ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. క్రిమిలేయర్ నుండి పద్మశాలి కులాన్ని తొలగించాలని రంగులు, నూలును నూరు శాతం సబ్సిడీతో ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో తాము ముందుండి పోరాడామన్నారు. ఈ కార్యక్రమంలో పద ్మశాలి సంఘం రాష్ట్ర కార్యదర్శి చల్లమల్ల నర్సింహ, జిల్లా ఉపాధ్యక్షుడు పిషిక వీరయ్య, మాజీ కౌన్సిలర్ గండూరి రమేష్, మహిళా అధ్యక్షురాలు కనుకుంట్ల శారదాదేవి, జిల్లా కార్యదర్శి దూలం నగేష్, ఎంపిటిసి పొన్నం వెంకన్న, మిర్యాల గోపాలకృష్ణ, యలగందుల సుదర్శన్, మిట్టకోల యుగంధర్, కస్తూరి కిషన్, పున్న వెంకన్న, బలే ్న క్రాంతికుమార్, యన్నం ఉమా శంకర్‌పాల్గొన్నారు.



# పొర్లు దండాలు పెట్టి

పెన్‌పహాడ్, ఆగస్టు 8 (ప్రభాతవార్త)

మండల కేంద్రంలోని ఎంపిడివో కార్యాలయం వద్ద గ్రామపంచాయితీ కార్మికుల నిరవధిక సమ్మె మంగళవారం 34వ రోజుకు చేరుకోగా సమ్మెలో భాగంగా పొర్లు దండాలు పెట్టి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు రణపంగ వెంకన్న మాట్లాడుతూ గ్రామపంచాయితీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి నకిరేకంటి నరసయ్య, సహాయ కార్యదర్శి దోసపాటి విజయ్‌కుమార్, గోపాల్, భిక్షం, బాబు, ఉపేందర్, నాగరాజు, వీరస్వామి, సత్య ం, సైదులు, నాగయ్య, నీరజ, వనజ, ఎల్లమ్మ, రాములమ్మ, సత్తెమ్మ, వెంకటేశ్వర్లు, బాలాజీ, మట్టపల్లి, శౌరి, సోమయ్య, రజిత, రమణ తదితరులు పాల్గొన్నారు.






## జాతీయ చేనేత ఐక్యవేదిక సంఘం యాదాద్రి జిల్లా

# ఉపాధ్యక్షులుగా దాసి సంతోష్

ఆలేరు, ఆగస్టు 8, (ప్రభాతవార్త):

ఆలేరు మున్సిపల్ 8వ వార్డుకు చెందిన దాసి సంతోష్‌కు జాతీయ చేనేత ఐక్యవేదిక సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షులుగా నియమిస్తూ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మాడ రాజు మంగళవారం రోజున ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా దాసి సంతోష్ మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని జిల్లాలు మండల కమిటీల ద్వారా చేనేత కార్మిక సమస్యలను గుర్తించి జాతీయ రాష్ట్ర అధ్యక్షులు సమక్షంలో సమస్యలు పరిష్కరించి చేనేత సంఘం బలోపేతంకు కృషి చేస్తానని తెలిపారు.



# దాతల సహకారం అభినందనీయం

నూతనకల్ 08 (ప్రభాతవార్త)

దాతల సహకారం అభినందనీ యమని ఎంపిపి భూరెడ్డి కళావతి సంజీవరెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేసిన కీ.శే.యాస రామ్‌రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వారి యొక్క కుమారులు శ్రీనివాస్‌రెడ్డి సత్యనారాయణ కౌసల్యదేవి సుమారు రూ.60 వేల విలువ గల స్టడీ మెటీరియల్‌ను విద్యార్థులకు అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి కందాల దామోదర్‌రెడ్డి, స్థానిక సర్పంచ్ తీగల కరుణశ్రీ గిరిధర్‌రెడ్డి, ఎంపిటిసి పన్నాల రమ మల్లారెడ్డి, పిట్టల కలమ్మ, రాములునాయక్, ఐజేయు నేషనల్ వైస్ ప్రెసిడెంట్ ఇస్మాయిల్, కృష్ణవేణి ఫౌండేషన్ చైర్మెన్ కృష్ణవేణి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# బాసర ట్రిపుల్ ఐటిలో మోడల్ స్కూల్ విద్యార్థినికి సీటు

తిరుమలగిరి 08 (ప్రభాతవార్త)

తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధి లోని అనంతారం మోడల్ స్కూల్లో చదివిన విద్యార్థినీ దొంగరి శృతి బాసర ట్రిపుల్ ఐటిలో సీటు సాధించిందని ప్రిన్సిపాల్ వేముల బాలరాజు తెలిపారు. మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ తమ పాఠశాలలో చదివిన విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి బాసర ట్రిపుల్ ఐటిలో ముగ్గురు విద్యార్థులు నిమ్మనగోటి నందిని, కందిమళ్ల అక్షితతో పాటు ఇప్పుడే దొంగరి శృతి ఈ విద్యా సంవత్సరంలో సీటు సాధించారని తెలిపారు. ఈ విద్యా సంవత్సరంలో తిరుమలగిరి మండలం నుండి ట్రిపుల్ ఐటికి ముగ్గురు ఎంపికైతే ఆ ముగ్గురు కూడా ఒకే మోడల్ స్కూల్ నుండి ఎంపిక కావడం గర్వంగా ఉందన్నారు. ఎంపికైన విద్యార్థులను మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం తల్లిదండ్రులు అభినందించారు.



# గృహలక్ష్మి పథకం అర్హత పత్రాలలో రేషన్‌కార్డు తొలగించాలి

తిరుమలగిరి 08 (ప్రభాతవార్త)

గృహలక్ష్మి కోసం పెట్టిన అర్హత పత్రాలలో రేషన్‌కార్డు తొలగించాలని కాంగ్రెస్ పార్టీ ఒడల అధ్యక్షుడు ఎల్సోజు నరేష్ అన్నారు. మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో నూతన రేషన్‌కార్డులు ఇచ్చిన దాఖలాలు లేవని గృహలక్ష్మి పథకంలో రేషన్‌కార్డు ఖచ్చితంగా కావాలనే నిబంధనను తొలగించాలని అన్నారు. రేషన్ కార్డుతో లేదనే సాకుతో అర్హులను తగ్గించాలని బిఆర్‌ఎస్ ప్రభుత్వం కుట్ర చేస్తుందని ఈ కుట్రలను ప్రజలు తిప్పికొట్టాలని ఆయన పిలుపునిచ్చారు.



# జీపీ కార్మికులకు కనీస వేతనాలను అమలు చేయాలి

భూధాన్‌పోచంపల్లి ప్రభాతవార్త :
తెలంగాణ గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనాలను అమలు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నరసింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె 34వ రోజు సందర్భంగా వారు పోచంపల్లి మండల కేంద్రంలో జరుగుతున్న శిబిరాన్ని సందర్శించి వారికి మద్దతు తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ .. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతన అమలు చేయడంతో పూర్తిగా విఫలమైందని వారు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వకుండా వారికి నెలకు వారితో ప్రభుత్వం వెట్టి చాకిరి చేయిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. బంగారు తెలంగాణ దేశంలో గుర్తింపు తేవడం కోసం కార్మికులు గ్రామాలను అందచిందంగా తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషించారని వారు చేసిన ఫలితంగానే అవార్డులు వచ్చాయని వారు అన్నారు. కరోనాన మయంలో కుటుంబ సభ్యులు కూడా దగ్గరకు వచ్చి సేవ చేయని సందర్భంలో వారు ప్రాణాలు సైతం లెక్కచేకకుండా దగ్గర చేయకుండా అనేక సేవలు అందించారని గ్రామపంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను కనీస వేతనాలు జీవోను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని అదేవిధంగా కార్మికులందరికి ఈఎస్ఐ, పీఎఫ్ కల్పించాలని ఆరోగ్య ప్రమాద భీమా సౌకర్యం కూడా కార్మికులకు వర్తింపచేయాలని వారు డిమాండ్ చేశారు.



గ్రామపంచాయతీ కార్మికులతో మల్టీపర్పస్ పేరుతో ఇప్పటికే తక్కువ వేతనాలు ఇచ్చి వ్యక్తిని చేయిస్తూ ప్రభుత్వం కాలం వెళ్ళదీస్తుందని అన్నారు. కార్మికుల పట్ల గొప్పలు చెబుతూ కార్మికులకు వేతనాలు కూడా సరిగానే అందించని స్థితిలో ప్రభుత్వం ఉందని గొప్పలు చెప్పుకోవడం వదిలేసి కార్మికుల సమస్యలను పరిష్కరించడం వెంటనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్పందించి కార్మికులకు న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. వారి సమస్యలు పరిష్కరించేంత వరకు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం అండగా ఉండి వారి పోరాటాలలో పాల్గొని హక్కులను సాధించేంత వరకు వారికి అండగా ఉంటామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ మంచాల మధు, గ్రామపంచాయతీ కార్మికులు లింగస్వామి, యాదగిరి, శశికళ, రజితబాబు, శైలజ, నవీన్, శంకరయ్య, లక్ష్మమ్మ, శారద రాణి, సరిత, అమృత నరసింహ, బొందయ్య, శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాలను వలిగొండలో సొంత భవనం నిర్మించి కొనసాగించాలి

వలిగొండ ప్రభాతవార్త:
వలిగొండ పేరుతో బీబీనగర్‌లో కొనసాగుతున్న గురుకుల హాస్టల్‌ని వలిగొండలోనే నడిపించి సొంత భవనం నిర్మాణం చేయాలని, విద్యార్థులకు అనుగుణంగా జిల్లా వ్యాప్తంగా బస్సుల సమస్యలు పరిష్కరించాలని, తాళ్ల నాగరాజు ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం కోసం యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా సమరభేరి సైకిల్ యాత్ర నిర్వహిస్తూ నాలుగవ రోజు వలిగొండ పట్టణానికి చేరుకోవడం జరిగింది. ఈ యాత్రలో తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తాళ్ల నాగరాజు పాల్గొని, మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులు ఎదుర్కొంటున్నా సమస్యలు పరిష్కారం కోసం రాష్ట్ర వ్యాప్తంగా అని జిల్లాలో సైకిల్ యాత్ర నిర్వహిస్తూ విద్యార్థుల దగ్గరకి నేరుగా వెళ్తూ వాళ్ళ సమస్యలు అధ్యయనం చేస్తూ సమస్యల పరిష్కారం కోసం జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లేందుకు ఆగస్టు 21వ తేదిన ఛలో కలెక్టరేట్ నిర్వహిస్తామన్నారు. కలెక్టర్ కార్యాలయం వద్ద సమస్యలు పరిష్కారం కాకపోతే హైదరాబాదులో ఉన్న ప్రగతి భవన్ వద్ద సమస్యలు పరిష్కారం



కాకపోతే హైదరాబాదులో ఉన్న ప్రగతి భవన్ ముట్టడించడానికి ఎస్ఎఫ్ఐ సిద్ధంగా ఉందని అన్నారు. ఎస్ఎఫ్ఐ యాత్ర బృందం ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వనం రాజు, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు బుర్రు అనిల్‌కుమార్, స్థానిక ప్రజాసంఘాల నాయకులు సిర్పంగి స్వామి, కల్కురి రామచందర్, గాజుల ఆంజనేయులు, కవిడే సురేష్, దొడ్డి బిక్షపతిలు స్వాగతం పలికి శాలువాతో యాత్ర బృంద సభ్యులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో బృంద సభ్యులు మెడబోయిన మమత, మండల కార్యదర్శి వేముల నాగరాజు, చింతల శివ, లావుడియా రాజు, మండల నాయకులు బత్తిని కాటంరాజు, వీర రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

# యువత చదువుతో పాటు నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలి

భువనగిరి ప్రభాతవార్త:
తెలంగాణ రాష్ట్ర ఉపాధి, శిక్షణ డైరెక్టరేట్, నైపుణ్యాభివృద్ధి మంత్రి శాఖ సంకల్ప్ పథకంపై ఆంధ్రప్రదేశ్ ప్రొడక్టివిటీ కౌన్సిల్ ఏపీపీసీ హైదరాబాద్ వారు జిల్లాలోని నిరుద్యోగ యువత కోసం ఒక రోజు శిక్షణ కార్యక్రమం మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లాలోని వివేర హోటల్‌లో నిర్వహించారు. ప్రోగ్రాంకి ఆర్డినేటర్ ఎర్ర శివరాజ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్యఅతిధిగా హాజరైన జిల్లా ఉపాధి కల్పనాధికారి సాహితీ మాట్లాడుతూ.. యువత చదువుతో పాటు నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని ఆమె సూచించారు. మనదేశ జనాభాలో సగానికిపైగా ఉన్న యువతలో సాంకేతిక నైపుణ్యపరిజ్ఞానం కేవలం 12 శాతం మాత్రమే ఉందని ఆమె అన్నారు. చైనా దేశంలో యువత 21 శాతం సాంకేతిక పరిజ్ఞానం కలి ఉన్నారని ఆమె తెలిపారు. మరో అతిధిగా హాజరైన జిల్లా పరిశ్రమల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ భారతి మాట్లాడుతూ.. పీఎంఈజీపీ, టీఈడీపీ తదితర ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన పెంపొంది యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ శిక్షణ శిబిరంలో రిసోర్స్ పర్సన్ జేఎస్ఎస్



డైరెక్టర్ ఖాజా మసీయుద్దీన్ మాట్లాడుతూ.. లైఫ్ స్కిల్స్, సాఫ్ట్ స్కిల్స్, కమ్యూనికేషన్ స్కిల్స్‌లపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మహాత్మా గాంధీ నేషనల్ ఫెలోషిప్ కమల్ దీప్, ఆంధ్రప్రదేశ్ ప్రొడక్టివిటీ కౌన్సిల్ సీనియర్ కన్సల్టెంట్ నాసిర్ సిద్దిఖీ, సిఎం ఖాదర్, కోఆర్డినేటర్ కోటేష్, బాలల పరిరక్షణ కమిటీ చైర్మన్ బండారు జయశ్రీ, సామాజిక కార్యకర్త కొడారి వెంకటేష్, హరికృష్ణ, క్రిస్టోఫర్, లింగయ్య, పురుషోత్తం, సంధ్య, లక్ష్మి, టెక్నికల్, నాన్ టెక్నికల్ విద్యార్థులు, డిప్లొమా, బీటెక్, మహిళలు, గృహిణులు, యువకులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో టెలికాన్ ఫ్రెన్స్ ద్వారా హెల్త్ మినిస్టర్ రివ్యూ

మోటకొండూరు ప్రభాతవార్త:
మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హెల్త్ మినిస్టర్ రివ్యూ టెలికాన్ఫరెన్స్ ద్వారా ప్రిన్సిపాల్ సెక్రెటరీ రిజ్వి గర్భిణీ స్త్రీ, మాతృత్వ, డెలివరీలు, టీకాలు, టిబి కేసులు, అన్ని ఆరోగ్య కార్యక్రమాలపై మంగళవారం రివ్యూ నిర్వహించారు. వైద్యాధికారులు, సూపర్వైజర్లు, ఏఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు. మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబాపూలే బీసీ మహిళల గురుకుల రెసిడెన్షియల్ స్కూల్‌ను వైద్యాధికారి డాక్టర్ విజయ్, సిబ్బంది సందర్శించి కండ్ల కలకతో బాధ పడుతున్న విద్యార్థినులకు అవగాహన కల్పించి చికిత్స నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన తహసిల్దార్‌ను సన్మానించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

మోత్కూరు ప్రభాతవార్త:
మోత్కూరు మండల నూతన తహసిల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన డి.రాంప్రసాద్‌ని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఏపీఐడీసీ మాజీ డైరెక్టర్ కంచర్ల యాదగిరిరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. వారి వెంట మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మలిపెద్ది మల్లారెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు మందుల సురేష్, గుండు శ్రీను, తొంట నరేందర్, లోటుకుంట శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.





# కొనసాగుతున్న గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె

తుర్కపల్లి ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ముందు గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మె మంగళవారం నాటికి 34 రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా తుర్కపల్లి మండలంలోని వెంకటాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ జిల్లా నాయకుడు కల్లూరి రామచంద్రరెడ్డి జన్మదిన సందర్భంగా కార్మికులకు టార్పాలిన్‌ను అందజేశారు. కార్మికుల సమ్మెకు గతంలో రూ.10వేల సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎరుకల వెంకటేష్ గౌడ్, ములకలపల్లి ఎంపీటీసీ ప్రతిభ రాజేష్, మడిగే వెంకటస్వామి, కాంగ్రెస్ నాయకులు సేవాదళ్ అధ్యక్షులు అశోక్, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత గాలికుంటు వ్యాధి టీకాల కార్యక్రమం

తుర్కపల్లి ప్రభాతవార్త:



ఉచిత గాలికుంటు వ్యాధి టీకాలు, నట్టల నివారణ మందుల కార్యక్రమాన్ని మంగళవారం తుర్కపల్లి మండలం వేల్పుపల్లి గ్రామంలో పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుడిపాటి వాణిశ్రీ అమరసింహారెడ్డి, మదర్ డైరీ చైర్మన్ గుడిపాటి మధుసూదన్‌రెడ్డి, పశువైద్యాధికారులు డాక్టర్ జనార్దన్, డాక్టర్ శ్రీనివాసరావు, పశు వైద్య సిబ్బంది ఎన్.శేఖర్, వి.శేఖర్, ఎన్.రాఘవేందర్, ఎండి.శంషుద్దీన్, పెండెం ప్రవీణ్, గోపాలమిత్రులు హర్ష, మహేష్, కర్ణాకర్, పశుమిత్రలు కావ్య, శ్రీలత, లలిత, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# విదేశీ చదువుకై జ్యోతిరావు పూలే ఓవర్సీస్ స్కీం చెక్ అందజేత

వలిగొండ ప్రభాతవార్త:



పేద విద్యార్థుల విదేశీ చదువుల నిమిత్తం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశ పెట్టిన జ్యోతిరావు పూలే ఓవర్సీస్ స్కీం ద్వారా భువనగిరి శాసనసభ్యులు పైళ్ల శేఖర్‌రెడ్డి చొరవతో మండలంలోని వర్కట్‌పల్లి గ్రామానికి చెందిన జి.వినోద్‌కుమార్ విదేశీ చదువుల కొరకు మంజూరి అయిన రూ.10,10,000 చెక్‌ను మంగళవారం హైదరాబాద్ క్యాంపు కార్యాలయంలో విద్యార్థి తండ్రి గంధమల్లబాలయ్యకు అందించారు. ఈ కార్యక్రమంలో మండల, పట్టణ పార్టీ అధ్యక్షుడు తుమ్మల వెంకటరెడ్డి, ఎమ్మె లింగస్వామి, మార్కెట్ కమిటీ చైర్మన్ పైళ్ల రాజవర్ధన్‌రెడ్డి, మహిళా విభాగం మండల అధ్యక్షురాలు మద్దెల మంజుల, పాలెపాక బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగుడి ఇంటికి టార్పాలిన్ పంపిణీ

తుర్కపల్లి ప్రభాతవార్త:



తుర్కపల్లి మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ జిల్లా నాయకుడు కల్లూరి రామచంద్రారెడ్డి జన్మదినం సందర్భంగా మంగళవారం ఇబ్రహీంపురం గ్రామానికి చెందిన దివ్యాంగుడి ఇంటికి టార్పాలిన్‌ను గద్దమీద యాదగిరి, మడిగే వెంకటస్వామిలు అందజేశారు.

# అధిక దిగుబడులు తడి,పొడి సాగు విధానంతోనే సాధ్యం

**జాజిరెడ్డిగూడెం 08 (ప్రభాతవార్త)**

వరిలో అధిక దిగుబడులు తడి పొడి సాగు విధానంతోనే సాధ్యమని కెనడా దేశానికి చెందిన జాన్ అంబ్లర్, డైరెక్టర్ ఫోల్ నేషన్ జమ్మికిచ్ వికెన్ మ్యాక్స్ ప్రాలన్‌లు, ఎంపిపి మన్నె రేణుక లక్ష్మీనర్సయ్య యాదవ్‌లు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని అడివెంల గ్రామంలో స్వామి వివేకానంద గ్రామీణ అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ఎం.డి గౌస్మియా అధ్యక్షతన జరిగిన రైతులకు తడి, పొడి సాగు విధానంపై నిర్వహించిన అవగాహన సదస్సులో పాల్గొని మాట్లాడారు. మారుతున్న వాతావరణ పరిస్థితుల వలన భూగర్భ జలాలపై ఒత్తిడి పెరగడం వల్ల వ్యవసాయంలో నీటి సమర్ధ యజమాన్య పరిస్థితులను పాటించడం ఎంతో అవసరమన్నారు. వరి పొలంలో అని ప్రమాదకర వాతావరణ కాలుష్యానికి కారణమైన మిథేన్ విష వాయువును విడుదల కాకుండా నివారించవచ్చని సూచించారు. తడి, పొడి పద్దతిలో వరి సాగు చేయడం వలన వరి పంట వేరు వ్యవస్థ బలంగా అభివృద్ధి చెంది బలమైన గాలులకు కింద పడిపోకుండా ఉంటుందని దిగుబడి కూడా అధికంగా వస్తుందని అన్నారు. నీటి వినియోగ శాతం 17 నుండి 3



వరకు తగ్గుతుందని అన్నారు. రైతులు కో ఆర్డినేటర్లకు సహకరించి సాగు విధానాన్ని పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేనేజింగ్ డైరెక్టర్ సిసి ఎక్స్ నిరోజు మహంతి, మండల వ్యవసాయ అధికారి శ్రీధర్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ పద్మా వెంకటయ్య, స్వామి వివేకానంద గ్రామీణాభివృద్ధి సంస్థ జిల్లా మేనేజర్ జీషాన్ అలీ, సిసిఎక్స్ వైస్ ప్రెసిడెంట్ నర్సింహారెడ్డి, కన్సల్టెన్సీ అశోక్ రాజేష్, వివేకానంద గ్రామీణాభివృద్ధి సంస్థ సూపర్‌వైజర్ బానోత్ యాకుబ్ నాయక్, మత్స్యశాఖ చైర్మెన్ పిట్టల జానయ్య, వివిధ మండలాల కో ఆర్డినేటర్స్ బంటు యాదగిరి, పొడిశెట్టి సైదులు, తొట్ల ఉపేందర్, సూర్యప్రకాష్‌రైతులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు కలెక్టరేట్ ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయాలి

**తుంగతుర్తి 08 (ప్రభాతవార్త)**

ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ నేడే కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ఈ మహా ధర్నాలో కార్మికులు అత్యధిక సంఖ్యలో పాల్గొనే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఏఐటియుసి జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ రాజారాం అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో గోడ పత్రిక ఆవిష్కరించి మాట్లాడారు. కేంద్రంలో ఉన్న ప్రభుత్వం కార్మిక చట్టాలను నిర్వీర్యం చేస్తున్నాయని ఆరోపించారు. ప్రభుత్వ రంగాన్ని కేంద్ర ప్రభుత్వం విస్మరిస్తూ ప్రైవేట్ కార్పోరేట్ రంగాలకు పెద్ద పీట వేస్తున్నాయని అన్నారు. ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అనుసరిస్తూ ఉండడం వల్ల దేశంలో కార్మికుల పరిస్థితి ఘోరంగా తయారైందన్నారు. నేడు జరిగే ధర్నాలో కార్మికులు అత్యధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ



కార్యక్రమంలో ఏఐటియుసి తుంగతుర్తి నియోజకవర్గ గౌరవ అధ్యక్షులు కోట రామస్వామి, ఏఐటియుసి నాయకులు వెంకన్న, ఇరుగు వెంకన్న, ఎర్ర రమేష్, లక్ష్మయ్య, బాలకృష్ణ, హరికృష్ణ, కె.వెంకన్న, ముత్తయ్య, పున్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ ఉపాధ్యాయులను కూడా ఉత్తమ ఉపాధ్యాయులుగా గుర్తించాలి

**తుంగతుర్తి 08 (ప్రభాతవార్త)**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సెప్టెంబర్ 5న ప్రైవేట్ పాఠశాలల్లో విద్యాబోధన చేస్తున్న ఉపాధ్యాయులను కూడా రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ ఉపాధ్యాయులుగా గుర్తించి సత్కరించాలని తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ ఫోరం తుంగతుర్తి నియోజకవర్గ అధ్యక్షులు గోపగాని లింగమూర్తి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే విద్యకు ఉన్నతమైన ప్రాధాన్యం ఇవ్వాలని నాణ్యమైన విద్యను అందించేలా విద్యా వ్యవస్థను ఏర్పాటు చేయాలని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 12 వేల ప్రైవేట్ పాఠశాలల్లో 4 లక్షల మంది ఉపాధ్యాయులు. 30 లక్షలకు పైగా విద్యార్థులకు విద్యాబోధన చేస్తున్నారని అన్నారు. తక్కువ జీతాలతో రోజుకు 8 గంటల నుండి 12 గంటలకు పైగా పనిచేస్తూ రాష్ట్రంలో విద్యాభివృద్ధి కోసం శ్రమిస్తున్నారని అన్నారు. కరోనా, లాక్‌డౌన్ సమయంలో కూడా వేలాది మంది ఉపాధ్యాయులు సగం జీతాలకే ఆన్‌లైన్‌లో గంటల తరబడి తరగతులు నిర్వహించి విద్యార్థుల భవిష్యత్తు కోసం పాటుపడ్డారు. అలాంటి ప్రైవేట్ ఉపాధ్యాయుల సేవలను ప్రభుత్వాలు ఎందుకు గుర్తించడం లేదు. ప్రభుత్వాలు సెప్టెంబర్ 5న దేశవ్యాప్తంగా ఉపాధ్యా దినోత్సవాన్ని అంగరంగ వైభవంగా జరుపుతున్నాయి. ఆ రోజున ప్రభుత్వాలు కేవలం ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులను మాత్రమే ఉత్తమ ఉపాధ్యాయులుగా గుర్తించి సత్కరిస్తుంది. ప్రైవేట్ ఉపాధ్యాయులను ఎందుకు గుర్తించవు, సత్కరించవు అని ప్రశ్నించారు. ప్రభుత్వాలు సెప్టెంబర్ 5న నిర్వహించు గురు పూజోత్సవం సందర్భంగా ప్రైవేట్ ఉపాధ్యాయులను కూడా ఉత్తమ ఉపాధ్యాయులుగా గుర్తించి సత్కరించాలని తెలంగాణ రాష్ట్రంలో ఉన్న 4 లక్షల మంది ప్రైవేట్ ఉపాధ్యాయుల పక్షాన తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ ఫోరం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



# కనీస అభ్యసన సామర్థ్యాలు సాధించాలి

**శాలిగౌరారం 08 (ప్రభాతవార్త)**

విద్యార్థులు ఆయా తరగతుల్లో నిర్ధేశించిన కనీస అభ్యాసన సామర్థ్యాలు సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని ఎమ్మెల్సీ నర్సిరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని వల్లాల మోడల్ స్కూల్లో నిర్వహిస్తున్న మండలస్థాయి ఎఫ్ఎల్ఎన్ శిక్షణ కార్యక్రమాన్ని సందర్శించి మాట్లాడారు. తెలుగు మరియు గణితంలో మౌలిక



సామర్థ్యాలు సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు. టీచర్లు అందరు ఇంగ్లీషులో మాట్లాడుతూ బోధన చేయాల్సిన అవసరముందని గుర్తు చేశారు. అదేవిధంగా విద్యార్థులు కూడా ఇంగ్లీషులో మాట్లాడేలా ప్రోత్సహించాలని తెలిపారు. అన్ని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదును పెంచేలా ప్రజాప్రతినిధులు తల్లిదండ్రుల సహకారాన్ని తీసుకొని ముందుకెళ్లాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి నాగయ్య, మండల నోడల్ ఆఫీసర్ సైదులు, రిసోర్స్ పర్సన్స్ రాములు, శ్రీహరి, విజయకుమార్‌రెడ్డి, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కార్యకర్తకు అండగా నిలిచిన ఎమ్మెల్యే

**అడ్డగూడూరు 08 (ప్రభాతవార్త)**



మండలంలోని కోటమర్తి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ అడ్డగూడూరు మండల యూత్ ఉపాధ్యక్షులు మండలి లతీఫ్ తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లోని ప్రైవేట్ హాస్పటల్‌లో చికిత్స పొందుతున్నారు. స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ వైద్య ఖర్చుల నిమిత్తం లతీఫ్‌కు రూ.50 వేలు పంపించి అండగా నిలిచారు. ఈ మేరకు మంగళవారం బిఆర్ఎస్ నాయకులు ఆసుపత్రిలో ఆయనను పరామర్శించి ఎమ్మెల్యే పంపించిన నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీరాముల అయోధ్య, పాశం విష్ణువర్ధన్‌రావు, నరేష్, బయన్న, యాదగిరి, నగేష్ తదితరులు పాల్గొన్నారు.




# అభ్యాస పుస్తకాల పంపిణీ

**మోతె, ఆగస్టు 8, (ప్రభాతవార్త):**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ప్రాథమిక పాఠశాలలో ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నటువంటి మౌలిక భాషా గణిత సామర్థ్యాల సాధన కార్యక్రమం కొనసాగింపులో భాగంగా ప్రాథమిక స్థాయిలోని ఒకటి నుండి ఐదు తరగతుల విద్యార్థులందరికీ అభ్యాస పుస్తకాలు పంపిణీ చేయడం జరిగింది. దీనిలో భాగంగా మండల పరిధిలోని కూడలి గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో ఒకటి నుండి 5వ తరగతి వరకు చదువుతున్న 50 మంది విద్యార్థులకు సర్పంచ్ పొనుగోటి నరసింహారావు చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఈ పుస్తకాల వలన ప్రతి విద్యార్థిలో అభ్యసనా సామర్థ్యాలు మెరుగుపడుతాయని, అభ్యసన ప్రక్రియ కృత్యాధారంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సంగెం లింగయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ, ఉపాధ్యాయులు నాగమణి, రమేష్, నాగరాజు, అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

# కళాశాల అభివృద్ధికి కృషి చేయాలి

**ఆత్మకూర్ఎస్, ఆగస్టు 8, (ప్రభాతవార్త):**



ప్రభుత్వ జూనియర్ కళాశాల అభివృద్ధికి అధ్యాపకులు కృషి చేయాలని డీఐఈఓ జానపాటి కృష్ణయ్య అన్నారు. మంగళవారం మండల పరిధిలోని నెమ్మికల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించి ఆయన మాట్లాడారు. కళాశాలలో సౌకర్యాలు పరిశీలించారు. విద్యార్థుల సంఖ్య పెంచాలని మెరుగైన విద్యా బోధన విద్యార్థులకందించాలన్నారు. కాళీగా ఉన్న కెమిస్ట్రీ లెక్చరర్ పోస్ట్ మంజూరు చేయాలని అధ్యాపకులు డీఐఈఓకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ రాకెంద్‌కుమార్ అధ్యాపకులు పాల్గొన్నారు.

# ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరూ శ్రద్ధ చూపాలి: చైర్మన్

**ఆలేరు, ఆగస్టు 8, (ప్రభాతవార్త):**



ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరు శ్రద్ధ చూపాలి అని ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య అన్నారు. మంగళవారం స్థానిక పట్టణ కేంద్రంలో అర్పిత నర్సింగ్ హోమ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కుండే వైద్య శిబిరమును ప్రారంభోత్సవం చేసి ఈ సందర్భంగా మాట్లాడారు. ఈ శిబిరంలో హైదరాబాద్‌లోని కిమ్స్, సన్ షైన్ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ లింగస్వామి, డాక్టర్ ఆకాష్ శాస్త్రి, డాక్టర్ శ్రీధర్ ఆర్గనైజర్ చందర్‌లు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఉచితంగా ఈసీజీ, 2డీ ఇకో పరీక్షలు నిర్వహించారు. సుమారు 300 పైగా రోగులను పరీక్షించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కే. ప్రభాకర్, ఆకవరం మోహనరావు, అయిలీ సత్తయ్య, చెక్క వెంకటేష్, బాలరాజు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక కుటుంబాలకు న్యాయం చేయాలి

<u>మేళ్ళచెరువు ఆగస్ట్ 8 ప్రభాతవార్త</u>

మండలకేం ద్రమైన మేళ్ళచెరువులో మంగళవారం జరిగిన మండలస్థాయి కార్మికసభలో సిఐటియు జిల్లా బాధ్యులువట్టెపు సైదులు మాట్లాడుతూ కార్మిక కుటుంబాలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు న్యాయం చేయాలని, కనీస వేతనచట్టం ప్రకారం ప్రతి కార్మికునికి నెలకు రూ.26వేతనం ఇవ్వాలని, ఇఎస్ఐ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈనెల 9వ తేదిన జిల్లాస్థాయిలో జరుగు సూర ్యపేట జిల్లా ఛలో కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమంలో కార్మికులంతా తప ్పనిసరిగా పాల్గొనాలని పిలుపునిచ్చారు.



ఈ సభలో వెంకట్, భగవాన్, శ్రీను, సైదులు, నర్సి ంహారావు, వెంకటేశ్వర్లుతోపాటు అన్ని కార్మిక సంఘాల బాధ్యులు, పెద్ద సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

# ఈనెల 9, 10 తేదీలలో జరిగే మహాధర్నాలు జయప్రదం చేయండి

## -వ్యవసాయ కార్మిక సంఘం నేత ధనుంజయనాయుడు

<u>నేరేడుచర్లటౌన్ ఆగస్ట్ 8 ప్రభాతవార్త</u>

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున ్న కార్మిక విధానాలకు వ్యతిరేకంగా ఈనెల 9, 10వ తేదీలలో జరిగే మహాధర్నాలుజయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయనాయుడు కోరారు. మంగళవారం ఆయన నేరేడుచర్లలో ప్రజాసంఘాల బాధ్యుల సమావేశంలో మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది మొదలుకొని ప్రభుత్వరంగ మౌలిక వసతులు, సహజ వనరులను కార్పోరేట్లు లూటీ చేసే విధాన నిర్ణయాలు అమలు చేస్తుందని, వ్యూహాత్మక అమ్మకాల పేరుతో ప్రభుత్వ రంగ సంస్థల్లో 100శాతం వాటాలు తెగనమ్ముతున ్నదని, నేషనల్ మానిటైజేషన్ పైప్‌లైన్ పాలసీ ద్వారా మౌలిక వసతులను 33 సంవత్స రాల నుంచి 99 సంవత్స రాలకు పెట్టుబడి కార్పొరేట్‌దారులకు చేసిందనిఆయన విమర్శించారు. గ్రామీణ ఉపాధి పథకాన్ని పట్టణ ప్రాంతాలకు విస్తరింపజేయాలన్న డిమాండ్‌ను కేంద్ర ప్రభుత్వం అంగీకరించడం లేదని, కార్మిక చట్టాలను కుదించి తయారు చేసిన నాలుగు లేబర్‌కోడ్‌లను వెంటనే



రద్దు చేయాలని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత ్వం విడుదల చేసిన ఐదు కనీస వేతనాల జివోలను గెజిట్‌లో ప్రింట్ చేసి అమలు చేయాలని, మిగిలిన షెడ్యూల్డ్ ఎంప్లాయిమెంట్స్‌లో కనీస వేతన జివోలను వెంటనే ప్రకటించి అమలు చేయాలని, రైతాంగానికి కనీస మద్దతు ధర ప్రకటించాలని, ఎంవి.యాక్ట్ 2019ని, ఎలక్ట్రిసిటి బిల్లు 2022 వాపస్‌తీసుకోవాలని, అంగన్వాడి, ఆశ, మధ్యాహ్న భోజనంలాంటి స్కీం వర్కర్లకు చట్టపరమైన కనీస వేతనాలు చెల్లించాలని, వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా నియమించాలని ఈ ధర్నా నిర్వహిస్తున్నట్లు ధనుంజయనాయుడు తెలియజేశారు. ఆయన వెంట వ్యవసాయ కార్మిక సంఘం సూర్యపేట జిల్లా ఉపాధ్యక్షుడు రావుల సత్యం, రైతు సంఘంనేరేడుచర్ల మండల అధ్యక్షుడు కత్తి శ్రీనివాసరెడ్డి, మండల సిపిఐ కార్యదర్శి యల్లబోయిన సింహాద్రి ఉన్నారు.

# నూతన పంచాయితీ ఏర్పాటు పట్ల హర్షం

## కెసిఆర్, కెటిఆర్, జగదీష్‌రెడ్డి, శానంపూడి చిత్రపటాలకు పాలాభిషేకం

<u>నేరేడుచర్లటౌన్ ఆగస్ట్ 8 ప్రభాతవార్త</u>

నేరేడుచర్ల మండలం కల్లూరు గ్రామ పంచాయితీపరిధిలోని ఆవాస గ్రామమైన లాల్‌లక్ష్మిపురంను ప్రత్యేక గ్రామ పంచాయితీగా ఏర్పాటు చేయడంపట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంగళవారం ముఖ్యమంత్రి కెసిఆర్, మ ం త్రులు కెటిఆర్, జగదీష్‌రెడ్డి, ఎమ్మెలే ్య శానంపూడి సైదిరెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా గ్రామ బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ గతంలో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి ఎన్నికల ముందు ఇచ్చ్చిన వాగ్దానం నెరవేరుస్తూ ప్రత్యేక



గ్రామ పంచాయితీగా ఏరా ్పటు చేసినందుకు గ్రామస్థుల తరపున ఎమ్మెల్యేకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పర్వతం పరమేష్, గంజాయి సైదులు, పర్వతం లక్ష్మయ్య, అనంత రాంబాబు, కటికోల నాగయ్య, అనంతు రాజు, ఎడవెల్లి నరేష్, బాణాల రాంబాబు, రత్నం, శ్రీరామ్, ఎస్‌కె.గౌస్, రామస్వామి, రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య మహిళకు విశేష స్పందన

## - వైద్యాధికారి పున్న నాగిని

<u>నేరేడుచర్లటౌన్ ఆగస్ట్ 8 ప్రభాతవార్త</u>

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన ఆరోగ్య మహిళ కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తుందని నేరేడుచ ర్ల ప్రాథమిక కేం ద్రం వైద్యాధికారి పున్న నాగిని అన్నారు. ప్రతి మంగళవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో కొనసాగుతున్న ఆరోగ్య మహిళ కార్యక్రమానికి విచ్చేసిన మహిళలకు వైద్యసేవలు అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి మంగళవారం నేరేడుచర్ల ప్రాథమిక ఆరోగ్యకేం ద్రంలో నిర్వహించే మహిళ ఆరోగ్యకేంద్రం పథకానికి నియోజకవర్గంలోని పలు మండలాల నుంచి మహిళలు అత్యధిక సంఖ ్యలో తరలివచ్చి పరీక్షలు



చేయించుకుంటున్నారని అన్నారు. మహిళలు సభ ్యలను చేసుకోవాలని కోరారు. నేడు 50మంది మహిళలకు పరీక్షలు చేయగా అవసరమైన 22 మందికి చెందిన మహిళల రక్త నమూనాలను జిల్లాకేంద్రంలోని ఆస్పత్రిలో ఏర్పాటు చేసినటీ హబ్‌కు పంపించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి శృతి, వైద్యసిబ ్బంది జయమ ్మ, యశోద, సునీత, సీత, రజిత తదితరులు ఉన్నారు.

# పులిచింతల జెన్‌కోలో 50 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి

<u>చింతలపాలెం ఆగస్ట్ 8 ప్రభాతవార్త</u>

మండలపరిధిలోని వజినేపల్లి గ్రామం వద్ద గల ఏర్పాటు చేసిన టిఎస్ జెన్‌కోలో 7800ల కూ ్యసెక్కుల నీటితో 2యూనిట్ల ద్వారా 50 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి జరుగుతున్నట్లు మంగళవారం ఎస్ఈ దేశ్యానాయక్ తెలిపారు.పులిచింతల సమాచారం..ప్రాజెక్ట్ సామర్థ్యం 45.77 టిఎంసిలు కాగా, 33.40 టిఎంసీల నీరు ప్రాజెక్ట్‌లో నిల్వ ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఎగువ ప్రాంతాల నుండి 480 కూ ్యసెక్కుల నీరు ప్రాజెక్ట్‌కు



చేరుతున్నాయని, అన్ని రేడియల్ గేట్ల ద్వారా200 క్యూసెక్కుల నీరు, పవర్ హౌజ్ ద్వారా 7800 క్యూసెక్కుల నీరు మొత్తం 8వేల క్యూసెక్కుల నీరు అవుట్‌ఫ్లో ప్రాజెక్ట్ దిగువకు వెళుతున్నాయన్నారు.




# అన్ని సబ్జక్ట్‌ల్లో విద్యార్థులు అభ్యసన సామర్థ్యాలు పెంచుకోవాలి

<u>హుజూర్‌నగర్‌టౌన్ ఆగస్ట్ 8 ప్రభాతవార్త</u>



స్థానిక ప్రభుత్వ పాఠశాల హుజూర్‌నగర్ నందు గత ఆరురోజుల నుండి నిర్వహిస్తున్న ఎఫ్ఎల్ఎన్ శిక్షణ సమావేశం నిర్వహిస్తున్నారు. చివరిరోజు మంగళవారం సమావేశానికి ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి భూక్య సైదా నాయక్ హాజరై మాట్లాడుతూ ప్రతి తరగతిలో, ప్రతి విద్యార్థి ప్రతి విషయానికి సంబంధించిన అభ ్యసన సామరా ్థ్యలను సాధించేటట్లు ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ఎఫ్ఎల్ఎన్ నోడల్ అధికారి బీరెల్లి శ్రీనివాసరెడ్డి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు నలబోలు శ్రీనివాసరెడ్డి, కోటిరెడ్డి, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లెల ఉదయశ్రీ, డీఆర్‌పి శ్రీనివాస్, ఆర్పీలు చేపూరి నరి ్సంహారావు, జక్కుల జయరాం, సురేష్, దేవుడు, సీఆర్‌పిలు సైదులు, రమేష్, బ్రహ్మం, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులపై అవగాహన కలిగి ఉండాలి

<u>హుజూర్‌నగర్ ఆగస్ట్ 8 ప్రభాతవార్త</u>



సీజనల్ వ్యాధులపట్ల మండల వ్యాప్తంగా ఆరోగ ్య అవగాహన కార్యక్రమాలను నిర్వహించ నున్నట్లు మండల వైద్యాధికారి డాక్టర్ సన తెలియజేశారు. మంగళవారం లింగగిరి ప్రాథమిక ఆరోగ ్యకేం ద్రంలో నిర్వ హించిన సమావేశంలో మా ట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, కండ్లకలక వ్యాప్తి చెందుతున ్నందున ప్రజలు తమ చేతులను తరుచు శానిటైజర్ లేదా సబ్బుతో శుభ్రం చేసుకోవడంతోపాటు చేతులను కంటికి తాకకుండా జాగ్రత్త వహించాలన్నారు. నీరు నిల ్వ ఉన్న ప్రాంతాలలోోమలు ఆవాసాన్ని ఏర్పరుచుకొని ఒక్కొక్క దోమ 3వేలగుడ్లను పెడుతుందని తద్వారా డెంగ్యు, చికెన్‌గునా ్య, మలేరియా వంటి వ్యాధులు సంభవిస్తాయని, కావున ప్రజలు ఇంటి పరిసర ప్రాంతాల్లో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని తెలిపారు. ప్రజలకు అవగాహన కల్పించేందుకు గ్రామ గ్రామాన అంగన్వాడి, మెప్మా సిబ్బందితో కలిసి అవగాహన కార్య క్రమాలు నిర్వహించినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు పద్మ, నూర్జహాన్, ప్రభాకర్, రామకృష్ణ, శ్రీనివాస్, సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆలయ పరిరక్షణ జ్యోతి అవార్డు గ్రహీత

<u>హుజూర్‌నగర్‌రూరల్ ఆగస్ట్ 8 ప్రభాతవార్త</u>



మండలంలోని బూరుగడ్డ ఆదివరాహ లక్ష్మినరసింహ వేణుగోపాలస్వామి దేవస్థానంలో క్లరికల్ విధులు నిర్వహిస్తున్న ఆలయ పరిరక్షణ జ్యోతి అవార్డు గ్రహీత యరగాని కిరణ్‌గౌడ్‌ను అభినందించిన దేవాదాయ ధర్మాదాయశాఖ కమీషనర్ వి.అనిల్‌కుమార్, దేవాదాయ ధర్మాదాయశాఖ డిప్యూటి కమీషనర్, సికింద్రాబాద్ శ్రీగణేష్ టెంపుల్ కార్య నిర్వహణ అధికారి కె.వినోద్‌రెడ్డి, సర్ సివి.రామన్ అకాడమీ సేవా సాంస్కృతిక సంస్థ రుద్రాక్ష వైభవం ఆధ్యాతి ్మక పీఠం ఆధ్వర్యంలో స్వతంత్ర దినోత్స వం సందర్భంగా సువర ్ణ కంకణ అవార్డ్‌ను హరహర కళాభవన్ సికింద్రాబాద్ లో ఆలయ పరిరక్షణ జ్యోతి అవార్డును ప్రముఖుల చేతుల మీదుగా యరగాని కిరణ్‌గౌడ్‌కి అవార్డ్‌ను ప్రదానం చేశారు.

# సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

**- ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో అవగాహన సదస్సు ఏర్పాటు**

**- చుట్టుఉన్న పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు ఎంపిపి సూచన**

*మునుగోడు ఆగస్ట్ 8 ప్రభాతవార్త*

సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎంపిపి కరా న్నటి స్వామియాదవ్ అన్నారు. మంగళవారం మండలకేం ద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో ఏర్పాటు చేసిన సీజనల్ వ్యాధులపై అవగాహన సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇటీవల కురిసిన వర్షాల వలన బురద గుంటలు, మురికి కాలువల్లోనీరు నిల్వ ఉండటం వలన దోమ లు, ఈగలు విపరీతంగా పుట్టుకొచా ్చయని అన్నారు. రాత్రి అయితే చాలు దోమల తో ప్రజలు ఉక్కిరి బిక్కిరవుతున్నారని అన్నారు. దోమకాటుతో డెంగ్యు, మలేరియా జ్వరాలు వచ్చే అవకాశం ఉందని అన్నారు. మన చుట్టుపక్కల పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి భాస్కర్ మాట్లాడుతూ త్రాగునీరు



వేడి చేసి చలా ్లర్చి తాగితే ఎలాంటి వ్యాధుల బారినపడకుండా ఉండవచ్చునని అన్నారు. గ్రామాలలో ఏఎన్ఎం, ఆశ వర ్కర్లతో ప్రజలకు అవగాహన కల్పిం చి వైద్యులు చూడాలన్నారు. మండల వైదు ్యలు సయ్యద్ అజహర్ అహ్మద్ మాట్లాడుతూ దగ్గు, జ్వరం, జలుబు, అలసత్వం తదితర సమస్యలు తల ెత్తితే వెంటనే ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలోని వైద్యులను సం ప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నర్మద, ఆరోగ్యశాఖ సిబ ్బంది, ఐసిడిఎస్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయితీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

*కనగల్, ఆగస్టు 8 ప్రభాతవార్త*

గ్రామపంచాయితీ కార్మికుల న్యాయమైన సమస్యలను తక్షణమే పరిష్కరించాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని గ్రామ పంచాయితీ కార్మికుల సమ్మె శిబిరాన్ని ఆయన సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయితీ కార్మికులకు జీవో నెంబర్ 60 ప్రకారం కనీస వేతనం రూ. 19500 ఇవ్వాలని, అర్హులైన జిపి కార్మికులను పంచాయితీయ కార్యదర్శులుగా గుర్తించాలని, మల్టీపర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేయాలని, కార్మికులకు పీఎఫ్. ఈఎస్ఐ. ప్రమాద భీమా సౌకర్యం కల్పించాలని, హెల్త్ కార్డులు మంజూరు చేసి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు మంజూరు చేయాలని కోరారు. ప్రభుత్వం



తక్షణమే జెఎసి నాయకులతో చర్చించి సమ్మె విరమణకు చొరవ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో దండంపల్లి సరోజ, కానుగు లింగస్వామి, కొప్పోలు శంకర్, కొంగరి నరసింహ, దాసరి కిరణ్, మంజుల, తులసి, మల్లేపల్లి యాదయ్య, శంకరమ్మ, వీణ, రాణి తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 12న మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

*మర్రిగూడ, ఆగస్టు 8 ప్రభాతవార్త*

ఈ నెల 12న స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎ ంపిపి మెండు మోహన్‌రెడ్డి అధ్యక్షతన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపిడివో వెంకటేశ్వరరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశంలో గత మూడు నెలల కాలంలో చేపట్టిన అభివృద్ధి పనుల గురించి చర్చించి భవిష్యత్‌లో చేపట్టబోయే కార్యక్రమాలను గురించి తీర్మానాలు చేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి మండలంలోని ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు సకాలంలో నివేదికలతో హాజరు కావాలని ఆయన సూచించారు.

## యుఎస్‌పిసి మహాధర్నా పోస్టర్ ఆవిష్కరణ

*మర్రిగూడ, ఆగస్టు 8 ప్రభాతవార్త*



సిపిఎస్ రద్దుతో పాటు ఇతర ఉపాధ్యాయ, విద్యా రంగ సమస్యల పరిష్కారం కోరుతూ ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ(యుఎస్‌పిసి) ఆధ్వర్యంలో ఆగస్టు 12న జిల్లా కేంద్రంలో నిర్వహించతలపెట్టిన ర్యాలీలు, ధర్నాలు, సెప్టెంబర్ 1న హైద్రాబాద్‌లో మహధర్నా నిర్వహించతలపెట్టిన పోస్టర్లను మంగళవారం మండల కేంద్రంలో ఆవిష్కరించారు. మండల కేంద్రంలో నిర్వహించిన తొలిమెట్టు శిక్షణ కేంద్రం వద్ద భోజన విరామ సమయంలో పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు భిక్షమయ్య, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి కృష్ణారెడ్డి, పరమేశ్వరి, వెంకటేశ్వరు ్లు, స ్వప్న, నారాయణరెడ్డి, శ్రవణ్‌కుమార్, వెంటరమణ, వెంకటేష్, యాదయ్య, మంజు, శ్రీసుధారాణి, కె. కవిత, మృణాళిని, హేమలత, శ్రీలత, మీనాకుమారి, శశికళ, వనజ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయితీ కార్మికుల రాస్తారోకో

*మర్రిగూడ, ఆగస్టు 8 ప్రభాతవార్త*

తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం గత 34 రోజులుగా సమ్మె చేస్తున్న కార్మికులు మండల కేంద్రంలో సమ్మె చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య మాట్లాడుతూ గ్రామపంచాయితీ కార్మికులకు జీవో నెంబర్ 60 ప్రకారం కనీస వేతనం రూ. 19500 ఇవ్వాలని, అర్హులైన జిపి కార్మికులను పంచాయితీయ కార్య దర్శులుగా గుర్తించాలని, మల్టీపర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేయాలని, కార్మికులకు పీఎఫ్. ఈఎస్ఐ. ప్రమాద భీమా సౌకర్యం కల్పించాలని, హెల్త్ కార్డులు మంజూరు చేసి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు మంజూరు చేయాలని కోరారు. ప్రభుత్వం తక్షణమే జెఎసి నాయకులతో చర్చించి సమ్మె విరమణకు చొరవ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నక్క గిరి, వినోద్, నక్క భిక్షం, కొప్పు సంజీవ, ఒట్టిపల్లి హనుమంతు, ఊరుపక్క లింగయ్య, పెరుమాండ్ల మంజుల, పోలేపల్లి రాములు, ఒంపు ముత్తమ్మ, ఊరుపక్క భిక్షమయ్య, పోతురాజు కృష్ణయ్య, ఐతపాక పద్మ, కటికల భారతమ్మ, ఎడ్ల రమణ, గిరి, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

*మర్రిగూడ, ఆగస్టు 8 ప్రభాతవార్త*

మండలంలోని కొండూరు గ్రామానికి చెందిన బత్తుల అంజయ్య అనారోగ్యంతో మృతి చెందారు. అంజయ్య మరణ వార్త తెలిసిన వెంటనే బండి శేఖర్‌గౌడ్ అంజయ్య మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి రూ. 5 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బ ండి జహంగీర్, బడేటి జంగయ్య, బండి వెంకటయ్య, తన్నీరు యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేడు మండలంలో చల్లమల్ల కృష్ణారెడ్డి ప్రజా చైతన్య యాత్ర

*నాంపల్లి, ఆగస్టు 8 ప్రభాతవార్త*

నేడు మండలంలో టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చల్లమల్ల కృష్ణారెడ్డి ప్రజా చైతన్యయాత్ర నిర్వహిస్తున్నట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొమ్ము భిక్షం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు, అభిమానులు యాత్రలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.




## గృహలక్ష్మి పథక ధరఖాస్తు గడువు పెంచాలి

*నాంపల్లి, ఆగస్టు 8 ప్రభాతవార్త*



గృహలక్ష్మి పథకం ధరఖాస్తు గడువును పొడిగించాలని సిపిఎం మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం ఆయన స్థానికంగా మాట్లాడుతూ ఆన్‌లైన్‌లో కుల, ఆదాయ ధృవీకరణ పత్రాలు తీసుకోవడానికి ఇబ్బందులకు గురవుతున్నామని చివరి రెండు రోజులే గడువు ఉన్నందున ప్రజల ఇబ్బందుల దృష్ట్యా ఈ నెల చివరి వరకు గడువు పొడిగించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల అధ్యక్షుడు కురిపాటి శ్రీను, అబ్బనబోయిన వెంకటయ్య, పల్లేటి హరికృష్ణ, భిక్షమయ్య, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీలకు మధ్యాహ్న భోజనం అందజేత

*నిడమనూరు, ఆగస్టు 8 ప్రభాతవార్త*



ఆరోగ్య మహిళ కార్యక్రమంలో భాగంగా ప్రతి మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వివిధ రకాల పరీక్షల కోసం వచ్చిన గర్భిణీలు, బాలింతలు, మహిళలకు ప్రభుత్వ ఆదేశాల మేరకు మెను ప్రకారం మద్యాహ్న భోజనాన్ని అందజేశారు. మండలంలోని గుంటి పల్లి, జంగాలవారిగూడెం, నందికొండవారిగూడెం, నర్సింహులగూడెం, నిడ మనూరు, వేంపాడు, ముకుందాపురం గ్రామాల నుండి వచ్చిన వారికి ఆకుకూర పప్పు, అన్నం, ఉడికించిన కోడిగుడ్డు, 200 మి.లీ పాలు అందజేశారు. ఈ సందర్భంగా గర్భిణీలు, బాలింతలకు తల్లి పాల ప్రాధాన్యతను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మాధవ్‌కుమార్, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు సైదాబేగం, రాజరాజేశ్వరి, నాగమణి, అంగన్‌వాడీ టీచర్లు, ఎఎన్ ఎంలు, పిహెచ్ఎన్ శశిరేఖ, ఆశాలు, ఆరోగ్య సిబ్బంది, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ అభివృద్ధికి నిరంతర కృషి : ఎమ్మెల్యే

*చౌటుప్పల్, ఆగస్టు 8 ప్రభాతవార్త*



చౌటుప్పల్ మున్సిపాలిటీని రాజకీయాలకు అతీతంగా అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడం కోసం నిరంతరం పాటుపడుతున్నామని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలో పలు వార్డుల్లో పర్యటించి చేపట్టిన అభివృద్ధి పథకాల పనితీరు, ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. ఏళ్ల తరబడి పరిష్కారంకు నోచుకోని సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో ఛైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, మున్సిపల్ అధ్యక్షులు ముత్యాల ప్రభాకర్‌రెడ్డి, కౌన్సిలర్లు ఎండి. బాబా షరీఫ్, బొడిగె అరుణ బాలక్రిష్ణ, తాడూరి శిరీష పరమేష్, సుత్తాన్ రాజు, బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, పాశం సంజయ్‌బాబు, ఊడుగు మల్లేశం, గునమోని మల్లేశం, చెవ్వగోని వెంకటేశం, రామచంద్రం, జంగయ్య, నర్సింగ్‌రావు, నర్సింహ, సత్తిరెడ్డి, అంజయ్య, మొగుదాల అంజయ్య కాలనీ వాసులు తదితరులున్నారు.

# మహేందర్‌రెడ్డీ కబర్ధార్ ...!

- నీ స్థాయికి తగ్గ మాటలు మాట్లాడూ ..
- నేను చూపించిన దళితబంధు లబ్ధిదారులతో అవినీతి జరగలేదని నిరూపించు
- గుడులు, గోపురాలు కాదు ప్రజలే నా దేవుళ్ళు ..
- నేను ఎవ్వరిని వ్యక్తిగతంగా విమర్శించలే
- ప్రభుత్వ పథకాల్లోని అవకతవకలను ఎండగట్టినా
- అసలు భూకబ్జాదారుడివి నువ్వు ..
- 2006లో సర్పంచ్‌గా ఉన్నప్పుడు నీ ఆస్తులెన్ని ..? ఇప్పుడు ఎమ్మెల్యేగా నీ ఆస్తులెన్ని ...?
- నా పైన మీరు అక్రమ కేసులు బనాయించారు
- పీసీసీ ప్రధాన కార్యదర్శి, ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బీర్ల ఐలయ్య



**యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :** ఇటీవల కాలంలో కాంగ్రెస్ పార్టీకి వస్తున్న ఆదరణలో ఓర్వలేక ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యురాలు గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి భర్త గొంగిడి మహేందర్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీపై బురద జల్లాలనే నెపంతో నాపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని పీసీసీ ప్రధాన కార్యదర్శి, ఆలేరునియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బీర్ల ఐలయ్య మండిపడ్డారు. మంగళవారం బీర్ల ఐలయ్య నివాసంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ .. మహేందర్‌రెడ్డిని నేను అన్నగానే భావిస్తానని, కానీ ఆయన తన స్థాయికి తగ్గ మాటలు మాట్లాడడం లేదని వాపోయారు. నన్ను ల్యాండ్ గ్రాబర్‌గా చిత్రీకరించి రికార్డులలో పెన్సిల్‌తో 20 ఎకరాలు ఉన్న లెక్కలను 80 ఎకరాలుగా దిద్దానని చెప్తున్నారని, నీ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు, నీ అధికార యంత్రాంగం ఉన్నప్పుడు నేనెప్పుడు పెన్సిల్‌తో దిద్దుతుంటే నిద్రపోతున్నారా అని ప్రశ్నించారు. దమ్ముంటే అధికారులతో ఎంక్వైరి చేపించాలని డిమాండ్ చేశారు. నేను ఎవ్వరిని వ్యక్తిగతంలో ప్రశ్నించలేదని, ప్రభుత్వ పథకాల్లో జరుగుతున్న అవకతవకలను ఎండగట్టానని అన్నారు. ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దళితుల అభ్యున్నతికి కృషి చేయాలనే ఉద్దేశ్యంతో దళిత బంధు ప్రవేశపెడితే పార్టీకి కానీ, ప్రభుత్వ యంత్రాంగానికి కానీ సంబంధం లేని వ్యక్తిని మధ్యవర్తిగా పెట్టుకుని కమీషన్‌లు ముట్టచెపితేనే దళిత బంధు యూనిట్లు మంజూరు చేస్తామని ప్రజలను హెచ్చరించి, కమీషన్‌లు ముట్టచెప్పిన వారికే దళితబంధు యూనిట్లును మంజూరు చేశారని అన్నారు. అతి కూడా రూ.10లక్షలు రావాల్సిన దగ్గర రూ.4లక్షలు నుండి రూ.6లక్షల లోపు మాత్రమే ఇచ్చారని, మిగతా డబ్బులను దండుకున్నారని ఇది అబద్ధమైతే, మురిపిరాల గ్రామంలోని మీరు దళిత బంధు యూనిట్లు మంజూరు చేసిన నాతో పాత్రికేయుల సమావేశంలో కూర్చున్న లబ్ధిదారుల కుటుంబసభ్యులైన అంజయ్య, చంద్రయ్య, మహేష్, ఉపేందర్, రామనర్సమ్మ, స్వామి, రవిలతో నేను చెప్పింది అబద్ధం అని నిరూపిస్తే నేను దేనికైనా సిద్ధమని, లేదంటే నువ్వు చెప్పినట్లు తడి బట్టలతో గుడులు, గోపురాలకు రావడం కాదని, ఆలేరు నియోజకవర్గ ప్రజలు నాకు దేవుళ్ళతో సమానం అని, వారు ఇచ్చే తీర్పుకు నేను కట్టుబడి ఉంటానని, నువ్వు సిద్ధమా అని గొంగిడి మహేందర్‌రెడ్డికి సవాళ్ విసిరారు. నన్ను ల్యాండ్ గ్రాబర్ అని చిత్రీకరిస్తూ గొంగిడి మహేందర్‌రెడ్డి వ్యాఖ్యనిస్తున్నారని అసలు ల్యాండ్ గ్రాబర్ మహేందర్‌రెడ్డి అని అన్నారు. 2006లో సర్పంచ్‌గా ఉన్నప్పుడు అపిడబిట్‌కు చూపించిన ఆస్తులెన్ని ఇప్పుడున్న ఆస్తులెన్ని ప్రశ్నించారు. తిరిగి చరిత్ర .. చరిత్ర తీస్తా మాట్లాడుతున్నారని, ఎవరి చరిత్ర ఎంటో ఆలేరు నియోజకవర్గ ప్రజలందరికి తెలుసునని అన్నారు.

### - నా పైన మీరు అక్రమ కేసులు బనాయించారు

ఇటీవల కాలంలో అకాల వర్షలకు కళ్ళేల్లో నిల్వ ఉంచిన వడ్లను కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ రైతుల పక్షాన పోరాడితే అక్రమ కేసులు బనాయించారని, టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ప్రమాణస్వీకారానికి 500ల కార్లతో ర్యాలీగా వెళితే కరోనా సమయంలో భారీ ర్యాలీ నిర్వహించానని కేసులు పెట్టారని, ఇటువంటి కేసులు తప్ప భూ కబ్జా, భూ మాఫియా కేసులు లేవని, అటువంటి కేసులు మీపై ఉంటాయని అన్నారు. ప్రస్తుతం మీపై కోర్టులో కేసు నడుస్తుందని అది మనస్సులో పెట్టుకుని కేసుల ప్రస్తావన మాట్లాడాలని అన్నారు. కరోనా సమయంలో పేదల బాధలు చూడలేక నాలుగు అంబులెన్స్‌లు పెట్టి వారి ప్రాణాలను రక్షిస్తే దానిని కూడా రాజకీయం చేస్తుంటే వారి ప్రజలపై ఏ మేరకు చిత్తశుద్ధి ఉందో అర్థం అవుతుందని, కాంగ్రెస్ పార్టీ తరుపున నేను చేస్తున్న సేవలను గుర్తించి ప్రజలు కాంగ్రెస్ పార్టీవైపు మళ్ళుతున్నారని, ఏదో ఆరోపణలను చేయాలని మహేందర్‌రెడ్డి చేస్తున్నారని, బహుజనులు నాకు మద్దతు ఇస్తుంటే దానిని జీర్ణించులేక కులాల, మతాల మధ్య చిచ్చుపెట్టి పైగా నా కులం పేరు ప్రస్తావిస్తూ నా కులంలోని వ్యక్తుల పేర్లను వాడుకుంటూ ప్రసంగాలు చేస్తున్నారని మండిపడ్డారు. నియోజకవర్గ ప్రజలన్ని గమనిస్తున్నారని, బహుజనులు, మైనార్టీలందరూ కలిసి 2023లో వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో కనీసం డిపాజిట్ కూడా రాకుండా చేసి తగిన గుణంపాఠం చెప్పి మహేందర్‌రెడ్డి రాజకీయ భవిష్యత్తును ఎండగడతారని దుయ్యబట్టారు.

ఆత్మకూరు మండలంలోని మురిపిరాల గ్రామంలో గల దళితబంధు లబ్ధిదారుల కుటుంబసభ్యులు మాట్లాడుతూ .. ముప్పిడి సుకన్య రూ.3లక్షలు సర్పంచ్ చెక్కు ద్వారా, మరో రూ.1లక్ష ఫోన్ ద్వారా పంపారని, ఇంకా రూ.6లక్షలు ఇవ్వలేదని, ఇంద్రపల్లి వరలక్ష్మికు యూనిట్ ట్రాక్టర్ ఇప్పించడం జరిగిందని, వీరి నుండి రూ.70,వేలు నగదు లంఛంగా తీసుకున్నారని, మేడ పద్మకి టాటా ట్రాలీని యూనిట్‌గా ఇప్పించి వీరి నుండి రూ.1.5లక్షల నగదును లంఛంగా తీసుకున్నారని వివరించారు. ముప్పిడి హేమలతకు మహేంద్ర సుప్రోని యూనిట్‌గా ఇప్పించి వీరి నుండి రూ.30వేలు లంఛంగా తీసుకున్నట్లు తెలిపారు. ముప్పిడి మారమ్మకు సెంట్రింగ్ డబ్బాలు యూనిట్‌గా ఇప్పించి వీరి నుండి రూ.1లక్ష నగదు లంఛం తీసుకున్నట్లు తెలియజేశారు. ఈ గ్రామంలో దళిత బంధు లబ్ధిదారులందరి దగ్గర నుండి లంఛం తీసుకున్న వ్యక్తి ఇదే గ్రామంలో గ్రామపంచాయతీ కరెంటు పని చేస్తూ ఉన్న వ్యక్తి ముప్పిడి స్వామి అని, అతని ద్వారా ఈ గ్రామసర్పంచ్ లంఛం తీసుకున్నట్లు తెలిపారు. ఈ పాత్రికేయుల సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుడిపాటి మధుసూదన్‌రెడ్డి, ఆత్మకూరు ఎంపీపీ తండా మంగమ్మశ్రీశైలం, ఆలేరు ఎంపీపీ అశోక్, జడ్పీటీసీ నరేందర్‌గుప్త, వైస్ ఎంపీపీ పద్మ పాపయ్య, మండల పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి, ఏలూరి రాంరెడ్డి, కానుగు బాలరాజు, మహేందర్‌గౌడ్, కొండ్రజు వెంకటేశ్వరరాజు, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు బీర్ల శంకర్, సీనియర్ నాయకులు భారత్‌గౌడ్, శంకర్‌నాయక్, సిద్దులు, హనుమంతుగౌడ్, కొలనుపాక గ్రామశాఖ అధ్యక్షులు గొట్టం విజయేందర్‌రెడ్డి, చాడ భాస్కర్‌రెడ్డి, నర్సింహా, గుడ్ల నరేష్, సలామ్, ఎలందర్‌రెడ్డి, యాకూబ్, దుంబల వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నోటరీ ఆస్తుల క్రమబద్ధీకరణకు మీ సేవలో దరఖాస్తు చేసుకోవాలి

**125 గజాల్లోపు అయితే ఉచితంగా రెగ్యులరైజేషన్**

**125 గజాలకు మించి ఉంటే స్టాంప్ డ్యూటీ చెల్లించాలి**

**జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్**



**ప్రభాతవార్త ప్రతినిధి,నల్లగొండ:** పట్టణ ప్రాంతాల్లో నోటరీల ద్వారా క్రయ విక్రయాలు జరిగిన రిజిష్టర్ కాని వ్యవసాయేతర ఆస్తులు క్రమబద్ధీకరణకు ప్రభుత్వం అవకాశం కల్పించినట్లు జిల్లా కలెక్టర్ ఆర్.వి. కర్ణన్ తెలిపారు. ఇందుకు సంబంధించిన మార్గదర్శకాలను కూడా జీవో నెం. 84 ద్వారా ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిందని తెలిపారు. నోటరైజ్డ్ డాక్యుమెంట్లు ఉన్న ఆస్తుల క్రమబద్ధీకరణ కోసం మీసేవ కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవచ్చని, దరఖాస్తుతో పాటు నోటరీ డాక్యుమెంటు, సదరు ఆస్తికి సంబంధించన లింకు డాక్యుమెంట్లు, ఆస్తిపన్ను రశీదు, కరెంటు బిల్లు, వాటర్‌బిల్లు, ఆ ఆస్తి స్వాదీనంలో ఉన్నట్లు నిరూపించే ఇతర ధ్రువపత్రాలు సమర్పించాలని తెలిపారు. వచ్చిన దరఖాస్తులను జిల్లా కలెక్టర్ పరిశీలించి నిర్ణయం తీసుకుంటారని తెలిపారు. ఈ దరఖాస్తుల్లో ప్రభుత్వ భూముల్లో నిర్మించిన ఆస్తులు ఉంటే వాటికి జీవోలు 58,59 ప్రభుత్వ స్థలాలు ఆక్రమించి చేపట్టిన నిర్మాణాల క్రమబద్ధీకరణ)ద్వారా పరిష్కారం చూపిస్తారని లేదంటే నేరుగా పరిష్కరించనున్నట్లు తెలిపారు. ఈ విధంగా రిజిష్టర్ చేసేందుకు 125 గజాలలోపు ఉన్న ఆస్తులపై ఎలాంటి స్టాంప్ డ్యూటి వసూలు చేయరని, అంతకు మించితే మాత్రం మార్కెట్ రేటు ప్రకారం స్టాంపు డ్యూటి చెల్లించాలని తెలిపారు. 3000 గజాల వరకు గరిష్టంగా క్రమబద్ధీకరణ చేయడం జరుగుతుంది. అక్టోబర్ నెలాఖరు వరకు దరఖాస్తులు చేసుకోవచ్చని ఆయన ఈ ప్రకటనలో తెలిపారు.

## ఇచ్చిన హామీ అమలు చేసిన ప్రభుత్వం



**ప్రభాతవార్త, సూర్యాపేట :** ఆర్‌టిసి కార్మికుల సమస్యలు పరిష్కరిస్తామని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తింపుకు ఆర్‌టిసిని ప్రభుత్వంలో విలీనం చేస్తామని ముఖ్యమంత్రి కెసిఆర్ ఇచ్చిన హామీ అమలు చేశారని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. ఆర్‌టిసి ఉద్యోగులు మంగళవారం మ ంత్రిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర ్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్‌టిసి కార్మికులకు ప్రభుత్వం ఎల్లవేళలా అండగా నిలుస్తుం దన్నారు. ఎలాంటి సమస్యలున్నా తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. తెలంగాణ మజ్దూర్ యూనియన్, హైద్రాబాద్ జోన్ జాయింట్ సెక్రటరీ సుంకరి శ్రీనివాస్, ఉద్యోగులు మ ంత్రికి పుష్పగుచ్చాలు అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. ఆర్‌టిసిని ప్రభుత్వంలో విలీనం చేయడంలో మంత్రి జగదీష్‌రెడ్డి కీలక పాత్ర పోషించారన్నారు. ఉద్యోగులంతా రుణపడి ఉ ంటారన్నారు. అదే విధంగా మంత్రి కెటిఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్‌టిసి యూనియన్ నాయకులు సీతారాములు, నర్సయ్య, సైదులు, వెంకటయ్య, యూసుఫ్, జానీ, వీరయ్య, శ్రీధర్, రావు, రేణుక , శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి మహిళ సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలి

### -కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి



**భువనగిరి ప్రభాతవార్త:** ప్రతి మహిళా సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి వైద్యాధికారులను ఆదేశించారు. మంగళవారం బీబీనగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరుగుతున్న మహిళా ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి మంగలవారం జరిగే ఆరోగ్య మహిళా కార్యక్రమానికి 100 మంది మహిళలకు తగ్గకుండా వచ్చే విధంగా ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పని చేయాలని, గ్రామస్థాయిలో ఆరోగ్య మహిళా కార్యక్రమం కింద మహిళలకు నిర్వహించే పరీక్షల గురించి వివరించాలని అవగాహన కల్పించాలని సూచించారు. ఆరోగ్య పరీక్షలకు వచ్చిన ప్రతి మహిళకు ఓరల్, రొమ్ము క్యాన్సర్ పరీక్షలు నిర్వహించి అనుమానం ఉన్న వారికి పది శాతానికి తగ్గకుండా సర్వైకల్ క్యాన్సర్ పరీక్షలు నిర్వహించాలని తెలిపారు. మొత్తం మహిళలలో 20 మందికి ల్యాబ్ పరీక్షలు నిర్వహించి వచ్చిన ఫలితాలను ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు పరిశీలించి తగిన చికిత్సలు అందించాల్సిందిగా ఆదేశించారు. ప్రత్యేక వైద్య సహాయం అవసరమున్న మహిళలను జిల్లా ఆసుప్రతికి పంపించి, అక్కడ అందించాల్సిన సేవలను పర్యవేక్షించాల్సిందిగా జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంటును ఆదేశించారు. అలాగే అక్కడ వారికి అవసరమయ్యే తదుపరి పరీక్షల కోసం నమూనాలను సేకరించి ఎంఎన్‌జే క్యాన్సర్ ఆసుపత్రికి పంపించాల్సిందగా జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్‌ను ఆదేశించారు. ఆరోగ్య మహిళ కార్యక్రమానికి సంబంధించిన నివేదికలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో పొందుపర్చాలని, రెఫర్ చేయబడిన మహిళల వివరములను ప్రత్యేక రిజిస్టర్‌లో పొందు పరిచి ఎప్పటికప్పుడు ఫాలోఅప్ చేయవలసిందిగా దేశించారు. మహిళల సమగ్ర ఆరోగ్య పరిరక్షణ కోసం, మహిళలు ప్రధానంగా ఎదుర్కొనే ఆరోగ్య సమస్యలను గుర్తించి వైద్యం అందించడం జరుగుతుందని, ప్రతి మహిళా సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ మల్లిఖార్జునరావు, జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ యశోద, జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ వినోద్, వైద్యాధికారి డాక్టర్ యాదగిరి, సిబ్బంది పాల్గొన్నారు.